**విజయవాడ,అక్టోబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయం, చట్టం పట్ల గౌరవం లేని అజ్ఞాని పవన్ కల్యాన్ అని ఏపీ జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్యాకేజీ పిచ్చిలో శోయలో లేకుండా ఆయన మాట్లాడుతున్నారు.పవన్ కల్యాణ్,నారా లోకేష్‌ల సమావేశంపై మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేసారు.అవినీతిపరులతో నిరంతరం అంటగాగుతూ నిజాయితీ గురించే మాట్లాడే దమ్ము పవన్‌కు ఎక్కడదన్నారు.సినిమాల్లో విల్లన్‌పై డైలాగులు వాగినట్లు వాగితే ఏలా అన్నారు. నిజానికి పవన్‌తో విలన్ నటించిన వారంతా సహృదయంతో సామాజానికి ఉపయోగపడినవారన్నారు.దేశ చరిత్రలో ప్యాకేజీలకు అమ్ముడుపోతూ నాలుకను ఎటుపడితే అటు తిప్పే పచ్చి అవకాశవాది పవన్ మాత్రమే అన్నారు. తన రాజకీయ జీవితమంతా ఎప్పుడు చంద్రబాబు కోసంమే పనిచేసాడన్నారు.గత ఎన్నికల్లో జనసేన పలుపార్టీలతో కలసి పోటీ చేసినా,అదంతా డ్రామా అని ఇప్పుడు అర్థమవుతుందన్నారు. ఎన్నికలో అధికార పక్షాన్ని విమర్శించ చ దంతోపోయి జగన్‌పై ఆరోపణలు చేసాడన్నారు. ఓట్లు చీలకుండా ఈ మైండ్ గేమ్ అప్పుడే భంగపడ్డారన్నారు.పైగా గత ఎన్నికల్లో జగన్ చంద్రబాబు డ్రామా అని తన అనుచరులుకు తెలియకూడదని,ముందు బాబు ఆరోపణలు చేసి,మొత్తం జాతిని అనకూడని రీతిలో దిగజార్చి మాట్లాడించాడన్నారు.ఇప్పుడు బహిరంగంగానే ఊడిగం చేయమంటున్నాడన్నారు.నిన్న పవన్,నారాలోకేష్‌ల సమావేశం అనైతికమనా న్నరు,లోకేష్ పల్లికిఇ మోయండ కోసం పవన్ కల్యాణ్ పనిచేస్తున్నాడన్నారు.చంద్రబాబుకు బెయిల్ ఎవ్వరిస్తారో తెలియని అత్యంత అజ్ఞాని పవన్ అన్నారు. ప్రభుత్వం ఆయనకు బెయిల్ రానివ్వడం లేదని వాగుతున్నాడంటే కోర్టును అవమాన పరుస్తున్నాడనే అర్థమన్నారు.పవన్‌పై కోర్టు దిక్కారణపరిధిలో కేసు నమోదు చేయాల్సి ఉందన్నారు.



## మధురానుభూతితో భక్తుల వాహనసేవల వీక్షణం

### 5.54లక్షలమంది భక్తులు మూలవిరాట్టు దర్శనం

### రూ.23.33కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** అధికమాసం కావడంతో ఈ ఏడాది ఆపదమొక్కులవాడు శ్రీవేంకటేశ్వరస్వామికి సాలకట్లవార్షిక, నవరాత్రి రెండు బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలకమండలి, అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు గొప్ప సమన్వయంతో,స్నేహపూర్వక వాతావరణంలో భక్తులు వాహనసేవలను ప్రశాంతంగా వీక్షించారన్నారు.నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో 9రోజులు 6,34,281మందిభక్తులు మూలవిరాట్టును దర్శించుకున్నారని,కానుకల రూపంలో హుండీకి 26,61,62,300 రూపాయలు ఆదాయం లభించింది. గతనెలలో జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో 5.47లక్షలమందికిపైగా భక్తులు మూలవిరాట్టును దర్శించుకోగలిగారు. హుండీ కానుకల ద్వారా 25కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. అక్టోబర్ 15నుండి 23వరకు తొమ్మిదిరోజులు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు వెంకటసుబ్బరాజు, యానాదయ్య, దేశ్‌పాండే, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, తిప్పేస్వామి, సిద్దావెంకటసతీష్‌కుమార్, నాగసత్యం, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్‌తో కలసి మీడియాప్రతినిధులతో మాట్లాడారు. పెరుగుతున్నసాంకేతికతను వినియోగించుకుని ఈ బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటుచేసిన పుష్పాలంకరణలు,విద్యుద్దీపాలంకరణలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల అనుభూతితో వాహనసేవల దర్శనం చేసుకున్నారని, తద్వారా భక్తుల కళ్లలో వెలుగులు,మనసు నిండా ఆనందంతో నిండిపోయిందని అన్నారు. వాహనసేవల ముందు మునుపెన్నడూ లేనివిధంగా కళాప్రదర్శనలు గొప్పగా, ఆకర్షణగా నిలిచాయన్నారు. దేశవ్యాప్తంగా 15రాష్ట్రాల నుండి అత్యంత ప్రజాదరణ పొందిన కళారూపాయలు, జానపదనృత్యాలను ప్రదర్శించిన కళాకారులు భక్తుల అభినందనలు అందుకున్నారు. ఎక్కువమంది భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా ఆగమ పండితులఅనుమతితో తొలిసారిగా గరుడసేవను సాయంత్రం 6.30గంటలకు ప్రారంభించి, భక్తులందరికీ విశిష్టత ఉన్న గరుడవాహన సేవ వీక్షించేలా చూడగలిగామని ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# బొబ్బిలి కోటలో వైభవంగా ఆయుధపూజ

## బొబ్బిలి యుద్ధం నాటి ఆయుధాలకు శాస్త్రోక్తంగాపూజలు

## విశేషంగా తరలివచ్చిన ప్రజలు

## బంగారు, వెండి సింహాసనానికి పూజలు

## వజ్రాభరణం అలంకరణతో పూజలు



పూజలు నిర్వహిస్తున్న రాజవంశీయులు

**ప్రభాతవార్త - బొబ్బిలి:** విజయనగరం జిల్లా బొబ్బిలి కోటలో రాజవంశీయులైన స్థానిక మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు, ఆయన సోదరుడు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబీనాయన) ప్రతీ ఏటా విజయదశమి రోజున ప్రజల సమక్షంలో ఆయుధ పూజను నిర్వహిస్తుంటారు. రాచరికపు దుస్తులతో మేళతాళాలతో వారు నివాసముంటున్న రాజమ హాల్ నుంచి దర్బారుహాలు వరకు ప్రత్యేక దుస్తులు ధరించిన తమ వందిమాగధులతో ఊరేగింపుగా వచ్చి అక్కడ ప్రత్యేక ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాటి బంగారు సింహాసనానికి, తుపాకులు, డాళ్లు, కత్తులు వంటి ఆయుధాలకు. అంబారీపై ఊరేగించిన వెండి సింహాసనానికి ప్రత్యేక పూజలు గావిసు_ంటారు. ఈఘట్టం చూపరులకు చాలా కనువిందు చేస్తుంది. అలాగే తమ తాతగారైన చివరి బొబ్బిలి రాజు ఆర్‌ఎస్‌ఆర్‌కె రంగారావు (మద్రాసు ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రి)కి,తమ పూజ్యగురువైన చినజీయర్ స్వామి, తమ తండ్రి, మాజీ ఎంపీ దివంగత ఆర్‌విజీకే రంగారావు తదితర చిత్రపటాలకు పూజలు చేస్తారు.అప్పట్లో రాజులు వినియోగించిన సామగ్రిని,ఆయుధాలను ప్రజల సందర్శనార్థం ఉంచుతారు.అనంతరం సుజయ్‌నాయన, బేబీ నాయనలు మాట్లాడుతూ ఆరువందలసంవత్సరాల నాటి బొబ్బిలి సంస్థానంలో ప్రతిఏటా దసరా ఉత్సవాల్లో భాగంగా ఆయుధ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని రాజవంశీయులలో ప్రథముడైన పెదరాయుడుకి షేర్‌ఖాన్ బహూకరించిన విలువైన కత్తులతో రాజవంశీయులు వినియోగించిన బంగారపు సింహాసనం, కత్తులు, తుపాకులకు పూజలుచేయడం వంశాచారంగా వస్తుందన్నారు. అలాగే తమకు ఆయురారోగ్యైశ్వర్యాలను ప్రసాదిస్తున్న శ్రీమహాలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు జరుపుకుంటామని వినమ్రంగాచెబుతారు.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు బొబ్బిలినియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా నలుమూలలనుంచి అభిమానులు రావడం విశేషం.

# ట్విట్టర్‌లో ఇండియా వైడ్‌గా ప్రథమ స్థానంలో ట్రెండ్

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ట్విట్టర్ వేదికగా ఇండియా వైడ్‌గా టిడిపి అభిమానులు, శ్రేణులు చేపట్టిన 'జగనాసుర దహనం ఇన్ ఎపి' అనే హ్యాష్‌ట్యాగ్ ప్రథమ స్థానంలో ట్రెండ్ అయ్యింది. టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ సిఎం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ 'మనం చేద్దాం జగనాసుర దహనం' పిలుపునకు అనూహ్య స్పందన లభించింది.పార్టీ అభిమానులు, తెలుగు ప్రజలు వినూత్నంగా చేసిన కార్యక్ర మానికి మద్దతుగా ట్విట్టర్ వేదికగా ఈ హ్యాష్ ట్యాగ్‌తో వేల సంఖ్యల్లో నెటిజన్లు ట్వీట్లు పెట్టారు.

# ఇంతకు అప్పులెంత?

## కేంద్రం లోతుగా అధ్యయనం చేయాలి: పురందేశ్వరి

**విజయవాడ,అక్టోబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అప్పుల ప్రకటన విషయంలో కేంద్రం మరింత లోతుగా అధ్యయనం చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి విజ్ఞప్తి చేసారు.ఈ విషయంలో కేంద్రం తీరుపై ఆమె తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఆమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖను పురందేశ్వరి రాసారు. ఏపీ ప్రభుత్వం మొత్తం అప్పులు రూ.10.77లక్షల కోట్లు, ఇప్పటికి రాష్ట్ర ఆర్థిక తీరు అదే విధంగా ఉంది.ఈ విషయాన్నే ప్రజలకు చెప్పామన్నారు. అయితే రాష్ట్రం అప్పు రూ.4.42లక్షల కోట్లేనని కేంద్రం చెప్పడంతో ఏపీలో భారతీయ జనతాపార్టీకి ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్రానికి చెందిన ఎంపీలు అడిగిన ప్రశ్నకు జవాబుగా కేవలం ఆర్బీబిఐ రాష్ట్రందాఖలు చేసిన అప్పులు రూ.4.42 లక్షల కోట్లు అని కేంద్రం చెప్పడంతో ఏపీలో బిజెపి ప్రతిష్టను అధికార పార్టీ దెబ్బతీస్తుందన్నారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై మరింత క్లారిటీ కోసం ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై మరింత స్పష్టత కోసం శ్వేత పత్రం విడుదలకు ఆదేశించాలని కోరారు.ఏపీలో మద్యం స్కాంపై జాతీయ దర్యాప్తు సంస్థలతో విచారణకు ఆదేశించాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్లతో సహా చేసిన అప్పులను చెప్పలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు,ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను భవిష్యత్తులో కట్టలేని తిప్పలు నుండి బయట వేయాలనే బిజెపి రాష్ట్ర శాఖ ప్రయత్నాలను అధికార పార్టీ తప్పుగా ప్రచారం చేస్తుందనా న్నరు.ఏపీ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం మరింత క్లారిటీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అప్పుల అంశంపై ఇప్పటికే రెండు పర్యాయాలు పురందేశ్వరి లేఖ రాసినట్లు సమాచారం!



## పార్వేటమండపంలో వేటాడిన వెంకన్న

### సహజసిద్ధంగా అడవిని తీర్చిదిద్దిన అటవీశాఖ

**తిరుమల,అక్టోబర్24 ప్రభాతవార్తప్రతినిధి:** పరమపవిత్రమైన ఏడుకొండల్లో పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపంలో మంగళవారం మధ్యాహ్నం పార్వేట ఉత్సవం వేడుకగా జరిగింది. నవరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత...విజయదశమి మరుసటిరోజు ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. గోవిందుని ఆలయం నుండి మలయప్ప స్వామి ఉభయదేవేరులతో కలసి మధ్మాహ్నం పార్వేట మండపానికి చేరుకున్నారు. అక్కడ విశేష పూజలు నిర్వహించి స్వామివారిని వేటకు రంగం సిద్ధం చేశారు. ఇక్కడ అటవీప్రాంతాన్ని సహజసిద్ధంగా పులులు, జింకలు, అడవిజంతువులతో తీర్చిదిద్దారు. విశేష పూజా కార్యక్రమం ముగిసిన తరువాత స్వామివారి తరపున ఆలయఅర్చకులు అడవిలోకి మూడుసార్లు బాణాలు వేసి వేటాడారు. దీనికి సూచకంగా పోలీసులు మూడు రౌండ్లుగాల్లోకి తుపాకీ పేల్చారు.అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# ఒబిసిలకు రిజర్వేషన్లు 50శాతానికి పెంచాలి

## పురందేశ్వరికి ఎపి బిసి సంక్షేమం సంఘం వినతి



పురందేశ్వరికి వినతిపత్రం అందజేస్తున్న కేసన శంకరరావు తదితరులు

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** బిజెపి ప్రభుత్వం తరపున 2017లో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో ప్రకటన చేసిన విధంగా 2021లో చేపట్టబోయే జనాభా లెక్కలు ఓబిసి, కులగణన చేపడతామని ప్రకటించారని, ఆ ప్రకటన కార్యరూపం దాల్చాలని 2024లో కులగణన చేపట్లాని ఓబిసి ప్రధాన డిమాండ్ అని పేర్కొంటూ ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరికి సంక్షేమ సంఘం తరపున వినతిపత్రం అందజేవారు.. విద్య, ఉద్యోగ, ఉపాధిపరంగా అభివృద్ధికి ఆమడ దూరంలోఉన్న ఓబిసి సామాజిక వర్గం వెనుకబడిపోవటానికి కారణం కేంద్ర ప్రభుత్వ విద్యాలయాల్లో, ఉద్యోగాల్లో దామాషా ప్రకారం రిజర్వేషన్లు పొందకపోవటమే అని పేర్కొన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా అవసరమైతే ఓబిసి లకు రిజర్వేషన్లు కల్పించవచ్చని ఆర్టికల్ 38 స్పష్టంగా రాజ్యాంగంలోపొందువరచబడిందన్నారు. ఇపుడున్న 27శాతం రిజర్వేషన్లను 50శాతానికి పెంచాలని కోరుతున్నామని తెలిపారు.క్రిమిలేయర్ (సంపన్నులు) అను పదం ప్రతిభ గల ఓబిసి వారికి పెద్దగా శాపంగా మారిందన్నారు. దీన్ని పూర్తి తొలగించాలన ఓబిసిల తరపున కోరుతున్నామని తెలిపారు. ఉద్యోగాలు పొందిన ఓబిసి ఉద్యోగులకు ఎస్సీ,ఎస్టీలకు మాదిరిగానే ఉద్యోగాల్లో పదోన్నతులు కల్పించాలన్నారు.. ఓబిసిలకు విద్యా, ఉద్యోగాల్లో కల్పించబడిన 27శాతం రిజర్వేషన్లను రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో పొందుపరచాలన్నారు. ఓబిసిలను సబ్ కేటగిరీగా (ఎబిసిడి) వర్గీకరించటం జరగాలన్నారు. దీని కోసం నియమింపబడ్డ జస్టిస్ రోహిణి కమిషనర్ నివేదికను వెంటనే ప్రకటించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో ఓబిసిలకు దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. నారీ శక్తి వందన్-2023 పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించటం, వెనువెంటనే రాష్ట్రపతి ఆమోదంతోచట్టం అవ్వటం దేశరాజకీయాల్లో చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. అయితే ఓబిసి మహిళలకు ఉపకోటా కల్పించకపోవటం దురదృష్టకరమని తెలిపారు. మరొక రాజ్యాంగ సవరణ ద్వారా ఉప కోటాను 33శాతం ఓబిసి మహిళలకు కేటాయించాలని కోరుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.

వార్త

మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా, మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.

-రోష్ షోకాల్డ్

# ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చొద్దు!

'పేదరికం, వ్యాధులు,ధనం, వస్తుంటాయి, పోతుంటాయి.కానీ కీర్తి,జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే కాలం, యవ్వనం, పరువు పోతేరావు. ఇక పాపం, పున్నెం నీడలా వెంటవస్తాయని' పెద్దలంటారు.అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతి, నియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణే కాదు వేషభాషల పట్ల కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహార శైలిని ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే జంకుభయం వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునే వారుప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామసర్పంచులుగా, రాజకీయ ప్రవేశం చేసినవారు ఇలా ప్రజాభిమానం పొందుతూ అంచలంచెలుగా సమితి అధ్యక్షులుగా, శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా,రాష్ట్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్రమంత్రులుగా ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్ని రంగాలతోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైపోయింది. నేరస్తులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశించే పరిస్థితులు ఏర్పడ్డాయి. రానురాను నేర రాజకీయాలు పెరిగిపోవడం ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నది. యేడాది యేడాదికి ఈ నేరారోపణలు ఎదుర్కొనేవారి సంఖ్య రాజకీయాల్లో పెరిగిపోతున్నది. ఎన్నికల కమిషన్ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఒకపక్క న్యాయస్థానాలు హెచ్చరికలు చేస్తున్నా పరిస్థితుల్లో మార్పురావడం లేదు.మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటువేసిన ప్రజాప్రతినిధుల్లో 43శాతం పైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొన్నవారున్నారని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్(ఎడీఆర్) , నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఈడబ్ల్యు) ముందే వెల్లడించాయి. అందులో 28శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 4వేల809 మంది ఎంపిలు, ఎమ్మెల్యేల్లో 4వేల759 అఫిడవిట్లు పరిశీలించి ఈ వివరాలు రాష్ట్రపతి ఎన్నికల ముందే వెల్లడించింది. 2004 నుంచి పరిశీలించినా యేడాది యేడాదికి నేర చరితుల సంఖ్య రాజకీయాల్లో పెరిగిపోతున్నది. రాజకీయాలు ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినతర్వాత ఈ పరిస్థితి అదుపు తప్పుతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన,గత చరిత్ర లాంటివి పక్కనపెట్టి ఎంత ఖర్చు పెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు.ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసిఅయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని,చేయరాని పనులు కూడా చేస్తున్నారు. అనేక మంది నేరస్తులు బరిలోకి దిగుతున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా పోలింగ్‌లో కొన్ని ప్రాంతాల్లో రిగ్గింగ్,దౌర్జన్యాన్ని నిలువరించలేకపోతున్నారు. రాజకీయ అవినీతి నిర్మూలించకుండా దేశంలో అవినీతి పారద్రోలడం సాధ్యంకాదనే విషయం అందరికి తెలిసింది.రాజకీయపార్టీలు విరాళాల పేరుతో నల్లధనస్వాముల నుంచి నిధులు పోగు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నారు. చట్టం లో ఉన్న లొసుగులను అడ్డంపెట్టుకొని కొన్ని పార్టీలు ధనసేకరణకు పాల్పడుతున్నాయి. తెలంగాణలో జరగబోతున్న శాసన సభ ఎన్నికలకు ఇప్పటివరకు మూడువందల కోట్లకుదాటి పోయిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గత ఎన్నికల్లో పట్టుబడింది మాత్రం 130 కోట్లు. కానీ ఈసారి ఇప్పటికే రెండు రెట్లు దాటిపోయింది. ఎన్ని కలు పూర్తయ్యేనాటికి ఇది ఏడెనిమిది వందల కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.కానీ ఒక్కవిషయం పట్టుబడుతున్నది,పంపిణీ అవుతున్నదాంట్లో పది శాతం కూడా ఉండకపోవచ్చు. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో ఎంతోప్రజాసేవ చేసినా మరెంత ఆదర్శనీయంగా, అనుకరణీయంగా నడవడిక ఉన్నాడబ్బు లేకపోతే ఎన్నికలవైపు కన్నెత్తి చూసే పరిస్థితిలేదు. ఇది క్రమేపీ ప్రజాస్వామ్య ఉనికినే ప్రశ్నించేస్థాయికిఎగబాకింది. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపేణా నల్లధనాన్ని మార్చుకునేందుకు ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలను తోసిపుచ్చలేం.ఈ ఎన్నికలేకాదు.గ్రామస్థాయి నుండి సాధారణ శాసనసభ, లోక్‌సభ ఒకటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింప చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే వీటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలుచేశారు.మరెన్నో నిబంధనలు విధించారు.కానీ వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది.ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు కొన్నిప్రాంతాల్లో డబ్బు,చీరలు, ముక్కుపుడకలు,కమ్మలు, ఒకటేమిటి ఏమి ఇస్తేవారు తమకు ఓటు వేస్తారనే తర్జనభర్జన చేసి ముందుగానే నిల్వ చేసుకుంటున్నారు. ఇలాంటివి కూడా పోలీసులకు పట్టుబడిన వాటిల్లో ఉంటున్నాయి. మొత్తం ఎన్నికల ప్రక్రియే ఒక ప్రహసనంగా మారుతున్నది. ప్రజాస్వామ్య మనుగడ కు ఎన్నికలు ఒక ప్రాణంవంటివి. కానీ ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా అమలులోనే అసలు విషయం ఉంది. ఏదిఏమైనా రాజకీయాలు సంపన్నుల గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం ఉనికే ప్రశ్నార్థకంగా మారకతప్పదు.

కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.



చార్లెస్ బక్స్‌టన్

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణ మహర్షి

## ప్రజావాక్కు

### శబ్ద సౌందర్యమే నిశబ్ద మరణమైతే!

మనిషి జీవనవిధానానికి ఆటంకం ప్రమాదం,ప్రాణాంతకం కలిగిస్తున్నవాటిలో శబ్దకాలుష్యం చాలాతీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి,పక్షులకు,జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతో పాటుఅనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు,వాహనాల సైలెన్సర్ల రోద, స్పోర్ట్స్ బైకులపైన తమ ప్రాణాలను, ఎదుటివాళ్ల ప్రాణాలను సైతం లెక్కచేయక సైలెన్సర్లు విప్పిమరీ రోడ్డుమీద విన్యాసాలతో వింతరోద సృష్టించుకుంటూ వెళ్తున్నారు.పార్టీలపాదయాత్రలు, మీటింగుల్లోను,పండుగల పందిళ్లు, ఊరేగింపులలోను, ప్రార్థనా సమావేశాల్లోనూ ఇలా వివిధ సందర్భాల్లో డి.జెస్పీకర్లుపెట్టి మరీ విపరీతమైన హోరుశబ్దాన్ని సృష్టిస్తున్నారు. 2022లో దక్షిణాసియాలో 13అత్యంత శబ్ద కాలుష్య నగరాలలో మనదేశంలోనే ఐదు ఉన్నాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### దృఢ విశ్వాసం

జీవితం అన్నాక ఎత్తుపల్లాలు సహజం.కాబట్టి మనకు ఏదైనా కలిసి వచ్చినప్పుడు పొంగిపోకూడదు.మనం ఏదైనా కోల్పోయినప్పుడుకృంగిపోకూడదు.ఎందుకంటే జీవితంఅనేది మనం చెప్పినట్లుఆడే బొమ్మకాదు. మనవిలువైన జీవితంలో ఒక్కొక్కసారికాలం కలిసి వస్తే బండ్లు ఓడలు అవుతాయి. కాలం కలిసిరాకపోతే ఓడలు సైతం బండ్లు అవుతాయి. అంతా విధి ఆడే వింత నాటకం. ఇందులో మనం పావులు మాత్రమే. అయితే ఏది జరిగినా మన మంచికే అనే వేదాంత ధోరణితో మనం ముందుకువెళ్లడం అలవాటు చేసుకుంటే మనం ఎలాంటి ప్రతికూల పరిస్థితులు, అనూహ్య ఓటములు ఎదురైనా నిబ్బరంగా ఉండగలుగుతాం.ఆ విధంగా మన ప్రయత్నం లేనిదే ఏ కార్యం ఫలప్రదం కావడం అసాధ్యం.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### నిధులు కేటాయించాలి

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందకఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రకృతి వ్యవసాయానికి జై కొడదాం!

ఆహార వ్యవసాయసంస్థ అందించిన పక్కాసమాచారం ప్రకారం ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉన్న పోషకాలలో మూడింట ఒక వంతు కన్నా తక్కువ పోషకాలు మాత్రమే రసాయన వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉంటాయని పలు పరిశోధనల్లో తేలడం అనేది ఎంతైనా మనమంతా ఆలోచించాల్సిన విషయం. ఎందుకంటే రసాయన వ్యవసాయం చేసేభూముల్లో మట్టి గట్టిపడిపోతుండడం,భూమి బండబారిపోతుండడంతో పంట మొక్కల వేర్లు కేవలం 10-20 సెంటీమీటర్లవరకే చొచ్చుకు వెళ్లగలుగుతుండడంతో పోషకాల విలువ, లభ్యత,కూడా ఆమేరకు తగ్గిపోతున్నది. అదేప్రకృతి వ్యవసాయ భూముల్లో పంటల వేర్లు రెండు మీటర్ల వరకు చొచ్చుకు వెళ్లడం వలన ఆ మేరకు పోషకాల సాంద్రతతోపాటు ఉత్పాదకత కూడా పెరుగుతుండడం అనేది ఎంతైనా ఆరోగ్యకరమైన, ఆహ్వానించదగ్గ పరిణామం.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

### ఉపాధి కల్పించాలి

రాష్ట్రంలోని కేజి టు పిజి విద్యాసంస్థలలో విద్యాబోధన చేయడానిగాను అంధులైన నిరుద్యోగ పట్టభద్రులను, సబ్జెక్టులపై పట్టు కలిగిన వారిని, వివిధ రకాల బోధన శిక్షణ, బిఈడి పొందిన వారిని ఉన్నతవిద్య అభ్యసించిన వారిని, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్ పరిశోధక విద్య, పిహెచ్‌డి పట్టభద్రులకు నిరుద్యోగ నిర్మూలన కోసం ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రతి విద్యాసంస్థలలో ప్రతి వంద నియామకాలలో వికలాంగులైన అంధబోధకులకు అవకాశాలుకల్పించాలి.వైకల్యం శరీరాలకి కానీ నైపుణ్యానికి కాదు అని ప్రభుత్వం గుర్తించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ఇంధన పొదుపు అవసరం

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృథా చేసినందువల్ల అటు డబ్బు దండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిల సమస్య పొంచి ఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలను అతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యం.

-పి. బాలాజీరావు, హనుమకొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉపాధి ఊసేలేని ఎన్నికల హామీలు!

**ఆకలితో ఉన్నప్రజలకు ఉచితంగా ఓ పూట తిండిపెట్టడం మాత్రమేకాదు. భవిష్యత్తులో అలాంటి పరిస్థితి రాకుండా చేయాలి. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూతనివ్వాలి. హ్యూమన్ రీసోర్సెస్‌ని డెవలప్‌చేయాలి.పెద్దగా చదువులేని వాళ్లకు మార్కెట్ అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్పించి వాళ్లకాళ్ల మీదవాళ్లు నిలబడేలాచేయాలి. అందుకోసం సంక్షేమపథకాలు తీసుకొచ్చివాటిని అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంమీదేఉంది. ప్రజలు సంపాదించుకున్న డబ్బుతో వాళ్లఅవసరాలు పూర్తిగా తీర్చుకోగలిగే శక్తి వచ్చినప్పుడే వాళ్లసమస్యకు పరిష్కారం దొరికినట్లు. కానీ అప్పులు తీసు కొచ్చి మరీతాత్కాలిక ప్రజల అవసరాలు తీరిస్తే, ఆర్థికవ్యవస్థపై భారం పెరుగుతూ, పేదరికం శాశ్వత మైపోతుంది. ఆ భారమే పేద ప్రజలకు పెద్ద శాపంగా మారి, జీవన ప్రమాణాలు తగ్గే ప్రమాదం ఉంది.**

చిట్టెడి కృష్ణారెడ్డి

ఉపశమనాలతో ఊరిస్తూ ప్రజల్ని ప్రసన్నం చేసుకోవడానికి రకరకాల పథకాలతో పటిష్టమైన ప్రయోగాలు నేడు ఎలక్షన్‌లో కనిపిస్తున్నాయి. ప్రకటించిన అన్ని పథకాలు దరిదాపుగా అన్ని రాజకీయ పార్టీలు ఉపశమనాన్నికే పెద్దపీట వేస్తూ, ఉపాధి ఊసే లేకుండా రాష్ట్ర యువతరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇండిపెండెన్స్ ఇండియాలో 75 ఏళ్లుగా ప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి. పాలనా విధానాల్లో అనేక మార్పులు వస్తున్నాయి. పేదల జీవితాల్లో మాత్రం పెద్దగా మార్పురాలేదు. కారణం కొంత మంది రాజకీయనాయకుల ఆలోచనాల విధానం. ఎప్పుడూ పేదల ఆకలి తీర్చాలనే ఆలోచిస్తున్నారు తప్ప వాళ్ల ఆకలిని వాళ్లే తీర్చుకోగలిగే పరిస్థితులను కల్పించడంలో ఫెయిల్ అవుతున్నారు. వాళ్లకు ఉపాధి చూపించడం మానేసి, కావాల్సినవి ఫ్రీగా ఇచ్చే స్కీంలు తీసుకొస్తున్నారు. అర్హులతోపాటు అనర్హులు కూడా ఈ స్కీంల వల్ల లాభపడుతున్నారు. అందుకే వీటివల్ల పేదలకు కలిగే లాభం కన్నా భవిష్యత్తులో జరిగే నష్టమే ఎక్కువ. ఎన్నికల సంఘం ఎన్నికల హామీలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద మేనిఫెస్టో మార్గదర్శకాల్లో మార్పులు చేయాలని, హామీల అమలుకు రాజకీయ పార్టీలు వనరులను ఎలా కనుగొంటాయో, ఆర్థిక సుస్థిరతపై అంచనా వేసిన ప్రభావం, వాగ్దానం చేసి పథకాల ద్వారా లబ్ధిదారుల సంఖ్యను నిర్దేశించాలని ప్రతిపాదించినప్పటికీ, పథకాలకు అవసరమయ్యే, ఆర్థిక వనరులు ఎక్కడి నుంచి తీసుకొస్తారనే విషయాలను రాజకీయ పార్టీలు ఎక్కడ ప్రస్తావించలేదు. గుడ్డిఎద్దు వెళ్లి చేన్లో పడ్డట్టు, పథకాల మీద పథకాలు ప్రకటిస్తున్నారే కానీ పైసలు ఎక్కడి నుంచి వస్తాయో చెప్పకపోవడం చాలా శోచనీయం.గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2,90,396 కోట్లు. రాష్ట్ర అప్పులు 2014-15లో 15.7 శాతం నుంచి 28.2 శాతానికి పెరగడం గమనార్హం. బిఆర్ఎస్, కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి మనకు ఐదులక్షల కోట్లకుపైగా అవసరం కావచ్చు. ఉదాహరణకు రైతుబంధు పథకం కింద 71లక్షల మంది రైతులకు ఎకరాకు 16వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడానికి దాదాపు 25వేల కోట్లు అవసరం. అదనంగా రైతుబీమా పథకానికి దాదాపు 18వేల కోట్లు అవసరం. కాగా ఆశ్రా పెన్షన్‌కు దాదాపు 30వేల కోట్లు అవసరం.బిసిబంధు, దళితబంధు, గిరిజన బంధు, ఇతర కార్యక్రమాల మొత్తం ఖర్చు 2.5 లక్షల కోట్లకు చేరుతుంది. ఈ కట్టుబాట్లతోపాటు అనేక ఇతర ఆర్థిక బాధ్యతల నేపథ్యంలో రాష్ట్రానికి ఐదు లక్షల కోట్లకంటే ఎక్కువ బడ్జెట్ అవసరం కావచ్చు. అయితే అటువంటి బడ్జెట్‌కు కట్టుబడి ఉండటం అసాధ్యం. ఇది ఈ కార్యక్రమాలలో ఎక్కువ భాగం అమలు చేయబడకపోవడానికి లేదా లాటరీ ఆధారిత ఎంపిక ప్రక్రియపై ఆధారపడటానికి దారితీయవచ్చు. ఇది పేదరికాన్ని తగినంతగా ఎదుర్కోలేకపోవచ్చు. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి గురవుతుంది.రాష్ట్ర ఆదాయం మరుసటి సంవత్సరం నాటికి మూడు రెట్లు పెరిగినప్పటికీ పేర్కొన్న అన్ని ప్రాజెక్టులను అమలు చేయడం ఒక ముఖ్యమైన సమస్య. ఒక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యం నిస్సందేహంగా అత్యంత ప్రతిష్టాత్మకమైనది, చేరుకోలేనిది. గత ఐదు సంవత్సరాల పరిపాలనా కాలంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకి పూర్తిస్థాయిలో నిధులు లేక అవి అమలుకు నోచుకోలేదు. ఉదాహరణకు రైతుల రుణమాఫీ విడుదల భారీగా చేసినప్పటికీ కూడా పదవీకాలం పూర్తయినా రుణాల మాఫీ పూర్తిస్థాయిలో జరగకపోవడం, ఉన్న గుప్పెడు మందిప్రభుత్వఉద్యోగులకు సరైన సమయాల్లో జీతాలు ఇవ్వలేకపోవం, దళితుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం తీసుకువచ్చిన దళిత బంధును అర్హులైన దళితులందరికీ నగదు



పంపిణీ చేయలేకపోవడానికి కారణం డబ్బులు లేకపోవడమే.అంతే కాదు బిసి బంధు, గిరిజన బంధు, గృహలక్ష్మి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకి ఆదాయ వనరులు లేకపోయినా ఆచరణ సాధ్యం కానీ పథకాలుతెచ్చి ప్రజల్లో పంచాయతీ పెట్టారు. ఆదాయం లేనిచోట లక్షల కోట్ల రూపాయల విలువైన పథకాలు ప్రకటించి అది మభ్యపెట్టడమే అవుతుంది. ఆచరణలో సాధ్యంకాని పని అని కూడా ఈ పాలనా కాలంలోనే రుజువైంది. గతంలో ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల అన్నింటికీ అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి అప్పులు గరిష్టంగా చేయడంతో, మళ్లీ కొత్త అప్పులు చేయడానికి అవకాశం లేకపోవడం కూడా గమనించదగిన విషయం. అదనంగా పెరుగుతున్న గ్యాస్ ఖర్చులు, అధిక పన్నుల (విద్యుత్, మద్యం, భూమి, స్టాంపుల రిజిస్ట్రేషన్‌తోసహా) ఫలితంగా తెలంగాణ ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరవచ్చు. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత సవాలుగా మార్చే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మరింత సమగ్రమైన, వాస్తవిక ఆర్థిక ప్రణాళికను ఏర్పాటుచేయాలి. ఇందులో ఆదాయాన్ని పెంచడం, ఖర్చులను తగ్గించడం బయటి ఆర్థికవనరుల కోసం వెతకడం వంటి చర్యలు ఉండాలి. ఈ సంవత్సరం ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన ఓటర్ల జాబితాలో3.17కోట్లమంది ఓటర్లు ఉంటే అందులో 18నుంచి 39 సంవత్సరాల్లోపు ఉన్నవారు 1.60కోట్ల మంది ఉన్నారు. ఈ జనాభాలో 30 నుంచి 39ఏళ్ల వయసున్నవారు 90 లక్షలపైనే ఉన్నారు.ఇంత మంది యువ ఓటర్లకు ఉపశమనాన్నిచ్చే, ఆకర్షించే నగదు బదలీపథకాలే కానీ ఉపాధిని కల్పించి స్వయం శక్తితో నిలబడగలిగే కార్యక్రమాలు ఏవీ లేకపోవడం శోచనీయం. ఉచితంగా నగదును పంపిణీ చేసి, ఓట్లను ఆకర్షించి పేద ప్రజలని దశాబ్దాలకు, దశాబ్దాలు పేదరికంలోనే ఉండేటట్లు చేయడంలో విజయవంతం అవుతున్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు, నిరసనలు, కన్నీటి వ్యథలు, పోరాటాలు సంవత్సరాలుగా జరుగుతున్న ఎన్నికల సమయంలోనైనా భరోసా దొరుకుతుందేమో అనుకున్న నిరుద్యోగులకు మళ్లీ నిరాశే అని భావించవచ్చు. ప్రభుత్వం ఉపాధి కల్పిస్తాం, ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు మాత్రమే ఇచ్చివాటిని భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులలో ఆందోళనలు తీవ్రంగా కనబడుతున్నాయి. ప్రభుత్వాలు ప్రభుత్వ ఉపాధితోపాటు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాల పైన కూడా అవగాహన కల్పించడంకోసం తమవంతు కృషి చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యం వారి భవిష్యత్తుకు భరోసా కలిగించే బాధ్యత కూడా ప్రభుత్వాలపైన అత్యధికంగా ఉంటుంది. యువతకు ఉపాధి కల్పించడంకోసం గ్రామస్థాయిలో వ్యవసాయ ఆధారిత చిన్న కుటీర పరిశ్రమలకు అవసరమైన శిక్షణ,ఆర్థిక సహకారాన్ని అందించేలాంటి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో పంట పెరిగిన, రైతుకు వచ్చే పైకం పెరగలేదు. పెట్టుబడి పెరగడం, కనీస మద్దతు ధర ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతు నేటికీ ఆగం అవుతూనే ఉన్నాడు. కాబట్టి రైతు పంటలకి కనీస ధరను పెంచుతామని మేనిఫెస్టోలో చేర్చాలి. పండిన పంటలను నిల్వ చేసుకోవడానికి అవసరమైన కోల్డ్ స్టోరేజ్‌లను, గిడ్డంగులను పల్లె పల్లెకు విస్తరించాలి. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని యంత్రాల ఉపయోగాన్ని పెంచడం కోసం వ్యవసాయపరికరాల పైన సబ్సిడీలను భారీగా ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వాలు తీసుకొచ్చే ఎలాంటి సంక్షేమ పథకాలైనా ప్రజలకు అప్పుడున్న బాధల్ని మాత్రమే తీర్చేవిధంగా ఉండకూడదు. అలా చేస్తే నీరసంగా ఉన్న రోగికి ఓఆర్ఎస్ ఇచ్చినట్లు అవుతుంది. అంతేకానీ, బలమైన ఆహారం,మందులు ఇచ్చి రోగం నయం చేసినట్లు కాదు. అంటే ఆకలితో ఉన్న ప్రజలకు ఉచితంగా ఓ పూట తిండి పెట్టడం మాత్రమే కాదు. భవిష్యత్తులో అలాంటి పరిస్థితి రాకుండా చేయాలి. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూత నివ్వాలి. హ్యూమన్ రీసోర్సెస్‌ని డెవలప్ చేయాలి.పెద్దగా చదువులేని వాళ్లకు మార్కెట్ అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్పించి వాళ్లకాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయాలి. అందుకోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంమీదేఉంది. ప్రజలు సంపాదించుకున్న డబ్బుతో వాళ్ల అవసరాలు పూర్తిగా తీర్చుకోగలిగే శక్తి వచ్చినప్పుడే వాళ్ల సమస్యకు పరిష్కారం దొరికినట్టు. కానీ అప్పులు తీసుకొచ్చి మరీ తాత్కాలిక ప్రజల అవసరాలు తీరిస్తే, ఆర్థిక వ్యవస్థపై భారం పెరుగుతూ, పేదరికం శాశ్వతమైపోతుంది. ఆ భారమే పేద ప్రజలకు పెద్ద శాపంగా మారి, జీవన ప్రమాణాలు తగ్గే ప్రమాదమూ ఉంది. ●

# సమసమాజ నిర్మాణం కోసం సమగ్ర జనగణన అవసరం!

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

డెబ్బైఐదు వసంతాల స్వాతంత్ర్య భారతావనిలో ఏ కులం వారు ఏ మేరకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందారు, అసలు అభివృద్ధిలో పాలు పంచుకున్నారా లేదా అని తెలుసుకోవడం తక్షణ అవసరం. ఇంకా కొన్ని కులాలే సమాజాన్ని శాసిస్తున్నాయి అనేది వాస్తవం. దేశ ప్రజల సామాజిక,ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలంటే ఎస్సీ,ఎస్టీ జనగణ మాదిరిగానే మిగతా కులాల జనాభా లెక్కల సేకరణ కూడా జరగవలసి ఉంది.ప్రభుత్వాల దగ్గర వెనుకబడిన కులాల గణాంక వివరాలు లేవు. అలాగే దేశ జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న వృత్తికులాల జనాభా ఎంతో వారి స్థితిగతులు ఏమిటో జనాభాలో అత్యధికంగా ఉన్నఅధికారంలో మాత్రం అత్యల్పం వాటా దక్కడంలోని అంతరం ఏమిటో ఈ దోపిడీకి అంతం తేల్చాలంటే కులాల వారీగా సమగ్ర జనగణ సేకరణ అత్యంత అవశ్యం అని గుర్తించాలి.లేకపోతే అగ్రవర్ణాల ప్రభుత్వాలుగా మిగిలిపోతాయి. ఏ కులం వారు తాము అభివృద్ధి చెందలేదని వాపోతున్నారో తెలుసుకుని చేయూతనివ్వాలి. అంతేగాని కులాల మధ్య చిచ్చుపెట్టే రిజర్వేషన్ల రాజకీయాలతో రాజకీయ పదవులకు పాలకులు ఆశపడితే సమాజం సంఘర్షణకులోనై శాంతి భద్రతలు లోపించి అభివృద్ధి కుంటుపడుతుంది. మానవ వనరుల అభివృద్ధి అంటే అన్నికులాల అభివృద్ధి ముఖ్యమే కదా. చదువుకునే స్థితి లేక విద్యా ఉపాధి సౌకర్యాలు లేక వారిపిల్లలు ఉపాధి పొందలేక సంఘటిత రంగంలో అభివృద్ధి చెందలేకపోయారు. 1990లో అప్పటి ప్రధాని వీపి సింగ్ మండల్ కమిషన్ సిఫార్సుప్రకారం 27శాతం ఉద్యోగాలు ఇతర వెనుకబడిన కులాల వారికి కల్పించారు.తరువాత విద్యాసంస్థల్లో కూడా వీరికి రిజర్వేషన్ కల్పించడం జరిగింది. దీంతో మొత్తం రిజర్వేషన్లు 49.5 శాతం పెరిగాయి. అంతవరకుఉన్న 22.5 శాతం షెడ్యూల్ కులాలు తెగలవారికి సుప్రీంకోర్టు ఈ నేపథ్యంలో జోక్యం చేసుకుని రిజర్వేషన్లు 50శాతం మించరాదని క్రిమిలేయర్ పాటించాలని సూచించింది. కులం అనేది సామాజిక వర్గం వెనుకబడినది అయితే ఆర్టికల్ 16(4) ప్రకారం వెనుకబడిన కులంగా ప్రభుత్వం గుర్తించాలి.ఆర్టికల్ 15(4),15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వారికి షెడ్యూల్ కులాలు తెగల కన్నావేరేగా గుర్తించి వారికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించే అభివృద్ధి పరచాలి.వెనుకబడిన కులాలను గుర్తించడంలో లెక్కించడం రాజ్యాంగ పరిధిలోనిదే. అవి వెనుకబడి ఉంటే అభివృద్ధి పదంలోనడిపించాలి. అందుకే కులాల సెంసెస్ లేదా జనాభా లెక్కలవారి విద్యాఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలను పరిశీలన ఎప్పటికప్పుడు చేయాలి. 50 శాతం రిజర్వేషన్లకు పరిమితం కావాలా ఎక్కువ శాతం జనాభా పేదరికంలో ఉంటే 50శాతంరిజర్వేషన్లుపెంచాలి కదా? కొత్త జనాభా లెక్కలు ప్రభుత్వాలు ఎప్పుడు బయటపెడతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు.2016 గ్రామీణాభివృద్ధిపార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జనాభా లెక్కలు ఎటువంటి తప్పులు లేవని తేల్చింది.2011లో సామాజిక ఆర్థికకులాల లెక్కలలో 46 లక్షల కులాల పేర్లున్నాయి. ఒక్కొకులానికి ఎన్ని ఉపకులాలు ఉన్నా ఇన్ని కులాలు ఎలా ఏర్పడ్డాయి. ఈ కులాల గణన వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలకు ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు?అసలు సమస్యఒక్కో కులంఅనేక ఉపకులాలుగా ఉండడం.కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేం.కులాల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, ఉపాధి అవకాశాలు ఎలాపేదలకు చేరుతాయి?ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుగా పేదలెవరో ఏయేకులాలవారు విద్య, ఉపాధి అవకాశాలలో వెనుకబడి ఉన్నారో తెలుసుకునేందుకు కులగణన చేపట్టి తద్వారా సమసమాజాన్ని నిర్మించుకోవాలి. ●

# గాజా ఆక్రమణ ఆగేనా! ముప్పు తప్పేనా?

వి.వి రమణ

బాంబుల తూటాల వర్షం మొదలవడంతో ఇజ్రాయెల్ ప్రజలు ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే చాలా మంది చనిపోయారు. సుమారు 200 మంది హమాస్‌కు బందీలుగా మారారు.ఎంతో కట్టుదిట్టంతో తయారైన సెక్యూరిటీ వాల్‌ను సైతం హమాస్ మిలిటెంట్లు అవలీలగా దాటుకొని ఇజ్రాయెల్లో ప్రవేశించగలిగారంటే ఈసారి ఎన్నోరకాల శిక్షణతో, మరెన్నో ప్రణాళికలతో వాళ్ల దూకుడు ప్రదర్శించారని అర్థమవుతుంది. హమాస్ మిలిటెంట్లకు ఇజ్రాయెల్ ప్రజలకు ఇవి గతంలో సర్వసాధారణమైనప్పటికీ ఈసారి మాత్రం హమాస్ మిలిటెంట్లు కొత్త ఎత్తుగడలతోనే వచ్చారనే విషయం చూసేవారికి పరిశీలనతో అర్థమవుతుంది.ప్రపంచ దేశాలలో ఇజ్రాయెల్‌కు ఉన్న ఇంటిలిజెన్స్ వ్యవస్థలైన పించత్, మసాద్‌ల గురించి ఎప్పటికప్పుడు ఆదేశం చాలా గొప్పగా చెప్పుకుంటుంది. అంతేకాకుండా ఆర్ట్ థర్మల్ ఇమేజింగ్, మోషన్ సెన్సార్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌లను దాటుకొని హమాస్ మిలిటెంట్లు దాడులకు దిగారంటే ఇజ్రాయెల్‌కు ఉన్న గొప్పవ్యవస్థలపై అంచనాలకు హమాస్ మిలిటెంట్లు పటాపంచలు చేశారని భావించాలా! లేదా మిలిటెంట్లు నిజంగానే చాలా ప్రీ ప్లాన్డ్‌గానే ప్రవేశించారని అనుకోవాలా! అర్థంకాక ఆ సమయంలో ప్రపంచ ప్రజానీకం నివ్వెరబోయింది. ఇజ్రాయెల్‌పై దాడి చేయాలనే ఉద్దేశంతో హమాస్ ఎన్నో సంవత్సరాలుగా మోటార్ ప్యారా గ్లైడర్ల శిక్షణ తీసుకుంటున్నప్పటికీ హమాస్ కదలికలను గుర్తించలేకపోయింది ఇజ్రాయెల్ నిఘా సంస్థ. ఒకరకంగా చెప్పాలంటే వీరిది నెగ్లిజెన్సీ అని భావించాలి.పారా గ్లైడర్‌లా సహాయంతో ఇజ్రాయెల్ పౌరులను హమాస్ ఎత్తుకెళ్లి వారిని అడ్డుపెట్టుకొని ఇజ్రాయెల్ నుండి వారికి తోచినట్లుగా లాభపడాలని భావించారని 20134లోనే ఇజ్రాయెల్ సైనిక వెబ్‌సైట్‌లో కథనం ప్రచురితమైంది. ఈ మిలిటెంట్లను గతంలో విదేశాలలో శిక్షణ ఇప్పించి తదనంతరం గాజాలోనే శిక్షణ ఇప్పించినట్లు ఎన్నో కథనాలు నేడు చూస్తున్నాం. గతంలో చిన్న, చిన్న దాడులు జరుగుతున్నప్పటికీ వాటికి అతీతంగా నేడు పెద్దస్థాయిలోనే దాడి చర్యలకు పాల్పడి ఎంతో ప్రాణనష్టానికి బాధ్యతగా నిలుస్తున్నారు ఈ హమాస్ మిలిటెంట్లు. ఇప్పుడు దానికి ప్రతిఫలంగా ఇజ్రాయిల్ చేసే ప్రతి దాడికి గాజా గజగజ వణకవలసిన పరిస్థితి నెలకొన్నది. ఈదాడి ప్రతిదాడులకు యు.యన్.ఓతోపాటు ప్రపంచ దేశాలు తమదైన శైలిలో తగు సూచనలతో, తగు హెచ్చరికలతో స్పందిస్తున్నాయి. అనూహ్యరీతిలో హమాస్ దాడులకు దిగిన ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ పాలక పార్టీ, ప్రతిపక్ష పార్టీ ఏకతాటిపైకి వచ్చిఅత్యవసర ఐక్యత సర్కారుగా ఏర్పడి తమ బలాన్ని తెలియచేస్తున్నాయి. ఇంకా గాజాను పరిశీలించినట్లయితే ఇది కేవలం అతిచిన్న ప్రాంతం మాత్రమే.దీని విస్తీర్ణాన్ని భారత్‌లోని మణిపూర్‌తో పోల్చుకోవచ్చును. ఇజ్రాయిల్, ఈజిప్టు, మధ్య



ధరా సముద్రం మధ్యన ఉండే కేవలం 41 కిలోమీటర్ల పొడవు 10 కిలోమీటర్ల వెడల్పు భూభాగం ఇది. జనాభా 23 లక్షలు, జనసాంద్రత చాలా ఎక్కువ. అంతర్జాతీయ స్పందన ఒప్పందాన్ని అనుసరించి ఇజ్రాయిల్ గాజాలో ఆహార పదార్థాలను, నిత్యవసర సరుకులను సరఫరాకు అనుమతిస్తుంది.ఇప్పుడు దాడి, ప్రతిదాడుల వలన గాజాకు కరెంటు, వాటర్ నిత్యవసరాలు లాంటి వాటిని బంద్ చేయడం మూలంగా గాజా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.2007లో గాజాను హస్తగతం చేసుకున్న హమాస్ అప్పటి నుండి ఎన్నోసార్లు ఇజ్రాయిల్‌పై దాడిచేసింది. ఇది మొదటగా రాజకీయ పార్టీగా ఏర్పడి, తదనంతరం సాయుధ సంస్థగా మారింది.దీని దుశ్చర్యను పరిగణనలోకి తీసుకొని ఇజ్రాయిల్, అమెరికా, యూరోపియన్ యూనియన్ లాంటి దేశాలు హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి. ఉగ్రవాద సంస్థ అయిన ఈ హమాస్‌కు చెందిన యాహ్యసిన్‌వార్‌లను కీలక వ్యక్తిగా ఇజ్రాయిల్ భావిస్తుంది. ఇతను ఇతని అనుచరులు అత్యంత క్రూరులుగా ప్రస్తుత ఈ దుశ్చర్యకు వీరే బాధ్యులుగా ఐ.డి.ఎఫ్ ఆరోపిస్తుంది. గాజాపై ఇజ్రాయెల్ దాడికొనసాగుతున్న ఈ తరుణంలో లెబనాన్, సిరియాల నుండి హెజ్బుల్లా మిలిటెంట్లు హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయిల్‌పై దాడిచేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతిసారి మాదిరిగా కాకుండా ఈసారి ఇజ్రాయిల్ పూర్తిస్థాయిలో గాజాను హస్తగతం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ఉన్నది.ఈ తరుణంలో గాజాపై భూతల దాడులు చేసి హమాస్‌ను పూర్తిస్థాయిలో ఏరిపారేయాలనే ఉద్దేశంలో ఉత్తర గాజాలోఉన్న ప్రజలు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలనే హెచ్చరికలను ఇజ్రాయిల్ చేయడం జరిగింది. 11 లక్షల జనాభా ఉన్న ఉత్తర గాజా ప్రజలు ఆ ప్రాంతం వీడి దక్షిణ గాజా ప్రాంతంవైపు తమ ప్రయాణం సాగిస్తున్నారు. ఉత్తరగాజా ప్రజలు ఆ ప్రాంతంవదిలి వెళ్లకుండా హమాస్ చేస్తున్న ప్రయత్నాలను పరిశీలిస్తే ఇజ్రాయిల్ దాడులనుండి తమని తాము రక్షించుకోవడానికి గాజా ప్రజలను కవచాలుగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశం ఉన్నట్లుగా హమాస్ కనబడుతుంది. ఇజ్రాయిల్ ప్రతిదాడిలో విలవిల్లాడుతున్న గాజాలోని పాలస్తీనా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందికర విషయాలను దృష్టిలో ఉంచుకొని ఐరాస ప్రతిస్పందించడంతోపాటుగా, పశ్చిమ ఆసియా ప్రాంతంలోని అరబ్ కంట్రీస్ అన్ని ఏకమయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్‌కు సైతం మద్దతునిచ్చే దేశాలసంఖ్య పెరుగుతూనే ఉంది. అమెరికా, ఇంగ్లాండ్, యూరోపియన్ కంట్రీస్, భారత్‌లు ఉగ్రవాద చర్యలను ఖండిస్తూనే ఉన్నాయి. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇజ్రాయిల్ పర్యటన చేసి ఆ దేశానికి మద్దతు ఇస్తూనే గాజా ఆక్రమణ అంత మంచిదికాదనే హితవును బెంజమిన్ నేతనాహ్యకు చెప్పినట్లు తెలుస్తుంది. బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ సైతం ఇజ్రాయిల్ పర్యటన చేసి ఆ దేశానికి సంఘీభావం తెలియచేశారు.హమాస్‌పై దాడిచేస్తున్న ఇజ్రాయెల్‌కు చాలా దేశాలు మద్దతు ప్రకటించినప్పటికీ గాజాను ఆక్రమించేందుకు భూతల దాడులకు సిద్ధపడుతున్నందున తర్వాత జరిగే పరిణామాలు మన చేతిలో ఉండకపోవచ్చు అని ఇజ్రాయెల్‌కు మంచి సూచనలను పలు దేశాలు చేస్తున్నట్లు ప్రస్తుతం పరిశీలనలో భాగంగా కనబడుతుంది.ఇజ్రాయిల్‌కు దాని వ్యతిరేక దేశాలను ఎదురించే శక్తి ఉన్నప్పటికీ తన దేశం ఆశయం కోసం ప్రపంచ దేశాల ప్రజల ముప్పుకు కారణం కాబోదనే జరుగుతున్న పరిణామాలను పరిశీలన ద్వారా గమనించి విశ్వసించవచ్చు. ●

## చైనా సరిహద్దుల్లోని తవాంగ్‌లో పర్యటించిన రాజ్‌నాథ్

### బిఎస్ఎఫ్ జవాన్ల మధ్య దసరా వేడుకలు



**తవాంగ్, అక్టోబర్ 24:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌అరుణాచల్‌ప్రదేశ్ పర్యటనలో భాగంగా మంగళవారం భారత్, చైనా సరిహద్దుల్లోని తవాంగ్ జిల్లా బమ్ లా పాస్ ప్రాంతాన్ని సందర్శించారు. బమ్ లా పాస్ ఆవలివైపున ఉన్న చైనా పిఎల్‌ఎ పోస్టులను పరిశీలించారు. సరిహద్దు భద్రతా జవాన్లను కలుసుకుని వారితో దసరా వేడుకల్లో పాలుపంచుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా అసోం, అరుణాచల్‌లో రాజ్‌నాథ్ తన పర్యటనను ప్రారంభించారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే ఆయన వెంట ఉన్నారు. బుమ్‌లా పాస్‌ను భారత్, చైనాసరిహద్దు విషయంలో అత్యంత సున్నితమైన సమస్యాత్మకప్రాంతంగా భావిస్తుంటారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ జిల్లాను, చైనాలోని సోనా కంట్రీని అనుసంధానించే మార్గం ఇది. ఎల్‌ఎసికి అత్యంత సమీపాన ఉన్న ఈ ప్రాంతం ఉందని, చైనా, భారత్ మధ్య కొన్ని ఫ్రిక్షన్ పాయింట్ల విషయంలో ఉద్రిక్తతలు ఉన్న నేపథ్యంలో రాజ్‌నాథ్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. బమ్‌లా పాస్‌లో నిరంతర పహారాఉన్న భద్రతా జవాన్లను రాజ్‌నాథ్‌కలుసుకుని వారిని ఉత్సాహ పరిచారు. వారి ధైర్యసాహసాలను ప్రశంసించారు. తవాంగ్ వార్ మెమోరియల్‌ను సందర్శించిన 1962లో చైనా యుద్ధంలో అమరుడైన సుబేదార్‌జోగిందర్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయుధ పూజలో పాల్గొన్నారు. జవాన్లను ఉద్దేశించి మాట్లాడుతూ, మరోసారి జవాన్లతో కలిసి పండుగ వేడుకలోన పాల్గొనడం సంతోషంగా ఉందని, దేశాన్ని కాపాడే బాధ్యతను తమ భుజస్కంధాలపై వేసుకున్న జవాన్లే నిజమైన హీరోలని ప్రశంసించారు. నాలుగేళ్ల క్రితం కూడా ఇక్కడకు వచ్చిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. వీరజవాన్లను చూసి దేశం గర్విస్తోందన్నారు. దేశ సరిహద్దులను జవాన్లు సురక్షితంగా ఉంచడం వల్ల భారతదేశ ప్రతిష్ట శీఘ్రగతిన పెరుగుతోందని, అభివృద్ధి చెందిన దేశాలన్నీ గత 8,9 యేళ్లుగా ఈ వాస్తవాన్ని అంగీకరిస్తున్నాయనిచెప్పారు.

# ఆత్మరక్షణ హక్కు ఇజ్రాయెల్‌కూ ఉంది

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై మారిన చైనా స్వరం!

**బీజింగ్, అక్టోబరు 24:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఖండించడానికి ఇప్పటి వరకు సంశయిస్తూ వచ్చిన చైనా తాజాగా స్వరం మార్చింది. చైనా విదేశాంగ మంత్రి అమెరికా పర్యటనకు ముందు ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం విషయంలో చైనా అనుసరిస్తున్న వైఖరిపై సర్వత్రా తీవ్ర విమర్శలు వస్తున్న వేళ డ్రాగన్ దేశం పైవిధంగా స్వరం మార్చింది. ఆ మేరకే బీజింగ్ నుంచి కీలక వ్యాఖ్యలుర వెలువడ్డాయి. ప్రతి దేశానికి ఆత్మరక్షణ హక్కు ఉంటుందని చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ వ్యాఖ్యానించారు. అయితే, అంతర్జాతీయ మానవతా చట్టాలకు అనుగుణంగా, సామాన్య పౌరులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు ఉండాలని సూచించారు. యుద్ధనం ప్రారంభమైన తర్వాత తొలిసారి ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రితో ఫోన్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. త్వరలో వాంగ్ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. హమాస్‌పై చర్యలు తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందంటూ చైనా పరోక్షంగానైనా అంగీకరించడం ఇదే తొలిసారి. గత వారం అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణకు పిలుపున్చిన విషయం విదితమే. అదే సమయంలో ఈజిప్ట్ సహ ఇతర అరబ్ దేశాలతో కలిసి పాలస్తీనా సమస్యకు వీలైనంత త్వరగా పరిష్కారం కోసం సమన్వయం చేస్తామని వ్యాఖ్యానించారు. కానీ, ఈ సమయంలో ఎక్కడా హమాస్ దాడిపై ఖండన, ఇజ్రాయెల్‌క మద్దతును ప్రస్తావించలేదు. ఈ విషయంలో ఇప్పటివరకు అస్పష్ట వైఖరిని అనుసరించిన డ్రాగన్ తాజాగా స్వరం మార్చడం గమనార్హం. ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు రోజురోజుకీ మరింత తీవ్రమవుతుండటంపై వాంగ్ యీ తాజాగా విచారం వ్యక్తం చేశారు. పెద్దఎత్తున సామాన్య ప్రజల మరణాలకు దారితీస్తుండడం తమకు ఆందోళన కలిగిస్తోందన్నారు. సామాన్యులకు హాని కలిగించే అన్ని చర్యలను తక్షణమే ఆపేయాలని కోరారు. ఈ విషయంలో చైనాకు ఎలాంటి స్వార్థ ఆలోచనలు లేవని వివరణ ఇచ్చారు. ఇరుపక్షాల మధ్య ఘర్షణలు వీలైనంత త్వరగా సమసిపోవాలని ఆయన ఆకాంక్షించారు. తద్వారా అన్ని దేశాల ఆందోళనలకు ఓ మార్గం లభిస్తుందని తెలిపారు. వాంగ్ యీ ఈ నెల 26 నుంచి 28 మధ్య అమెరికాలో పర్యటించనున్నారు. అగ్రరాజ్య విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్, జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవన్‌తోన సమావేశం కానున్నారు. ఈ తరుణంలో చైనా నుంచి ఇలాంటి సానుకూల వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకున్నది.



### యుద్ధానికి విరామం ఇస్తే హమాస్‌కే ప్రయోజనం: అమెరికా హెచ్చరిక

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి విరామం ఇవ్వాలని యురోపియన్ యూనియన్ ఇచ్చిన పిలుపును అమెరికా వ్యతిరేకించింది. దీని వల్ల హమాస్‌కే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కొనసాగుతోన్న భీకర యుద్ధంలో గాజా రక్తసిక్తమవుతోంది. ఇరుపక్షాల దాడుల్లో అమాయక ప్రజలు బలి అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే గాజాలో దాడులు ఆపేయాలని, యుద్ధానికి విరామం ఇవ్వాలని యురోపియన్ యూనియన్ (ఇయు) పిలుపు నిచ్చింది. అయితే.. ఇజ్రాయెల్‌కు అండగా ఉన్న అమెరికా మాత్రం ఇయు పిలుపును వ్యతిరేకించింది. యుద్ధానికి విరామం ఇవ్వడం వల్ల హమాస్‌కే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై అమెరికా ప్రభుత్వ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మీడియాలోతో మాట్లాడారు.' యుద్ధాన్ని ఆపడం వల్ల హమాస్‌కి విరామం లభిస్తుంది. బలం పుంజుకుని తిరిగి ఇజ్రాయెల్‌పై దాడి చేసేందుకు అవకాశం లభిస్తుంది. దారుణమైన ఉగ్రదాడుల్ని ఎదుర్కొంటోన్న ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపలేని పరిస్థితిలో ఉంది. దీన్ని అందరూ అర్థం చేసుకోవాలి' అని అన్నారు. గాజాలో అమెరికా మానవతా సాయం కొనసాగుతోందని ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఇయు ఫారెన్ పాలసీ చీఫ్ జోసెప్ బొరెల్ ఇజ్రాయెల్-హమాస్‌లు యుద్ధానికి విరామం పలకాలని సూచించారు. దీనివల్ల గాజా ప్రజలకు మానవతా సాయం అందుతుందని, శరణార్థులకు ఆశ్రయం కల్పించే అవకాశం ఉంటుందని చెప్పారు.



### బందీలను వదిలేస్తే ఆలోచిస్తాం : జో బైడెన్

ఇజ్రాయెల్ దాడుల్ని ఆపేస్తే.. బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను హమాస్ సంస్థ విడిచిపెట్టే ఒప్పందం గురించి సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందానికి మద్దతిస్తారు? అన్న మీడియా ప్రశ్నకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమాధానమిచ్చారు. బందీలైన ఇజ్రాయెల్ ప్రజల్ని హమాస్ విడిచిపెట్టిన తర్వాతే ఈ ఒప్పందంపై ఆలోచిస్తామని స్పష్టం చేశారు.

### గాజాపై ఇజ్రాయెల్ చర్యలు ఆ దేశానికే బెడిసి కొట్టొచ్చు

హమాస్ యుద్ధంపై ఇజ్రాయెల్ తీసుకుంటున్న కొన్ని చర్యలు. ఆదేశానికే ఎదురు తగిలే అవకాశం ఉందని బరాక్ ఒబామా హెచ్చరించారు. హమాస్ ఉగ్ర నెట్‌వర్క్ లక్ష్యంగా గాజాలో సాగిస్తోన్న పోరులో భాగంగా ఇజ్రాయెల్ తీసుకుంటున్న కొన్ని చర్యలు.. చివరకు ఆ దేశానికే బెడిసి కొట్టే అవకాశం ఉందని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హెచ్చరించారు. గాజాను దిగ్బంధించి ఆహారం నీటి సరఫరా నిలిపివేత వంటి ఆంక్షలు.. ఇజ్రాయెల్ విషయంలో పాలస్తీనీయుల ఆగ్రహాన్ని మరింత పెంచవచ్చున్నారు. పైగా ఇజ్రాయెల్‌కు అంతర్జాతీయ మద్దతునూ బ చెప్పారు. ఒకవైపు హమాస్ దాడులను ఖండిస్తూనే .. మరోవైపు యుద్ధంలో ప్రాణ నష్టాన్ని పట్టించుకోని ఇజ్రాయెల్ సైనిక వ్యూహాలు చివరికి వారికే ఎదురుతగిలే ప్రమాదం ఉందని ఒబామా హెచ్చరించారు. గాజాకు ఆహారం, నీరు విద్యుత్‌ను నిలిపేయాలని ఇజ్రాయెల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం .. మానవతా సంక్షోభాన్ని దిగజార్చడమే కాకుండా, పాలస్తీయుల ఆగ్రహాన్ని మరింత ఎగదొస్తుంది.

## అమెరికాలో దట్టంగా పొగమంచు 150 కార్లు ఢీకొని ఏడుగురు మృతి



**లూసియానా,అక్టోబరు 24 :** అమెరికాలోని లూసియానోలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు150కి పైగా వాహనాలు ఢీకొనడంతో ఏడుగురు చనిపోయారు. ఆమెరికాలోని లూసియానా రాష్ట్రంలో సోమవారం పొగమంచు కారణంగా ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈఘటనలో ఏడుగురు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం ఇంటర్‌స్టేట్-55 రహదారిపై జరిగింది. దాదాపు 158పైగా వాహనాలు పరస్పరం వేగంగా ఢీకొన్నాయి. అనంతరం మంటలు చేలరేగాయి. న్యూ ఓర్లానో సమీపంలోని పాంట్ చార్ట్రెయిన్ సమీపంలో ఘటనా స్థలంలో కార్లు, భారీ వాహనాలు కుప్పలు తెప్పలుగా పడిఉన్నాయి. దాదాపు30 నిమిషాల పాటు వామనాలు ఢీకొనడం కొనసాగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఒక కారు ఏకంగా వంతెనపై నుంచి నీటిలో పడినట్లు చెబుతున్నారు. కాకపోతే డ్రైవర్ సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది.

## బంగ్లాదేశ్‌లో రెండు రైళ్లు ఢీ.. 20 మంది మృతి

**ఢాకా, అక్టోబరు 24:** బంగ్లాదేశ్‌లో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 20 మంది మృతి చెందారు. 100 మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు 80 కిలోమీటర్ల దూరంలోని భైరబ్ అనే ప్రాంతంలో చోటు చేసుకుంది. కిషోర్ గంజ్ రైల్వేస్టేషన్ దగ్గర గూడ్స్ రైలును ఎక్స్‌ప్రెస్ రైలు వేగంగా ఢీకొనడంతో నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి. ఢాకా వెళుతున్న గోధూళి ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును బలంగా ఢీకొన్నట్లు స్థానిక రైల్వే అధికారులు తెలిపారు. అయితే ఇంతకీ ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదని అధికారులు చెబుతున్నారు. కాగా ప్రమాద తీవ్రత అధికంగా ఉందని, మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని అధికారులు అంటున్నారు. ప్రమాదంలో కొన్ని బోగీలు నుజ్జునుజ్జు అయ్యాయని, వాటిలో ప్రయాణికులు చిక్కుకుపోయారని, ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు అధికారులు. ఈ ఘటన నేపథ్యంలో బంగ్లాదేశ్ వ్యాప్తంగా పలు రైలు సర్వీ సులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

గాయపడిన 100 మందిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలి పారు. ప్రమాద స్థలానికి అత్యవసర సర్వీసులు తరలివచ్చాయని, స్థానికుల సహకారంతో సహాయ చర్యలు కొన సాగు తున్నట్లు బంగ్లాదేశ్ రైల్వే అధికారులు తెలిపారు. కాగా విచారణ అనంతరం ప్రమాదానికి దారి తీసిన కారణాలను వెల్లడించగలమన్నారు.

## రష్యాకు ఒక చట్టం, ఇజ్రాయెల్‌కు ఇంకో చట్టమా? కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్, అక్టోబర్ 24: ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం భీకరరూపం దాల్చడంపై జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా స్పందించారు. రష్యాకు ఒక చట్టం, ఇజ్రాయెల్‌కు ఒక చట్టమా అని ప్రశ్నించారు. గాజాపై బాంబుల వర్షం కురిపిస్తుండటం వల్ల వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం మొదలైన మొదటరోజు నుంచి గాజాలో జరుగుతున్న దాన్ని వ్యతిరేకిస్తున్నాం. గాజాపై బాంబుల వర్షం కురి పిస్తుండటం వల్ల అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రష్యా, ఇజ్రాయెల్ విషయంలో భిన్నమైన చట్టాలున్నాయని ప్రపంచం చాటుకుంటోందన్నారు.

## శ్రీలంకకు ఇక వీసా అక్కర్లేదు, భారత టూరిస్టులకు ఫ్రీ ఎంట్రీ



**కొలంబో, అక్టోబరు 24:** పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీలంక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా ఏడు దేశాల టురిస్టులకు వీసా లేకుండానే పర్యాటక ప్రదేశాల సందర్శనకు అనుమతివ్వాలని నిర్ణయించింది. చైనా, రష్యా, మలేషియా, జపాన్, ఇండోనేషియా, థాయ్‌లాండ్ దేశాలూ ఇందులో ఉన్నాయి. పైలట్ ప్రాజెక్టుగా దీన్ని చేపట్టనుంది. ఈ మేరకు శ్రీలంక కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి అలీ సబ్రీ వెల్లడించారు. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ వచ్చే యేడాది మార్చి 31 వరకు అమల్లో ఉంటుందన్నారు. ద్వీపదేశమైన శ్రీలంకకు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. విదేశీ మారకం దీని ద్వారానే సమకూరు తోంది. కొవిడ్- 19కు తోడు ఆ దేశంలో నెలకొన్ని రాజకీయ, ఆర్థిక సంక్షోభం మూలంగా పర్యాటకుల రాక తగ్గింది. ఈ నేపథ్యంలో పర్యాటక రంగానికి ఊపిరి పోయాలని ఆ దేశం నిర్ణయించింది. 2023 సంవత్సరానికి గాను 20 లక్షల మందిని ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా వీసా ఫ్రీ నిర్ణయం తీసుకుంది. గత కేబినెట్‌లోనే ఈ అంశం చర్చకు వచ్చింది. తొలుత 5 దేశాలకు వీసా ఫ్రీ ట్రావెల్‌కు అనుమతివ్వాలని భావించారు. తాజాగా 7కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

# డెల్టాకార్ప్ టాక్స్ నోటీసులపై హైకోర్టు ఉపశమనం

**ముంబై, అక్టోబరు 24:** గేమింగ్, క్యాసినో వంటి వ్యాపారాలపై ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమం లో జిఎస్‌టి పన్ను రేట్లను కూడా భారీగా పెంచింది. ప్రస్తుతం ఈ రంగంలోని చాలా కంపెనీలు భారీ పన్ను నోటీసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. క్యాసినో వ్యాపారంలో ఉన్న డెల్టాకార్ప్ సంస్థకు జారీచేసిన రూ.16,195 కోట్ల జిఎస్‌టి నోటీసుపై ఎలాంటి తుది ఉత్తర్వులు జారీ చేయకుండా పన్ను అధికారులను ముంబై హైకోర్టు గోవా బెంచ్, హైదరాబాద్‌లోని జిఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ జనరల్ ను ఆదేశించిం ది. కోర్టు ఇచ్చి న మధ్యంతర ఉపశమనంతో డెల్టా కార్ప్ లిమిటెడ్ షేర్ హోల్డర్లు పెదనద ఊరటను అందుకున్నారు. గత నెలలో డెల్టాకార్ప్‌తో పాటు అనుబంధ సంస్థలకు దాదాపు రూ.23వేల కోట్ల మేర పన్ను చెల్లింపుకు సంబంధించిన నోటీసులు అందాయి. ఇది కంపెనీ స్టాక్ హోల్డర్లలో పెద్ద సునామీని సృష్టించింది. ముందుస్తు అనుమతి లేకుండా రూ.16,195 కోట్ల పన్ను నోటీసుపై తుది ఉత్తర్వులు జారీచేయరాదని ముంబై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీనికి ముందు సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేర్ ధర రూ.130 వద్ద ముగిసింది. అక్టోబరు 23, 2023 కంపెనీ, దాని అనుబంధ సంస్థలు దాఖ లు చేసిన రిట్ పిటిషన్లను గోవాలోని గౌరవనీయమైన బాంబే హైకోర్టు పరిగణించింద ని కంపెనీ తన స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. షోకాజ్ నోటీసుపై డిసెంబర్ 15, 2023లోగా సమాధానం ఇవ్వాలని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వాదించారు. ఈక్రమం లో కోర్టు కేసును ఫిబ్రవరి 5, 2024న విచారించనుంది. ఇటీవల సిక్కిం హైకోర్టు డెల్టా కార్ప్‌కు రూ.628 కోట్ల జిఎస్‌టి షోకాజ్ నోటీసు విషయంలో తదుపరి చర్యలు తీసుకోవ ద్దని డిజిజిఐని ఆదేశించిన విషయం విదితమే.





## వేదాంతకు తిరిగొచ్చిన అజయ్ గోయల్





**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** ప్రముఖ ఆర్థిక నిపుణులు అజయ్ మైనింగ్ దిగ్గజం వేదాంత లో తిరిగి చేర నున్నారు. చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. కంపెనీ పునర్ వ్యవస్థీకరణ ప్రణాళిక కీలక దశలో ఉన్న తరుణంలో ఆయన పునరాగమనం చేయడం విశేషం. అక్టోబరు 30 నుంచి ఆయన విధుల్లో చేరనున్నట్లు కంపెనీ ప్రకటించింది. గోయల్ ఈ యేడాది ఏప్రిల్‌లోనే కంపెనీని వీడి ఎడ్యుటెక్ కంపెనీ బైజూస్‌లో చేరారు. దేశంలోనే ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, కంపెనీ సెక్రటరీగా పేరుగాంచిన అజయ్ గోయల్ అంతర్జాతీయ స్థాయి కంపెనీల్లో పనిచేశారు. జనరల్ ఎలక్ట్రిక్, నెస్లే, కోకా కోలా సహా మరికొన్ని కంపెనీల్లో కీలక హోదాల్లో విధులు నిర్వర్తించారు. 2021 అక్టోబరు 23 నుంచి 2023 ఏప్రిల్ 9 వరకు వేదాంత సిఎఫ్ఒగా పనిచేశారు. తాజాగా మళ్లీ అదే హోదాలో చేరనున్నారు. వేదాంతను ఆరు నవెాదిత కంపెనీలుగా విభజించనున్నట్లు గత నెలలో ప్రకటించిన విషయం విదితమే. కంపెనీ పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. లోహ, విద్యుత్తు, అల్యూమినియం, ఆయిల్ అండ్ గ్యాస్ వ్యాపారాలను విభజించి ప్రత్యేక నమోదిత సంస్థలుగా లిస్ట్ చేయనున్నారు. వేదాంతను వీడిబైజూస్‌లో సిఎఫ్ఒగా చేరిన గోయల్ కేవలం ఆరు నెలలు మాత్రమే అక్కడ పనిచేశారు. బైజూస్ ఇంకా సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించాల్సి ఉంది. మరోవైపు రుణాల చెల్లింపులో కంపెనీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటోంది.

## మరింత అప్పుల్లో ఫ్లిప్‌కార్ట్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇటీవల తన 10వ ఎడిషన్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను విజయవంతంగా నిర్వహించి, పెద్దఎత్తున వ్యాపారం జరిపిందిప పండుగ సీజన్‌కావడంతో మిలియన్ల కొద్దీ ఉత్పత్తులను విక్రయించి భారీగా సొమ్ము చేసుకుంది. అయితే ఇదంతా కేవలం నాణానికి ఒకవైపు మాత్రం కావడం విశేషం. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ రిలీజ్ చేసిన ఫైనాన్షియల్ డేటా ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏకీకృత నష్టం 4,890 కోట్లకు విస్తరించింది. 2022లో వాల్‌మార్ట్ గ్రూపుకు చెందిన ఈ ఇ-కామర్స్ సంస్థ 3,371 కోట్ల ఏకీకృత నష్టాన్ని నమోదు చేసింది. స్వతంత్ర ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ నికర నష్టం 4,839.3 కోట్లకు విస్తరించినట్లు నివేదిక పేర్కొంది. మార్చి 31, 2023నాటికి నికర నష్టం 48,393 మిలియన్లు. అంతకుముందు యేడాది మార్చి 31, 2022 నాటికి ఇది 33,624 మిలియన్లుగా ఉంది. ప్రస్తుతం నికరనష్టంలో 44శాతం పెరుగుదల కనిపించింది' అని ఫ్లిప్‌కార్ట్ ఆర్థిక నివేదిక తెలిపింది. నివేదిత ఆర్థిక సంవత్సరంలో ఇతర వనరుల ద్వారా వచ్చే ఆదాయంతో సహా కంపెనీ ఏకీకృత నికర ఆదాయం 9.4శాతం పెరిగింది. అంటే 2022 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 51,176 కోట్ల నుంచి 2023 నాటికి 56,012.78 కోట్లకు చేరుకుంది.





## భారత్ ఎసిల విద్యుత్ వినియోగం ఆఫ్రికా కంటే ఎక్కువే: ఐఇఎ

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** భారత్‌లో ఇళ్లలో ఉపయోగిస్తున్న ఎయిర్ కండిషన్ల (ఎసి)కు అవసరమయ్యే విద్యుత్ వినియోగం 2050 నాటికి తొమ్మిదింతలు పెరుగుతుందని 'ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఇఎ)' అంచనా వేసింది. ప్రస్తుతం ఆఫ్రికా ఖండం మొత్తంలో ఉపయోగిస్తున్న విద్యుత్ వినియోగానికి ఇది సమానమని పేర్కొంది. వచ్చే మూడు దశాబ్దాల్లో భారత్‌లో ఏ దేశంలో లేనంత స్థాయిలో విద్యుత్‌కు గిరాకీ పెరగనుందని తెలిపింది. 2022లో 42 ఎక్సాజౌల్స్‌గా ఉన్న విద్యుత్ వినియోగం 2023 నాటికి 53.7 ఎక్సాజౌల్స్‌కు చేరుతుందని ఐఇఎ అంచనా వేసింది. 2050 నాటికి 73 ఈజేలకు పెరుగుతుందని తెలిపింది. చమురు గిరాకీ కూడా అదే స్థాయిలో పుంజుకుంటుందని చెప్పింది. 2022లో రోజుకు 5.2 మిలియన్ బ్యారెళ్ల చమురు అవసరం కాగా, 2023 నాటికి అది 6.8 మిలియన్ బ్యారెళ్లు, 20256 నాటికి 7.8 మిలియన్ బ్యారెళ్లకు చేరుతుందని పేర్కొంది. గత ఐదు దశాబ్దాల్లో భారత్‌లో 700 సార్లు వడగాలులు వచ్చినట్లు తెలిపింది. ఫలితంగా 17వేల మంది మరణించినట్లు అంచనా వేసింది. భౌగోళిక, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో క్రమంగా ఏసీల వినియోగం భారత్‌లో పెరుగుతోందని పేర్కొంది. ఆదాయాలు పెరగడం కూడా అందుకు ఒక కారణమని తెలిపింది. ప్రతి 100 ఇళ్లల్లో 24 యూనిట్ల ఏసీలు ఉన్నట్లు వెల్లడించింది. 2010 నుంచి ఈ సంఖ్య మూడురెట్లు పెరిగినట్లు పేర్కొంది. భారత్‌లో ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల సాధారణ స్థాయికి దాటుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని పేర్కొంది. 2022తో పోలిస్తే 2023 నాటికి గరిష్ట విద్యుత్ వినియోగం 60శాతం పెరుగుతుందని ఐఇఎ తెలిపింది. దీంట్లో సగానికి పైగా పెరుగుదల ఏసీలు సహా ఇతర కూలింగ్ పరికరాల వల్లేనని పేర్కొంది. పగటి వేళల్లో కూలింగ్ అవసరాలకు సౌరశక్తిని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, రాత్రి వేళల్లో కూడా భారీ ఎత్తున విద్యుత్ అవసరమవుతుందని పేర్కొంది. విద్యుత్ వినియోగాన్ని సమర్థంగా తగ్గించే విధానాలను అవలంబించాల్సి ఉందని సూచించింది. తద్వారా అధిక విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీలపై చేసే ఖర్చును పునరుత్పాదక ఇంధన వనరుల్లోకి మళ్లించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికింది. తటస్థ కర్బన ఉద్గారాల లక్ష్యం, స్వచ్ఛ వనరులపై దృష్టి వంటి వాటితో భారత్ కొత్త ఇంధన శకంలోకి అడుగు పెట్టబోతోందని ఐఇఎ పేర్కొంది. 2070 నాటికి భారత్ సున్నా కర్బన ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలని నిర్దేశించుకున్న విషయం విదితమే. స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి, సరఫరాను పెంచడం కోసం విధానాలను రూపొందించింది. 2022లో స్వచ్ఛ ఇంధనంలో భారత్ 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొంది. 2030 నాటికి అది రెండింతలు అవుతుందని అంచనా వేసింది.



# వాణిజ్యం

## క్షీణించిన చమురు ధరలు

**ముంబై, అక్టోబరు 24:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని నియంత్రించేందుకు మిడిల్ ఈస్ట్ దేశాలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో చమురు ధరలు 2శాతానికిపైగా పడిపోయాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.33 అమెరికన్ డాలర్లు లేదా 2.5శాతం తగ్గి బ్యారెల్ ధర 89.83 యుఎస్ డాలర్ల వద్ద నిలిచింది. యుఎస్‌వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.59 డాలర్లు లేదా 2.9శాతం తగ్గి బ్యారెల్ 85.49 యుఎస్ డాలర్లకు చేరింది. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వల్ల చమురు సరఫరాపై తక్షణమే ఎలాంటి ప్రభావం ఉండకపోవచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రాంతీయంగా తరచూ అనేక అనిశ్చితులు ఎదుర్కొనే ఇజ్రాయెల్, రోజుకి మూడు లక్షల బ్యారెల్ సామర్థ్యం ఉన్న రెండు చమురు శుద్ధి కేంద్రా లను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యం లో చమురు ఉత్పత్తి, శుద్ధి, సరఫరాపై తక్షణం ఎలాంటి ప్రభావం ఉండకపోవచ్చునని అంచనా. అయితే ఉద్రిక్తతలు మరింత ముదిరి, సంక్షోభం సుదీర్ఘంగా కొనసాగితే మాత్రం ముప్పు తప్పదని నిపుణులు అంటున్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని నియం త్రించేందుకు మిడిల్‌ఈస్ట్ దేశా లు చేస్తున్న ప్రయత్నం ఫలిస్తే మాత్రం క్రూడాయిల్ ధర మరింత తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఫ్రాన్స్ నెదర్లాండ్స్ ప్రతి నిధులు ఈ వారం ఇజ్రాయెల్‌ను సందర్శించను న్నారు. ఇదిలా ఉండగా, పరిస్థితులను బట్టి చమురు ఉత్పత్తిని సర్దుబాటు చేస్తామని ప్రధాన చమురు ఉత్పత్తి దేశాలైన బహ్రైన్, ఇరాన్, ఒమన్, యుఎఇ, సౌదీ అరేబియా హామీ ఇచ్చా యి. దాని వల్ల ప్రపంచ ఆయిల్ మార్కెట్‌లో చమురుధరలు స్థిరంగా ఉండవచ్చనే వానదలు ఉన్నాయి.





## 35వేల డాలర్ల మార్క్‌కు బిట్‌కాయిన్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** బిట్‌కాయిన్ సహా ఇతర క్రిప్టోకరెన్సీల్లో భారీ ర్యాలీ కనిపించింది. బిట్‌కాయిన్ ఓ దశలో 35వేల డాలర్ల మార్క్‌ను దాటింది. 2022 మే తర్వాత ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. ఆదివారం నుంచి క్రమంగా పుంజుకుంటూ వచ్చిన బిట్‌కాయిన్ ఇప్పటి వరకు దాదాపు 12శాతం పెరిగింది. 34 వేల డాలర్ల కీలక మైలురాయిని అందుకున్న రెండు గంటల్లోనే 35వేల మార్క్‌నూ దాటేయడం విశేషం. బిట్ కాయిన్ ఎక్చేంజ్ ట్రేడెడ్ ఫండ్‌కు అమెరికా నియంత్రణా సంస్థలు ఆమోదం తెలిపే అవకాశం ఉందనే అంచనాలే తాజా క్రిప్టో ర్యాలీకి కారణం. యుఎస్‌కు చెందిన బ్లాక్‌రాక్ అనే సంస్థ బిట్‌కాయిన్ ఇటిఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంది. దీనికి అనుమతి లభించడం ఖాయమని ప్రముఖ విశ్లేషకుడు స్కాట్ జాన్సన్ ఎక్స్ వేదికగా సంకేతాలిచ్చారు. అందుకు కావాల్సిన లైసెన్స్ లభించనట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. త్వరలోనే బిట్‌కాయిన్ ఆధారిత ఇటిఎఫ్‌ను ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. దీంతో బిట్‌కాయిన్ సహా ఇథేరియం వంటి ఇతర క్రిప్టోకరెన్సీలన్నీ ర్యాలీ అయ్యాయి. గత 24 గంటల్లో బిట్‌కాయిన్ 12.46 శాతం పెరిగి 34,344 డాలర్లకు చేరింది. మరోవైపు ఇథేరియం 9శాతం, ఎక్స్ఆర్‌పి 4శాతం, సోలానా 7శాతం పెరిగాయి. క్రిప్టోలో నేరుగా ట్రేడ్ చేయడానికి వెనుకాడేవారికి ఇటిఎఫ్ ఓ మంచి మార్గమని నిపుణులు సూచించారు.



# శ్రీకాళహస్తిలో ముగిసిన దసరా మహోత్సవాలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త** ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో గత పదిరోజులుగా నిర్వహించిన దసరా మహోత్సవాలు ముగిసాయి. మంగళవారం కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు, ముత్యాలమ్మఆలయం, ఏడుగంగమ్మల ఆలయం, సంతమైదానంలోని అంకాళమ్మ



పొన్నాలమ్మ ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారు భాస్కరపేటలోని నల్లగంగమ్మల అమ్మవారు, ఉప్పువీధి, బజారువీధుల్లో వెలసిన వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. కాగా వేడాం గ్రామంలో వెలసిన దక్షిణకాళికాదేవి ఇక కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో విశేషాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక ఏడుగంగమ్మల అమ్మవారు, శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన జ్ఞానప్రసూనాంబ అమ్మవారు, బొమ్మల కొలువులో ఉన్న జ్ఞానప్రసూనాంబ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. కాగా కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ సంతమైదానంలోని అంకాళమ్మ, బంగారమ్మ కాలనీలోని బంగారమ్మ అమ్మవార్లు వివిధ అలంకరణలో దర్శనమిచ్చారు. కాగా పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శీతలాంబ ఆలయం వద్ద చివరిరోజు స్కిట్ మాజీ ఛైర్మన్ వి.గురుధశరధన్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి ఏడాది కొత్తపేటలోని శీతలాంబ ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారికి ప్రతిరోజు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. దుర్గమ్మ కొండపైకి రెండు వైపుల మెట్ల మీద విద్యుత్‌దీపాలు కనువిందుచేశాయి. ఇఓ వికె సాగర్‌బాబు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో దసరా ఉత్సవాలను ఘనంగా ముగించినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కనకాచలం, ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఈ ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాల నిర్వహణ పట్ల అధికారులకన్నా చొరవ చూపారు. ప్రతి రోజూ అనుబంధ ఆలయాలకు వెళ్ళి అక్కడ భక్తులకు సదుపాయాలు, పూజల్లో సమయపాలన, వచ్చిన భక్తులకు సుదర్శనం కార్యక్రమాలను పర్యవేక్షించారు. దాంతో కనకాచలం, ముత్యాలమ్మ ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడూ సుదర్శనం చేసుకొనుటకు సుగమమైంది. గతంలో ఏ చైర్మెన్ చూపని రీతిలో అంజూరు తారక శ్రీనివాసులు భక్తులకు సుదర్శనం కోసం ప్రణాళికా బద్ధంగా వ్యవహారించి ప్రజల మన్ననలనుఅ ందుకున్నారు.

చైర్మెన్ చొరవతో ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత కల్గింది. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్ని పట్టణానికి సుపరిచయస్తులైన బుజ్జి మేస్త్రీ సారధ్యంలో హోమాలు నిర్వహించారు. హోమాలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి రోజున శ్రీ గంగా పార్వతి సమేత మల్లిఖార్జున స్వామి వారలు హంసవాహనంలో కొలువై త్రిలోక సంచారానికి ప్రతీకగా కనులు పండువగా తెప్పపై ముమ్మారు జల విహారం గావించారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని 8,95,707 మంది భక్తులు

# స్వామి అమ్మవార్లు హంస వాహనంపై నదీ విహారం

## - ఇంద్రకీలాద్రి పరిసరాలు భవానీల సాగరం

దర్శించుకున్నారు. ప్రసాదం టికెట్లు 14,17,110లు, రూ.500లు టికెట్లు 24,961లు, రూ.300లు టికెట్లు 18,249 లు, రూ.100లు టికెట్లు 35008 లు, కేశఖండన టికెట్లు 62,545 లు ద్వారా ఆదాయం సమకూరింది.

– తిది ద్వయంలో రెండు అలంకారములతో శ్రీ దుర్గమ్మ : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నవరాత్రుల పర్వంలో చివరి రోజు శ్రీ దుర్గమ్మ తిధిద్వయం కావడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారి అలంకరణ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో దర్శనమిచ్చి భక్తుల జేజేలు అందుకుంది. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరిగిన ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయాధికారులు, రెవెన్యూ, పోలీస్, ఎన్‌సిసి, హెల్పింగ్ హ్యాండ్స్ తదితర పలు వితరణ సంస్థల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

నవరాత్రులు అనంతరం భవానీ మాలధారణ భక్తులతో విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల తదితర ప్రాంతాల నుండి విజయవాడ ప్రాంతాలు భవానీల సంద్రం పొంగిపొర్లింది.

**- నవరాత్రుల్లో శ్రీ.శ్రీ.శ్రీ పోలమాంబ దేవి అమ్మవారు**

ఇంద్రకీలాద్రి దిగువ వన్‌టౌన్‌లో కొలువైన శ్రీ పోలమాంబ దేవి అమ్మవారు దసరా నవరాత్రుల్లో రోజుకో అలంకారంతో దర్శనమిచ్చింది. పోలమాంబ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో నిర్వహించిన కుంకుమపూజల్లో భక్తులు విరివిగా పాల్గొని పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ అర్చక స్వాములు తెలియచేశారు.

# బిరదవాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- ఎదురెదురుగా వస్తూ ఢీకొన్న ద్విచక్ర వాహనాలు**

**- ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు**

**- ఒకరి పరిస్థితి విషమం**

**నాయుడుపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త** నాయుడుపేట మండలం బిరదవాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అతివేగంగా ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట మండలం బిరదవాడ గ్రామానికి చెందిన కార్తీక్, ఆనంద్‌బాబులు మోటార్‌బైక్‌పై వెళ్లి నాయుడుపేటలో పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. మార్గం మధ్యలో బిరదవాడ జాతీయ రహదారి సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన మోటార్‌బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కార్తీక్ (22), మరో వలస కూలీ మృతిచెందగా, ఆనంద్‌బాబు, సంతోష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాలను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలంలో ట్రాఫిక్ జామ్ కాకుండా తగు చర్యలు చేపట్టారు.

**ఆయన లేకుండా తొలిసారిగా తిరుమలకు వెళ్లా**

**- చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఎమోషనల్ ట్వీట్**

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** నా భర్త చంద్రబాబు నాయుడు లేకుండా తొలిసారి తిరుమలకు వెళ్లాను..ఎపుడూ కుటుంబ సభ్యులతో ఊరు వచ్చే నేను ఆయన జైలులో ఉన్న కారణంగా ఇవాళ ఒంటరిగా నారావారిపల్లెకు వెళ్లానని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు.. ఈ ప్రయాణం నాకు ఎంతో బాధ కల్గించిందన్నారు.. ప్రతి నిముషం భారంగా గడిచిందని, ఆ ఏడుకొండులవాడి దయతో , మా ఊరు నాగాలమ్మ తల్లి కృపతో, ప్రజల మద్దతుతో నిజం గెలుస్తుందని నమ్ముతున్నానని పేర్కొన్నారు.

# దివ్యఖురాన్ పఠనంపై అన్ని వర్గాలలో ఆసక్తి పెంచిన అతాఉల్లా ఖాస్మి

## వందలాది మంది చేత అక్షరాలు దిద్దించిన పుణ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని ముస్లింలో హెచ్చుశాతం మందికి దివ్యఖుర్‌ఆన్ పఠించాలనే జిజ్ఞాస ఉన్నా వివిధ కారణాలతో దూరమయ్యారు. అయితే 21 రోజుల్లో దివ్యఖుర్‌ఆన్‌ను చదవటం నేర్పించుటకు కలకత్తాకు చెందిన మౌలానా అతాఉల్లాహ్ అన్ని ఖాస్మి చొరవ చూపారు. ఆయన తిరుపతి మహానగరంలో సుమారు వెయ్యిమందికి శిక్షణ ఇచ్చారు. శ్రీకాళహస్తికి చెందిన జమాయితుల్ ఉలమ నిర్వాహకులు ముఫ్తీ నయిం సాహెబ్, మౌలానా హాఫీజేఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్‌లు చొరవ చూపారు. ఈ మేరకు జామియామస్‌సిద్, నూర్‌ఏమస్‌జిద్, మస్‌జిద్‌యే ఖుబా నిర్వాహకులతో చర్చించారు. ఏ ఇంటిలో అయితే ఇల్లాలు విద్యావంతురాలౌతారో ఆ ఇల్లు ఇరుగుపొరుగు విద్యావంతులుగా మారుతారని సమాజం, మన సంప్రదాయాలపట్ల అవగాహనతో జీవితాలు సుఖ సంతోషాలతో తులతూగుతాయనే లక్ష్యంతో మహిళలకు కూడా అరబ్బి నేర్పి తద్వారా ప్రతి ఇంటిలో దివ్యఖుర్ ఆన్ పఠనంపై ఆసక్తి పెంచారు.



**21 రోజుల్లో వందలాది మందిలో ఉత్సాహం:**

శ్రీకాళహస్తిలోని వందలాది మంది యువకులు, మధ్య వయస్కులు, వృద్దులు, మహిళలకు దివ్యఖుర్‌ఆన్ పఠనంపై ఆసక్తి కల్పించారు. ప్రతి రోజు ఒకటి నుంచి ఒకటిన్నర గంటల పాటు ఆయన శిక్షణ ఇచ్చారు. ఎందరికో దివ్యఖుర్ ఆన్ పఠనంపై ఆసక్తి చూపారు. అందరిలో ఉత్సాహం పెంచుటకు మత గురువు మౌలానా అతాఉల్లాహ్ అన్ని ఖాస్మి అనుసరించిన విద్యా బోధన సత్ఫలితాలు ఇచ్చాయని చెప్పవచ్చు. ఆయన బోధన విధానం అందరిని ఆకట్టుకుంది. ఆయన ఓ వైపు అక్షరాలు దిద్దిస్తూ ఆచరించాల్సిన విధానాలను ఎంతో సునాయాశంగా అర్థమయ్యే రీతిలో బోధించారు. ముఖ్యంగా ప్రతి రోజూ మహమ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాలు ఆయన సందేశాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఏ విద్య అయినా ప్రారంభంలో కష్టంగానే ఉంటుందని అయితే సాధన చేస్తే ఏదో అసాధ్యం కాదని నూతనోత్సాహాన్ని కల్పించారు. ఓ వైపు అరబ్బి అక్షరాలను దిద్దిస్తూ 'తెలుగు'లో కూడా వివరిస్తూ శిక్షణ ఇచ్చారు.

**వ్యాకరణంపై ప్రత్యేక దృష్టి:**

ఏ భాషకైనా సునాయాసంగా నేర్చుకోవాలంటే వ్యాకరణం ముఖ్యం. తెలుగు, సంస్కృతం, ఆంగ్లం భాషల్లో వ్యాకరణంతో ముడిపడి ఉంటుంది. అలాంటిది అరబ్బి భాషలో కూడా ఈ ప్రయోగాన్ని ఆయన ఎంతో సునాయాసంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. భాషపై పట్టు సాధించాలంటే వ్యాకరణం ఎంతో ముఖ్యమని ఆయన బోధించారు. ఈ నేపథ్యంలో అరబ్బిలోని 29 అక్షరాలతో పాటు వ్యాకరణాన్ని ఆయన నూరి పోసారు. ఇక అక్షరాలు కలిపి చదవటానికి శ్రీకారం చుట్టారు. వ్యాకరణంను సులభరీతిలో అర్థమయ్యేటట్లు తెలుగు భాషలోని వ్యాకరణాన్ని ఉటంకాయిస్తూ ఆయన శిక్షణ ఇచ్చారు. 29 అక్షరాలను ఎలా ఉపయోగించాలి? ఎప్పుడు ఏ సమయంలో ఎలా వాడాలి అనే విధానాన్ని విశదీకరించారు. దాంతో అరబ్బి భాషను నేర్చుకోవాలనే సంకల్పం ఉండీ ఆచరించలేని వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడింది. దీనికి తోడు నమాజులు ఆచరించాల్సిన అంశాలను సర్వసాధారణంగా చేస్తున్న తప్పులను సరిదిద్దారు. ప్రార్థన, ధ్యానాలతో అల్లాహ్‌ను మనం ఆసన్నం చేసుకోవచ్చునే అంశంపై ఎన్నో ఉదాహరణలతో వివరించారు.

భాష నేర్చుకునే సయయంలో కొంత కష్టం ఇబ్బంది ఉంటుందని సాధన చేస్తే ఏదీ ఆసాధ్యం కాదని ఆయన ఉత్సాహ పరచారు. నవంబర్ 1 నుంచి వరదయ్యపాళెంలో ముస్లింలకు శిక్షణ ఇవ్వటానికి అక్కడి ముస్లిం ముందుకు వచ్చారు.

# ఆంధ్రరాష్ట్రానికి మేలు జరగాలంటే సైకో పోవాలి

## -ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపార నష్టం కలిగిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, నియంతృత్వ ధోరణితో సైకో మాదిరిగా కొనసాగుతున్న పరిపాలన అంతమైతేనే రా ష్ట్రానికి మేలు జరుగుతుందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభిప్రాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బంగారం కొట్ల కూడలిలోగల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద సోమవారం సైకోపోవాలని రాసివున్న కాగితాలను పార్టీ నాయకులు దగ్ధంచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పిలుపు మేరకు విజయదశమి పర్వదినం నాడు దేశం చేసు _ది రావణాసుర దహనం, మనం చేద్దా జగనాసుర దహనం కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ నాయకులు నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, కళ్యాణం సోదరులు, కన్నెబోయిన రామలక్ష్మి ్మ, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, గుత్తా సురేష్, బొందిలి బాలాజీసింగ్, షేక్ సయ్యద్ అన్వర్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్ల జోజి, మారేపల్లి శౌరి, గుత్తా పార్థసారధి, నలజాల రామకృష్ణ బాబుర, పబ్బిశెట్టి బాబ్జి, తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సైకో పోవాలని రాసివున్న కాగితాలను దగ్ధం చేస్తున్న టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్, మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు.

# పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

## సమన్వయంతో చట్టపరంగా ముందుకెళ్లాలి - రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత

**అనంతపురం, అక్టోబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి** అందరినీ సమానంగా చూస్తూ పాదర్శకంగా విధులు నిర్వర్తించాలని రాష్ట్రం



హోంమంత్రి తానేటి వనితను సన్మానిస్తున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 28 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో మంత్రితో పాటు డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న దానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయన్నారు. అందరినీ సమానంగా చూస్తూ విచక్షణతో మెలగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అందర్నీ సమన్వయం పరుచుకుని ముందుకెళ్లాలన్నారు. రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడికి లోనుకాకుండా సాఫీగా పని చేయాలన్నారు. ఎవరైన బాధితులు న్యాయం కోసం మన వద్దకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి సకాలంలో చర్యలు తీసుకోవాలన్నారు. మహిలల సమస్యలతో కూడా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. మన ప్రవర్తన బాగుండాలన్నారు. పోలీసుస్టేషన్లకు వచ్చే ప్రజల మానసిక ఆలోచనలకు అనుగుణంగా చట్టపరంఆ వ్యవహరించాలన్నారు. పోలీసుల మెరుగైన పనితీరుకు ఉదాహరణ ఇటీవల ఏలూరులో అమ్మాయిపై యాసిడ్ దాడి జరిగిందని, తక్షణమే స్పందించి ఆస్పత్రిలో చేర్పించి ప్రాణాలను కాపాడేందుకు యత్నించారని, కానీ ఆ అమ్మాయి చనిపోయిందన్నారు. ఆ కేసు ని ందితులను కేవలం మూడున్నర నెలల కాలంలో 20 సంవత్సరాల వరకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. ఆ అమ్మాయి కుటుంబానికి కూడా పరిహారం అందిందని చెప్పారు. రాష్ట్రంలో గత ఏడాది 122 కాలక కేసుల దర్యాప్తు పర్యవేక్షణను జిల్లా ఎస్పీలకు అప్పగించామని అఆన్నరు. ఈ సంవత్సరం కూడా ఎస్పీలకు ఒక్కొక్కరికి 50 కేసులను అప్పగించగా ఇప్పటికే 30 కేసుల వరకు తీవ్ర శిక్షలు పడ్డాయని అన్నారు.

మహిలల భద్రత కోసం దిశ యాప్, అవినీతి నిరోధక అప్లికేషన్‌లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే 1.24 కోట్ల మంది రిజిస్టరు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర పోలీసు శాఖ భారీగా టెక్నాలజీని వినియోగిస్తోందని చెప్పారు.

సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. గంజాయి నియంత్రణకు గట్టి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్‌డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనబరిచిన ప్రొబేషనరీ డీఎస్పీలకు రాష్ట్ర మంత్రి చేతులమీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు.



# అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఓటర్ల జాబితాలో వైఎస్సార్సీ అవకతవకలు

## -టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శ

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు వైకాపా పాల్పడుతోందని టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు.. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు.. సామాన్య ప్రజలు మొదలుకొని అన్నివర్గాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని దృఢసంకల్పంతో ఉన్నారని తెలిపారు.. అధికారాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే వైకాపా అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతోందని విమర్శించారు.. ఎవరైతే ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారో, ఎవరైతే కుట్రలు పన్నుతోంది ..అందుకు గ్రామాలు, పట్టణాల్ల ఉన్న వలంటీర్ల వ్యవస్థలోని వలంటీర్లను వాడుకుంటోందని దుయ్యబట్టారు.. ప్రభుత్వ వ్యతిరేకుల ఓట్లను తొలగించేందుకు కుంటి సాకులు చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. కొన్ని చోట్ల బిఎల్‌ఓలను బెదిరించి ఓట్ల జాబితా నుంచి పేర్లు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. కొందరు అధికారులను భయపెట్టటం, బెదిరించటం లేక పోస్టింగ్‌లు ఇస్తామని ఆశ చూపటం జరుగుతోందని అన్నారు.. కొందరు ఉద్యోగులు వైకాపాకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఇటీవల పర్చూరులో 14 వేలకు పైగా ఫామ్7లను పెట్టారన్నారు. ఇక్కడ దుర్మార్గంగా వ్యవహరించారని ఆరోపించారు.. ఈ గ్రామంలో పుట్టినప్పటినుంచి ఉన్నవారు 189 మంది పేర్లను తొలగించాలని ప్రయత్నించారని అన్నారు.. ఈ సమాచారాన్ని మేం ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.. అయినా ఫలితం లేదన్నారు.. ఎన్నికల సంఘానికి పదే పదే చెప్పినా ఎన్నికల సంఘంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వాధికారులకు వైకాపా నాయకులు ఓటు హక్కును హరిస్తున్నారని చెప్పినా ఎవరూ పట్టించుకోవటం లేదన్నారు. దీనిపై హైకోర్టుకు వెళ్తామన్నారు.. హైకోర్టు స్పందించి భారత ఎన్నికల కమిషన్‌నుంచి కిందిస్థాయిలో ఉండే బిఎల్‌ఓలకు వరకు మొత్తం సమాచారాన్ని కోర్టుకు సమర్పించండని కోర్టు చెప్పిందని అన్నారు.. ఇది మంచి పద్ధతి కాదని హైకోర్టు వైకాపా ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందన్నారు.. అపుడు వైకాపా ప్రభుత్వం కంటితుడుపుగా అధికారులు జాగ్రత్త పడ్డారన్నారు. దిద్దుబాటు చర్యలు చేపట్టారని తెలిపారు. ఇందులో భాగంగా ఫామ్ 7 ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేశారన్నారు.. 12 మంది బిఎల్‌ఓలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారన్నారు.. వాస్తవంగా 189 మంది ఈ కుట్రలో భాగస్వాములయ్యారని, వీరికి దాదాపు 12 వందల మంది సహాయ సహకారాలు అందించారన్నారు. వీరు ఓటిపి షేర్ చేసిన వారిలో ఉన్నారని తెలిపారు.. సమగ్ర విచారణ చేయలేదన్నారు.. కంటి తుడుపు చర్యలు మాత్రమే చేపట్టారని దుయ్యబట్టారు. కోర్టులను తప్పుదోవ పట్టించారని అన్నారు. భారత ఎన్నికల సంఘాన్నికూడ తప్పుదారి పట్టించారని ఆరోపించారు.. అధికారులు కూడ ఇందులో భాగస్వాములే అని ఆరోపించారు.

# కులదైవ దర్శనం, అత్తమామలకు నివాళులు

## మెట్టినిల్లు నారావారిపల్లిలో నారా భువనేశ్వరి



**చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మెట్టినిల్లు నారావారిపల్లిలో మంగళవారం నారా భువనేశ్వరి తమ కులదైవమైన నాగాలమ్మ, గ్రామదేవత సత్యమ్మలను దర్శించుకున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను నిరశిస్తూ నారావారిపల్లిలో బుధవారం నుండి ఆమె "నిజం గెలవాలి" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందుగా ఇక్కడికి చేరుకున్న ఆమె తమ కులదైవం, గ్రామదేవతలను దర్శించుకుని అత్తమామలు నారా కర్జూరనాయుడు, నారా అమ్మణమ్మ సమాధుల వద్దకు చేరుకుని ఘన నివాళులర్పించారు. నారావారిపల్లిలోని స్వగృహంలో ఇక్కడికి చేరుకున్న ప్రజల కష్టాలను తెలుకున్నారు. అదేవిధంగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు అగరాల వద్ద నిర్వహించతలపెట్టిన "నిజం గెలవాలి" కార్యక్రమంపై చంద్రగిరి ఎఎల్‌ఏ అభ్యర్థి "పులివర్తి నాని" ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. "నిజం గెలవాలి" కార్యక్రమం విజయవంతం చేయడానికి చేపడుతున్న చర్యలపై ఆరాతీస్తూ పలు సూచనలు చేశారు. అంతకుముందు పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పుంగనూరులో బిసిలపై జరిగిన దాడులపై విచారణ చేయరెందుకు?

**- పసుపు రంగును చూసి భయపడుతున్న వైఎస్సార్సీ శ్రేణులు**

**-టిడిపి సీనియర్ నేత కొల్లు రవీంద్ర**

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు రాసిన లేఖపై విచారణ చేయిస్తారు కానీ, పుంగనూరులో బిసిలపై జరిగిన దాడులపై విచారణ చేయరని, చంద్రబాబు లోకేష్‌లను చూస్తే భయపడే జగన్ ఇపుడు పసుపు చొక్కాను చూసిన భయపడుతున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు.. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో సామాన్య ప్రజలువేరే ప్రాంతానికి వెళ్లాలన్నా, భయపడుతున్నారని అనాననరు. వీసాలు తీసుకెళ్లాలనే విధంగా పరిస్థితిఉందన్నారు.. మొన్న పుంగనూరులో జరిగిన సంఘటనను బట్టి ఈ విషయం నిర్ధారణ అవుతోందన్నారు. మనం ప్రజాస్వామ్యంలోఉన్నామా? లేక ఒక నియంత పాలనలోఉన్నామా? అనే అనుమానం కలుగుతోందన్నారు.. ఉత్తరాంధ్ర ప్రాంతఆనికి చెందిన కొందరు సైకిల్ యాత్రగా వెళ్తుంటే, పుంగనూరులోవారికి అవమానం జరిగిందన్నారు. బట్టలూడదీసి కొట్టారన్నారు. ఈ ఏరియాకు రావటానికి మీరెవరని చెప్పి దాడి చేశారని అన్నారు.అసలు ఎటు వెళ్తోంది ఈ రాష్ట్రం.. అని ఆవేదన వ్యక్తం చేశారు.. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. పుంగనూరును ఏమైనా రిజర్వు జోన్‌లో పెట్టారా? పుంగనూరు ఏమైనా పెద్దిరెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు.. అనుమతులు తీసుకుని రావాలా? అంటూనిలదీశారు.. ఈ వైకాపా నాయకులకు బిసిలంటే ఎంతకంత చులకని అని ప్రశ్నించారు.. పుంగనూరులో బిసిలపై జరిగిన దాడి విషయంలోడిజిపి ఇంతవరకు స్పందించలేదన్నారు. పుంగనూరులో నడిరోడ్డుమీద బట్టలూడదీసి కొట్టారని, ఉత్తరాంధ్రకు చెందిన బిసి వర్గాలు వస్తే చేసిన అవమానం అంతా ఇంత కాదన్నారు.. ఈ సంఘటన పట్ల డిజిపి బాధ్యత వహించాలన్నారు.. చంద్రబాబు రాసిన లేఖపై నిమిషాల్లో విచారణ చేసి చట్టరీత్యా శిక్షిస్తామంటున్నారు.. చంద్రబాబు, లోకేష్‌లను చూస్తే భయపడే జగన్ ఇపుడు పసుపు రంగును చూసినా భయపడుతున్నారని పేర్కొన్నారు.. వైకాపాను గద్దె దించటమే లక్ష్యంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి ఏం చేశారని, వైకాపా నాయకులు సామాజిక బస్సుయాత్రలు చేస్తున్నారన్నారు. బిసిలు, ఎస్సీలు, ఎస్టీల శవాలపై మీరు బస్సుయాత్రచేస్తారా? వందలాది మందిని పొట్టనబెట్టుకున్నారని విమర్శించారు.. వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టించి జైళ్లలో పెట్టించారన్నారు.. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై కోడిని కోసినట్టు పీక కోశారని, రాయలసీమలో బిసి సోదరులను అవమానపరుస్తున్నారని పేర్కొన్నారు.. ఏ రకంగా సామాజిక న్యాయం చేస్తారని., నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలు అంటారు వారికి ఇంతవరకు ఏంచేశారని రవీంద్ర నిలదీశారు.. ఏరంగంలో చూసినా మీ సామాజిక వర్గంవారే ఉన్నారని, వాళ్ల పదవుల కోసం దళితుల జీవితాలను మీ కాళ్లకింద పెట్టాల్సి వస్తోందన్నారు. గతంలో వైకాపా చేసిన బస్సుయాత్రల్లో జనాలు లేక రికార్డు డ్యాన్సులు పెట్టుకుని జనాన్ని రప్పించుకున్నారని అనాననరు. బిసి, ఎస్సీ, స్లబ్‌ప్లాన్ నిధులు ఏమయ్యాయని రవీంద్ర నిలదీశారు. ఈనాలుగున్నరేళ్లలో ఒక్క పైసా కూడా ఖర్చుపెట్టలేదన్నారు. ఎస్సీ సోదరులకు చెందిన అసైన్డ్ భూములు లాక్కున్నారని విమర్శించారు.. బిసిలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను బలవంతంగా మీ అధికారులను పెట్టి లాక్కున్నారని అన్నారు. వైకాపా నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుని కోట్లుగడిస్తున్నారని అన్నారు.



# ఎన్‌సిటిఇ దక్షిణప్రాంత కమిటీ సభ్యుడిగా ఒయు ప్రొఫెసర్ పారిపల్లి శంకర్

## ఉత్తర్వులిచ్చిన ఎన్‌సిటిఇ ఛైర్మన్

హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్తః నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) సౌథరన్ రీజినల్ కమిటీ సభ్యుడిగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమితులయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలెజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పారిపల్లి శంకర్‌ను ఎన్‌సీటీఈ సౌథన్ రీజినల్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఎన్‌సీటీఈ ఛైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆ పదవిలో రెండేళ్లపాటు లేదా కొత్తకమిటీ నియమితులయ్యే వరకు ఆయన పదవిలో కొనసాగుతారు. శంకర్ ఎడ్‌సెట్-2023 కో కన్వీనర్‌గా పనిచేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 25 అక్టోబర్, 2023




నూతన స్థలం భూమి పూజ కార్యక్రమంలో

# ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అంపోలు రోడ్ శ్రీకాకుళం జైల్ రోడ్డు ఆపోజిట్ వద్ద నూతన స్థలం భూమిపూజ మహోత్సవం కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆహ్వాన మేరకు రెవెన్యూ మినిష్టర్ ధర్మాన ప్రసాదరావు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ మిగతా 11లో



# తీవ్ర తుఫాన్‌గా హామూన్..

ఏడు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్...

11లో

# పండుగపూట లోకేష్ లేఖ డ్రామాలు

అసత్య ప్రచారాన్ని ఖండించిన జైలు అధికారులు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

చంద్రబాబు స్కిల్ స్కాం అరెస్టుపై టీడీపీ ఆశించిన మేరకు ప్రజల నుంచి సానుభూతి స్పందన కరువవ్వడంతో చినబాబు లోకేష్ కొత్తగా లేఖ డ్రామకు తెలర లేపాడని, జైలు నుంచి చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి లేఖ రాసారంటా టీడీపీ ప్రచారం మొదలెట్టిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు సోషల్ మిగతా 11లో

## రెండు, మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయి మళ్ళీ గెలవడం అందరికీ సాధ్యంకాదు

11లో

# ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో ఎంపీ జీవీఎల్ భేటీ

పాల్గొన్న ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సిఐఐ ప్రతినిధులు -రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ





విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

విజయవాడలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా బీజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నేతృత్వంలో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతినిధులు, సిఐఐ (ఏపీ)తో సమా వివిధ రంగాలకు క్రెడాయ్ వంటి పేరొందిన సంస్థలకు చెందిన ప్రతినిధులు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ దృష్టికి తీసుకురావడం జరిగింది బిజెపి రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ మిగతా 11లో

# జగనాసుర వధ.. జగనాసురుడు నశించాలి



9లో



పాంపెట్లు, జగనాసుర జగన్ దిష్టి బొమ్మ దహనం : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

# ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా : ఆడారి ఆనంద్



10లో

# అన్ని విధాల అభివృద్ధిపథంలో మహా విశాఖ



ఆర్థిక రాజధాని విశాఖ ప్రగతిపథంలో ఉరుకులు పరుగులు పెడుతోంది... అన్ని రంగాలలోను తనదైన ముద్రను చాటుకుంటోంది... అంతర్జాతీయ స్థాయిలో అందాల నగరంగా పేరుగాంచుతోంది... మెరుగైన పారిశుధ్యం, పరిపాలన, పారదర్శకతలలో ప్రజల మన్ననలను జాతీయ స్థాయిలో అందుకుంటోంది... ఇంతటి ఘనత వెనక మహావిశాఖ కమీషనర్ "సిఎం సాయికాంత్ వర్మ" చేపడుతున్న వినూత్న సంస్కరణలు, మార్పులు, చేర్పులు కీలక భూమిక పోషిస్తున్నాయి...

11లో

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి రాక





విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో మూడు రోజులు పర్యటించడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహార్ రెడ్డి మంగళవారం సాయంత్రం నగరా నికి చేరుకున్నారు. సాయంత్రం 3.45 గంటలకు విశాఖ విమానా శ్రయానికి చేరుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వ నాధన్, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్‌లు ప్రధాన కార్యదర్శికి స్వాగతం పలికారు. అనంతరం వారేంతా శారదా పీఠంకు వెళ్లారు.

ఘనంగా ఆంధ్రా మెడికల్ కళాశాల

# సెంటినరీ ఉత్సవాలు : డా.రవిరాజ్



11లో

నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ

## కపట ప్రేమ ఒలకబోసే జగనన్నకు....

ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కడుపు కొట్టొద్దంటూ సుప్రీంకోర్టు చీవాట్లు... -ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు బీఏఎస్ పథకం అమలు చేయాలి : ఎక్స్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



11లో





విజయదశమి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా 86వ వార్డులోని శ్రీ కాశీ అన్నపూర్ణదేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయం నందు పూజా కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బరావు దంపతులు విశాఖపట్నం, ప్రభాతవార్త

# 26న శ్రీకాకుళం జిల్లా నుంచి ఇచ్ఛాపురం

తొలివిడత బస్సుయాత్ర సమీక్ష సమావేశం





11లో

దేవి నవరాత్రి మహోత్సవాల్లో

# సినీ నటుడు సోనూసూద్ హల్‌చల్



11లో

ఇస్కాన్‌లో 50అడుగుల

# రావణ దిష్టి బొమ్మ దహనం





సాగర్ నగర్ ఇస్కాన్‌లో ఘనంగా దసరా వేడుకలు -హోరెత్తిన ఇస్కాన్ టెంపులు ప్రాంగణం : ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్

11లో

## ఆధారాలు లేని కేసులో ఇరికించేప్రయత్నం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు

పాడేరు,అక్టోబర్ 24,ప్రభాతవార్త:



మాజీముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ఆధారాలు లేని కేసులో ఇరికించే ప్రయత్నం వైసిపి ప్రభుత్వం చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆరోపించారు.జైలులో ఉన్న చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని పాడేరు మండలం నడింవీధి గ్రామంలో ఉన్న శ్రీ దుర్గాదేవితల్లి ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేసిన చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు వైసిపి ప్రభుత్వం బనాయిస్తుందని ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పేర్కొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ దుర్గాదేవి మహోత్సవాలు

### నిమజ్జనానికి భారీగా తరలివచ్చిన భక్త జనం



పాడేరు,అక్టోబర్ 24,ప్రభాతవార్త:

పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు సమీపంలో ఉన్న శ్రీదుర్గాదేవి ఆలయం వద్ద శరన్నవరాత్రులు మహోత్స వాల్లో భాగంగా ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి విగ్రహ నిమజ్జనం కార్యక్రమం ఘనంగా మంగళవారంతో ముగిసింది.ఈనెల 15వ తేదీన ఆటో,జీపు యూనియన్ల ఆధ్వర్యంలోదసరా శ్రీ శరన్నవ రాత్రుల మహోత్స వాలు ప్రారంభం అయ్యాయి.ఈ మోత్స వాల్లో ముగుంపు కార్యక్రమంలో భాగంగా ఆలయం వద్ద ప్రతిషించిన శ్రీ దుర్గాదేవి విగ్రహానికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద లారీపై విగ్రహం నిమజ్జనానికి భారీ ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ మందుగుండు సామాగ్రి కాల్చుతూ నేల వేషాలతో దేవీ నృత్యాలతో భారీ ఊరేగింపుని పాడేరు పట్టణంలో నిర్వహించారు.దుర్గాదేవి విగ్రహం నిమజ్జనం ఊరేగింపులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.దుర్గాదేవి విగ్రహన్ని హుకుంపేట బ్రిడ్జిలో నిర్వాహకులు నిమజ్జనం చేసారు.దీంతో పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు దసరా మహోత్స వాలు ఘపంగా ప్రశాంతంగా ముగిసాయి.నిమజ్జనంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందో బస్తు నిర్వహించారు.

## పాడేరులో ఘనంగా దసరా వేడుకలు

### అమ్మవారి ఆలయంలో కిటకిటలాడిన భక్తులు

### దుర్గాదేవి ఆలయం వద్ద వాహనాలకు పూజలతో రద్దీ

పాడేరు,అక్టోబర్ 24,ప్రభాతవార్త:



అల్లూరిసీతా రామ రాజు పాడేరు జిల్లా కేంద్రంలో దసరా వేడుకలు ఘనంగా మంగళ వారం నిర్వహిం చుకున్నారు. దసరా పండుగ సంద ర్భంగా జీపులను, వ్యాన్లను, కార్ల ను, ద్వీచక్రవాహనాలను, ఆయు ధాలకు,యంత్ర సరికరాలకు సంబందిత యజమానులు శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే కొంత మంది వారివారి వాహనాలు వద్ద జంతువులను దుర్గమ్మ తల్లికి చూపించి మ్రొక్కులను తీర్చుకున్నారు.అలాగే వారి వారి వాహనాలను పూలదండలతో అలకంరించి పసుపు కుంకుమ పెట్టి ప్రత్యేకంగా అలకంరించి పట్టణంలో కుటుంబ సమేతంగా తిరుగూ దసరా వేడుకలు ఘనంగా నిర్వమించు కున్నారు.జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ దుర్గాదేవి ఆలయం వద్దకు వాహనాలను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీంతో దుర్గాదేవి ఆలయం ప్రాంగణం అంతా వాహనాలతో నిండిపోయింది.దసరా పండుగ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుంచే ఆలయం వద్ద బారులు తీరారు.అలాగే ఆలయం వద్ద వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయకమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఆలయ కమిటీ ప్రసాదాన్నిపంపిణీ చేసింది.దసరా సందర్భంగా పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయంలో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు పర్యవేక్షించారు.భక్తులకు ప్రసాద కమిటీ సభ్యులు ఉప్పల వెంకటరత్నం,బాలన్న మాస్టార్,బాబురావు,తదితరులు పంపిణీ చేసారు.

## వాల్మీకుల మీద తప్పుడు ప్రచారం తగదు

### మండల వాల్మీకి సంఘ నేత వాసా సత్యనారాయణ

రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్లో గల వాల్మీకులపై గిరిజన ఉద్యోగుల సాంస్కృతిక సంఘ నాయకులు కె.శ్రీనివాస్ నకిలీలు, బోగస్ అంటూ చేస్తున్న తప్పుడు ఆరోపణలు తగదని రాజవొమ్మంగి మండల వాల్మీకి సంఘనేత వాసా సత్యనారాయణ పత్రికా ప్రకటనలో మంగళవారం వెల్లడించారు. తప్పుడు ప్రచారం చేస్తూ వాల్మీకుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతినే విధంగా శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎల్టిఆర్పి జడ్జిమెంట్లు, రాష్ట్రస్థాయి కులధ్రువీకరణ కమిటీ విచారణ చేసి ధ్రువీకరించి ఇచ్చిన కొన్ని ఇంటిపేర్లకు చెందినవారు వాల్మీకులు కారని అనడం సరైన పద్ధతి కాదన్నారు. వాల్మీకులకు మాత్రమే జనన, మరణాలను పరిశీలిస్తున్నారని, మిగతా అన్ని గిరిజన జాతులను కూడా జనన, మరణ పరిశీలన చేయాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల్లో కొంతమంది నాయకులకు లబ్ధి చేయడం కోసం మాత్రమే వాల్మీకులపై బురద జల్లే కార్యక్రమం కె.శ్రీనివాస్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. వాల్మీకులమంతా న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని సత్యనారాయణ ప్రకటనలో వివరించారు.


వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్వర్క్ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974


## రైతాంగం నష్టపోయారని కరువు జిల్లాగా ప్రకటించాలి

### -టీడీపీ అనకాపల్లి అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో తీవ్ర వర్షాభావ సరిస్థితి ఏర్పడడం వల్ల రైతాంగం పూర్తిగా నష్టపోయారని కరువు జిల్లాగా ప్రకటించాలని వైసీపీ ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్రావు డిమాండ్ చేశారు. జిల్లాలో వరి సాధారణ సాగు విస్తీరణ 1, 36, 460ఎకరాలకు గాను 1 లక్ష 06వేలు ఎకరాల్లో పంట నమోదయిందని సెప్టెంబర్ 30నాటికి పంట సాగు నమోదు చేసిన 78శాతానికి మించి సాగలేదని పాయకరావు పేట నక్కపల్లి రాంబిల్లి మండలాల్లో సాధారణ విస్తీర్ణంలో సాగు సగం కూడా పంట నమోదు కాలేదని తెలిపారు. వర్షాలు లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయి. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు 694.6 మిల్లీమీటర్ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 609.5 మిల్లీ మీటర్ల కురిసిందని చాలా చోట్ల వర్షపాతం లోగు ఉందని అన్నారు. పరవాడ అనకాపల్లి, మాకవరపాలెం మునగపాక అచ్చుతాపురం యలమంచిలి నక్కపల్లి పాయకరావుపేట ఎస్ రాయవరం రాంబిల్లి మండలాలో వర్షపాతం లోటు ఉందని అన్నారు. సాగైన పంటలో పెట్టుబడులకు కూడా పంట దిగుబడులు వచ్చే అవకాశం లేదని కరువును పరిగణలోకి తీసికొని స్వల్ప కాలిక పంటలకు విత్తనాలను రైతుకు ఉచితంగా సరఫరా చేయాలని జలాశయాల నిర్వహణ సరిగా లేకపోవడం తాండవ కోణం, రైవాడ, పెద్దేరు, జలాశయాలు కింద 75,414 ఎకరాల ఆయుకటుటుకు 57,037 ఎకరాల్లో మాత్రమే వరి పంట సాగైందని వర్షాభావంతో నక్కపల్లి మండలంలో వర్షాభావ పరిస్థితిలు ఉన్నప్పటికి అధికారులు అడిగి తెలుసుకుని వ్యవసాయ అధికారులతో సమీక్ష ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవడానికి వీరు మనసు ఒప్పకోలేదని పేరుకే రైతు పక్షపాత ప్రభుత్వం అని ప్రకటనలకే పరిమితమయ్యారు. తప్ప క్షేత్రస్థాయిలో పర్యటలను చేసి రైతులను ఆదుకోవడానికి బదులుగా టీడీపీ చంద్రబాబునాయుడు ని విమర్శించడానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం వర్షాభావం సాగు దిగుడడులను దృష్టిలో పెట్టుకొని పంట రుణాలను రద్దు చేయాలని జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ వాణిజ్య విభాగ అధ్యక్షులు నడిపెల్లి గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడి నాగేశ్వరరావు బొడ్డేడ మురళి మళ్ళ గణేష్ పొలిమేర నాయుడు కోరుకొండ రమేష్ కోటేశ్వరరావు, కేతా శ్రీనివాసరావు బండి అప్పలకొండ కరణం శ్రీనివాసరావు, బుద్ధ భువనేశ్వరరావు విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ వైజాగ్ ప్రాపర్టీ ఎక్స్పో బ్రోచర్ ఆవిష్కరణ




విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

క్రెడాయ్ విశాఖ చాప్టర్ 9వ ప్రాపర్టీ ఎక్స్ పో బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో చాప్టర్ చైర్మన్ కె ఎస్ ఆర్ కె రాజు ప్రెసిడెంట్ వి. ధర్మేందర్ , కార్యదర్శి వి శ్రీను పాల్గొని మాట్లాడుతూ ఎక్స్ పో ఉద్దేశం వాటాదారులందరినీ ఒకే పై కప్పు క్రిందకు తీసుకురావడం , సంభావ్యకస్టమర్ తన కలల ఇంటిని సొంతం చేసుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుత ఎక్స్ పో డిసెంబర్ 23, 24, 25తేదీలలో ఐకానిక్ గాదిరాజు ప్యాలస్ అండ కన్వెన్షన్ సెంటర్ బీచ్రోడ్డులో జరుగనుంది ఇది అధ్యాయం యొక్క 9వ ఎడిషన్ దాదాపు 80మంది ప్రసిద్ధ బిల్డర్లు తమ ప్రాజెక్టులను ప్రదర్శింస్తారు. అనేక సంఖ్యలో ప్లాట్లు పాట్లు, విల్లాలు లగ్జరీ ఇళ్ళు, గేటెడ్ కమ్యూనిటీ భవనాలు నివాస వాణిజ్య యూనిట్లు ప్రదర్శనపలో ఉంటాయి కస్టమర్లు తన ఇల్లు లేదా తన బడ్జెట్ కు సరిపోయే ఏదైన ఇతర ఆస్తిని ఎంచుకోవచ్చు అన్నారు. అనకాపల్లి, విజయనగరం పొరుగు పట్టణాలకు చెందిన ప్రాజెక్టులను ప్రదర్శిస్తారు. సీనియర్ సిటిజన్ల అవసరాలు అతిధ్యం , ఇతర అవసరాలను తీర్చడానికి టైలర్ మెడ్ యూనిటుల ప్రదర్శనలో ఉంటాయి ప్రెసిడెంట్ ధరే ్మందర్ మాట్లాడుతూ కస్టమర్లు నిర్మాణం కోసం ఉపయోగించే ఉత్పత్తి మెటీరియల్ నాణ్యతను దృవీకరించవచ్చని తెలిపారు.ఖర్చులు పెరిగినా ఇసుక సిమెంటు లభ్యతకు ఇబ్బంది లేదని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.ఎక్స్ పో కర్టెన్ రైజర్ ఫంక్షన్ నవంబర్ 6తేదీన ఫెయిర్ఫీల్డ్ బై మారియట్ హుటల్లో నిర్వహించబడుతుందని తెలిపారు.కార్యదర్శి వి.శ్రీను మాట్లాడుతూ 77స్టాల్స్లో 100కు పైగా వివిధ ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని వినియోగదారులు వాటి నుంచి ఎంచుకోవచ్చని తెలిపారు. ఇది ఒక సువర్ణావకాశమని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఐ అశోక్కుమార్, సిహెచ్ గోవిందరాజు, సంయుక్త కార్యదర్శులు కె శ్రీనివాస్ పి నరసింహారావు జి కార్తిక్ కమిటీ సభ్యులు ఎం కృష్ణమోహన్ పవన్సంక ఇతర సివైడబ్ల్యు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు

### -29న మహాన్నదాన కార్యక్రమం



జగదాంబ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అథారిటీ ట్రాఫిక్ కార్గో హ్యాండ్లింగ్ డివిజన్ ఆధ్వర్యంలో సిహెచ్డి కార్మికులు, ఉద్యోగులు శ్రీదుర్గాదేవి నవరాత్రి మహోత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం 29వ తేదీన మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

## సురక్షిత ఎన్సీడీల కోసం పబ్లిక్ ఇష్యూల ప్రాస్పెక్టస్ దాఖలు

జగదాంబ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పబ్లిక్ ఇష్యూలకోసం ఈనెల 11,2023న ప్రాస్పెక్టస్ను దాఖలు చేసినట్టు ఇన్క్రెడ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ హోల్టైమ్ డైరెక్టర్, ఛీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భూపేందర్సింగ్ తెలిపారు. నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్కటి వెయ్యిరూపాయలు ముఖ విలువకలిగిన లిస్టెడ్, రీడీమ్ చేయదగిన,కన్వర్టబుల్ కాని డిబెంచర్లు ఉన్నాయన్నారు. ఇష్యూ బుధవారం ఈనెల 25న తెరవడుతుందన్నారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్కు అనుగుణంగా కంపెనీ డైరెక్టర్లబోర్డు లేదా ఫైనాన్స్ కమిటీ నిర్ణయించిన విధంగా ముందస్తుగా మూసివేయడం లేదా పొడిగింపు ఎంపికతో నవంబర్ 7,2023 మంగళవారంతో ముగిసింది.రూ.300 కోట్లవరకు సురక్షిత ఎన్సీడీల కోసం ఈ ఇష్యూ అన్నారు.క్రిసిల్ రేటింగ్స్ లిమిటెడ్ ద్వారా ఎన్సీడీలు క్రిసిల్ఏలే ప్లస్రేటింగ్ రేట్ చేయబడ్డాయన్నారు. ఎన్సిడీల ఇష్యూ రూ.150 కోట్ల వరకు ఓవర్ సబ్స్క్రిప్షన్ని నిలుపుకునే ఎంపికతో కలిపి రూ.300 కోట్ల వరకు ఉంటుందన్నారు. జూన్ 2023తో ముగిసిన డు నెలల కాలానికి, కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం రూ.266,94 కోట్లు, ఈ కాలానికి పన్నుకు ముందు లాభం రూ.83కోట్లని ఛీఫ్ ఎగిక్యూటవ్ డైరెక్టర్ భూపేందర్సింగ్ తెలిపారు.

## గ్రామ గ్రామాన విజయదశమి కుంకుమ పూజలు



రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో విజయదశమి పూజలను భక్తులు చేస్తున్నారు. గడుఓకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామంలో గల మధుకేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను గిరిజనులు చేసుకోవడం జరిగింది. గిరిజన పూజారి పడాల కాటం రాజు భక్తులుతో పూజలను చేయించారు. ఈకార్యక్రమంలో గడుఓకుర్తి పంచాయతీ మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు, బూసరి వెంకటరమణ, చలుమర్తి వీరవెంకటరమణ, పీరు నాగేశ్వరరావు, సదేలా వెంకటేశ్వర్లు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. మారేడుబాక గ్రామంలో మహిళలు విజయదశమి సందర్భంగా బోనాలకు పూజలను చేసి తదుపరి సాంప్రదాయ దుస్తులతో గంగాలమ్మతల్లి ఆలయం నుండి ఊరేగింపు ప్రారంబించారు. తిరిగి మరలా అమ్మవారి ఆలయానికి చేరుకుని బోనాలకు పూజలను చేసారు.గ్రామమంతా ఆరోగ్యంగా ఉండాలని, పుష్కలంగా పంటలు పండాలని అమ్మవారిని కోరుకున్నారు.

## కింద్ర రోప్వే వద్ద శ్రమదానంతో పనులు చేసుకున్న ప్రజలు



రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్ర..కింద్ర కాలనీ గ్రామానికి వెళ్ళేందుకు మడేరు వాగుపై రోప్వే వంతెనను నిర్మించారు. ఈవంతెనకు ఇరుప్రక్కల సిమ్మెంటు రోడ్డు గోతులు పడటంతో కింద్రకాలనీకి చెందినవారు, యూత్ సభ్యులు ఐక్యంగా మంగళవారం శ్రమదానంతో గండ్లును పూడ్చి సమస్యను పరిష్కరించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఇరటా రాజబాబు, గాదె రమణ, బిడిజన నూకరాజు మాష్టారు, ఈరే సత్తిబాబు, గంపా నాగరాజు, నువ్వా యర్రయ్యదొర, నువ్వా దేవుడు, పాల్గొన్నారు.

## అగ్నిబాధితకుటుంబానికి సిఆర్టీ బాలయ్య సాయం

కొయ్యూరు, అక్టోబర్24, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడపంచాయితీ, పిడతమామిడిగ్రామంలో ఈనెల22న జరిగిన ఒకఅగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన సుర్లబాలకృష్ణకు చెందిన పూరిల్లు దగ్ధమై, ఆ కుటుంబం కట్టుబట్టలతో మిగిలిన విషయం తెలిసిందే, దీనితో విషయం తెలుసుకున్న రామన్నపాలెం గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలకు చెందిన సిఆర్టీ బాలయ్య స్పందించి, సోమవారం పిడతమామిడి గ్రామానికివెళ్లి బాధితకుటుంబాన్ని ఓదార్చారు.తనవంతుగా బాధితకుటుంబానికి దుస్తులు వితరణగా అందించి తనలోని మానవతాదృక్పథాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదలసత్యవతి, ఆమెభర్త మాదలచిన్నారావు,గ్రామపెద్దలు సుర్లగణపతి, సుర్లసింహాద్రి, గ్రామవాలంటీర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## 26న గొడ్డేటిదేముడు ఎనిమిదో వర్ధంతి

### వెలగలపాలెంలో స్వాతంత్ర్యసమరయోధుల విగ్రహావిష్కరణ

కొయ్యూరు, అక్టోబర్24, ప్రభాతవార్త



ఈనెల26 దివంగత మాజీఎమ్మెల్యే కా.గొడ్డేటిదేముడు ఎనిమిదోవర్ధంతి సంధర్భంగా ఆయన స్వగ్రామమైన వెలగలపాలెంలో కా.గొడ్డేటిదేముడు మెమోరియల్పార్కు వద్ద స్వాతంత్ర్య సమరయోధులు గాంగంటందొర, గాంమల్లుదొర, మర్రికామయ్య తదితరుల విగ్రహావిష్కరణ చేయనున్నట్టు గొడ్డేటిదేముడు కుమార్తె అరకుఎంపి గొడ్డేటిమాధవి ఒకప్రకటనలో తెలిపారు. అలాగే ఈ సంధర్భంగా సంస్మరణసభ నిర్వహించనున్నట్టు ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి అన్నివర్గాలప్రజలు, కా.దేముడు అభిమానులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

దేముడు వర్ధంతిని విజయవంతం చేయాలి

– సిపిఐ మండలకార్యదర్శి ఇరువాడ

ఈనెల26న సిపిఐనేత, చింతపల్లిమాజీఎమ్మెల్యే దివంగత గొడ్డేటిదేముడు 8వ వర్ధంతిని ఆయన స్వగ్రామమైన మండలంలోని వెలగలపాలెం గ్రామంలో నిర్వహించనున్నట్టు సిపిఐ మండలకార్యదర్శి ఇరువాడదేముడు మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి మండలంలోని సిపిఐ నేతలు, కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరై, విజయవంతంచేయాలని ఇరువాడదేముడు కోరారు.

## ముగ్గురు పేకాటరాయుళ్లు అరెస్టు



కొయ్యూరు, అక్టోబర్24, ప్రభాతవార్త

ముందస్తు సమాచారంమేరకు పేకాటశిబిరంపై దాడు లుచేసిన పోలీసులు ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్టుచేసిన సంఘటనిది. కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్కుమార్ తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని భీమవరంశివారులో మంగళవారం పోలీసులు దాడినిర్వహించగా, ఈ దాడిలో గొలుగొండమండలం, కృష్ణదేవిపేట గ్రామానికిచెందిన దిగుమూర్తిప్రసాద్, పాతకేడిపేటకు చెందిన బొబ్బది వర్మ, పరవాడమండలం, లంకెలపాలెం గ్రామానికిచెందిన పొంతపల్లి బాలరాజు అనే ముగ్గురువ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినట్టు తెలిపారు. ఈమేరకు నిందితులను అదుపులోనికి తీసుకుని వారివద్దనుండి రూ.12360లు నగదును స్వాధీనంచేసుకున్నట్టు ఎస్ఐలు రాజారావు,లోకేష్కుమార్ వివరించారు. ఈ సంధర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ–జూదాలు తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రమాదం బాధాకరం..రూ.5లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి!

### 'అగ్ని'బాధితులకు సాయమందించిన ఎంవివిప్రసాద్,అనిశెట్టిచిరంజీవి

కొయ్యూరు, అక్టోబర్24, ప్రభాతవార్త



అగ్నిప్రమాదం సంభవించి సర్వంకోల్పోవడం ఎంతోబాధాకర విషయమని, బాధితకుటుంబాన్ని ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చిఆదుకోవాలని జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపినేత అనిశెట్టి చిరంజీవి అభిప్రాయపడ్డారు. ఈనెల22న మండలంలోని మర్రివాడపంచాయితీ పిడతమామిడి గ్రామంలో జరిగిన ఒక అగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన సుర్లబాలకృష్ణకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమై అందులోని సామాగ్రి, వివిధ విద్యాభ్యాస దృవపట్టాదారుపాసుపుస్తకాలు తదితరాలు కాలిబూడిదై, సుర్లబాలకృష్ణ కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలిని విషాధకరవిషయం తెలిసిందే. దీనితో సోమవారం బాధితకుటుంబాన్ని పరామర్శించిన జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపినేత అనిశెట్టిచిరంజీవి, మేడిబోయినచిన్నా, వాసంరాము, బషీర్ఖాన్, మాకాడబూర్గులయ్య, ఉపాధ్యాయుడు మిరియాలరాజుబాబు తదితరులు బాధితకుటుంబాన్ని ఓదార్చారు. ప్రమాదంలో కాలిపోయిన సర్టిఫికెట్లు వచ్చేలా తనవంతు కృషిచేస్తానని ఎంవివిప్రసాద్ హామీఇచ్చారు. ఆ కుటుంబానికి ధైర్యం నింపిన నేతలు వంటసామాగ్రి, బియ్యం, దుప్పట్లు, చీరలు,బట్టలు అందించి తమ ఉధారతను చాటుకున్నారు.

## ఆపదలో ముందుంటా..సాయమందించి తృప్తిపొందుతా!

### అగ్నిబాధితకుటుంబాన్ని ఆదుకున్న దుమంతిసత్యనారాయణ

కొయ్యూరు, అక్టోబర్24, ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముం దుండి, తనకు చేతనైనసాయమందించి తద్వారా తాను తృప్తిపొందుతానని మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన తహశీల్దార్ కార్యాలయ సీనియర్అసిస్టెంటు దుమంతి సత్యనారాయణ అన్నారు. ఈనెల22న మండలంలోని మర్రివాడపంచాయితీ పిడతమామిడి గ్రామంలో జరిగిన ఒక అగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన సుర్లబాలకృష్ణకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమై అందులోని సామాగ్రి, వివిధ విద్యా భ్యాస దృవపట్టాదారు పాసుపుస్తకాలు తదితరాలు కాలిబూడిదై, సుర్లబాలకృష్ణ కుటుంబీకులు కట్టుబట్ట లతో మిగిలిని విషాధకర విషయం తెలిసింది. విషయం తెలుసుకున్న దుమంతిసత్యనారాయణ సోమవా రం పిడతమామిడిగ్రామం వెళ్లి బాధితకుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి ఐదుగురికి బట్టలు, రగ్గులు, జంబుకానాలు, 25కిలోలబియ్యం అందించి తనవంతు ఆదుకునే ప్రయత్నంచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదలసత్యవతి, ఆమెభర్త మాదలచిన్నారావు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్డంగి పోలీస్స్టేషన్లో ఆయుదపూజా



రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్స్టేషన్లో మంగళవారం విజయదశమి సందర్భంగా ఆయుధపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్డంగి అడిసినల్ ఎస్.ఐ యం.యస్.యన్.రాజుతో వేదపండితులు ఈమని లక్ష్మీనరసింహమూర్తి ఆచమనం, మండపరాధన, కలశపూజ, గణపతిపూజ, ఆయుదపూజలను చేయించారు. విజయదశమి రోజున ఎవరికివారు పనిచేస్తున్న రంగాల్లో వస్తువులు, సామాగ్రిని పూజలను చేయడం వలన ఏడాదంతా విజయం చేకూరుతుందని లక్ష్మీనరసింహమూర్తి వివరించారు. ఈకార్యక్రమంలో అడిసినల్ ఎస్.ఐ.యం.యస్.యన్ రాజు, కానిస్టేబుల్లు గంగాధర్, శివరామకృష్ణ, ప్రసాద్రెడ్డి, లీలాకృష్ణ, హోంగార్డులు చిన్నారావు, లావణ్యలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో 200 ఆలయాలకు పూజాసామాగ్రి పంపిణీ

### గింజర్తి గ్రామంలో ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ

రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, పాడేరు డివిజన్ల పరిధిలో 200 ఆలయాల్లో నిత్యపూజలకు అవసరమయ్యే పూజాసామాగ్రిని విశాఖపట్టణ ధాన ధర్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతీ నెలా ఇస్తున్నామని సేవా ప్రతినిధి డి.వి.డి ప్రసాద్ అన్నారు. మంగళవారం విజయదశమి సందర్భంగా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ గింజర్తి గ్రామంలో ట్రస్టు ద్వారా ఇచ్చిన ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమం సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి అధ్యక్షతన ఘనంగా జరిగింది. గింజర్తి గ్రామస్థులు అందరూ సామూహికంగా విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డి.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరిజిల్లాలో చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరుల్లో గల ఆలయాలకు మైక్సెట్లను ట్రస్టు ద్వారా ఇచ్చామని అన్నారు. ఏగ్రామంలో నైనా రాతి విగ్రహాలకు పెట్టుకునే ఉద్ధేశ్యముంటే ఉచితంగా విగ్రహాలను ఇస్తామన్నారు. గ్రామదేవతల దేవాల యాలను బాగు చేసుకుందాం...మన సంస్కృతిని ధర్మాన్ని కాపాడు కుందాం అనే లక్ష్యంతో ట్రస్టు పనిచేస్తుందన్నారు. అభివృద్ధికి నోచుకోని ఆలయా లకు తోడ్పాటును అందించమే ట్రస్టు ఉద్ధేశ్యమన్నారు. ఈకార్యక్ర మంలో ట్రస్టు అల్లూరి జిల్లా సెక్రటరీ కుప్పా నాగేశ్వరరావు, బి.రామారావు '(కిర్రాబు), ముర్ల చిన్నబ్బాయి (బోయిపాడు), చోడి శ్రీనివాస్ (లాగరాయి), చోడి శివకృష్ణ (దోనెలపాలెం), బారీ ఎత్తున భక్తులు, గింజర్తి గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో భాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం



జగదాంబ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

నగరంలోని 30వ వార్డు అంగటి దిబ్బ ప్రాంతంలో గిడుతూరి ఆదిలక్ష్మి అనారోగ్యంతో గత కొంతకా లంగా భాధపడుతున్నారన్న విషయాన్ని తెల్సు కున్న విశాఖ జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ మానవతా దృక్పధంతో ఆమెకు నెలకు సరిపడా కిరాణా సరుకులు ఇచ్చి సహాయసహకారాలు అందించి ఎటువం టి అవసరం ఉన్నాతన వంతుసహాయం చేస్తానని హామి ఇచ్చారు. అంగటి దిబ్బ ప్రాంతంలో యూత్ అంతా కూడా మన్యాల శ్రీనివాస్‌ను అభినందించి ఆయన పేదలకు చేస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని కొనియాడారు.ఆయనకు అమ్మవారి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## నేడు,రేపు శ్రీమద్భగవద్గీతా సారంపై ప్రవచనం

### -ప్రముఖ వక్త ఆచార్యవేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి

జగదాంబ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

శ్రీమద్భగవద్గీతా సారంపై ప్రవచన కార్యక్రమాన్ని ద్వారకానగర్ కంచికామకోటి శంకరమఠం, శ్రీగీతా ప్రచార సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25,26 తేదీల్లో సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు ద్వారకా నగర్‌లో గల శంకరమఠం ప్రాంగణంలో ఆచార్య సార్వభౌమ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ మద్దులపల్లిదత్తాత్రేయ శాస్త్రిచే శ్రీమద్‌భగవద్గీతా సారంపై ప్రవచనం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భక్తమహాశయులు భాగవతోత్తములు అందరూ పాల్గొని పై కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని శ్రీగీతా ప్రచార సమితి అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మిజోరాం గవర్నర్‌కు పిఆర్‌ఎస్‌ఐ ఆహ్వానం



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రైవేటు ప్రజా సంబందాలు అధికా రులు సభ్యు లు గా గల భారత ప్రజా సంబంధా లసంఘం (పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా) ఈ ఏడాది నవం బర్ 25నుంచి 27వ తేదీ వరకుదేశ రాజధాని న్యూఢి ల్లీలో నిర్వహించనున్న అంతర్జాతీయ పిఆర్ ఫెస్టివల్ కు ముఖ్య అతిధిగా హాజరుకావలసిందిగా మిజోరాం గవర్నర్ డాక్టర్ కె హరిబాబును ఆహ్వానించింది ఈమేరకు విశాఖ కు వచ్చిన మిజోరాం గవర్నర్ ను పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన క్యాదర్శి డాక్టర్ పి ఎల్ కె మూర్తి దక్షిణ భారత ఉపాధ్యక్షుడు యు ఎస్ శర్మ, పిఆర్‌ఎస్ పిఆర్‌ఎస్‌ఐ విశాఖ శాఖ ఉపాధ్యక్షుడు స్టీల్ ప్లాంట్ కార్పొరేట్‌కమ్యూనికేషన్ విభాగం అధిపతి శర్మ, కోశాధికారి గీతం ప్రజా సంబంధాల అధికారి ఎన్ వి నరసింహం కార్యవర్గం సభ్యులు ఏయూ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి జి-20 ప్రధాన అంశంగా నిర్వహిం స్తున్న సమావేశాలకు జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు హాజరవుతున్నారని వివరించారు. ఈసందర్భంగా అంతర్జాతీయ సమావేశాల ప్రత్యేక పోస్టర్ ను మిజోరాం గవర్నర్ ఆవిష్కరించారు. విశాఖలో ప్రభుత్వం రంగ సంస్థలతో తనకు గల అనుబంధాన్ని ప్రజా సంబందాల అధికారుల సహకారాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. పిఆర్‌ఎస్‌ఐ నిర్వహిస్తున్న అంతర్జాతీయ పిఆర్ ఫెస్టివల్ 2023 విజయవంతం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించిన మన్యాలశ్రీనివాస్

జగదాంబ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



30వ వార్డు అంగటిదిబ్బ ప్రాంతంలో శ్రీలక్ష్మి యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో శ్రీదుర్గాదేవి నవరాత్రి మహోత్సవంలో ముఖ్య అతిధిగా విశాఖ జిల్లా బిసి విభాగం అధ్యక్షులు మన్యాలశ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయనకు శ్రీలక్ష్మియూత్ బాయ్స్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్‌కు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ప్రతి ఏడాది మా పండుగకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్న మన్యాలశ్రీనివాస్‌కు అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.



ప్రముఖ పర్యాటక కేంద్రం పాడేరు మండలం వంజంగి కొండపై పర్యాటకుల సందడి దృశ్యం..పర్యాటకుల కేరింతలు, నృత్యాలతో ఎంజాయ్ చేసిన పర్యాటకులు మంగళవారం తెల్లవారుజామున వంజంగి కొండపైకి పర్యాటకులు చేరుకుని మంచు మేఘాల్లోనుంచి సూర్యుడు ఉదయించే దృశ్యాలు పర్యాటకులను తన్మయం చెందుతున్నారు. (పాడేరు, ప్రభాతవార్త)

## జగనాసుర దహనం అనే కార్యక్రమం

### జగన్‌రెడ్డి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారు -అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీష్

విశాఖపట్నం అక్టోబర్ 24, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా మనము చేద్దాం జగనాసుర దహనం అనే కార్యక్రమానికి పిలుపునివ్వడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈకార్యక్రమం చేశారని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పిరికిపంద చర్యలకు పాల్పడ్డారని పార్టీ నాయకులను నన్ను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని తెలుగుదేశం పార్టీ అను మానీ ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి కి నిద్ర పట్టడం లేదని ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజా దరణను చూసి ఓర్వలేక పోలీసులతో ఇటువంటి నీచమైన చర్యలకు పాల్పడుతున్నారని దమ్ముధైర్యం ఉంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం రా అని నాగజగదీష్ సవాల్ విసిరారు. మంగళవారం సాయంత్రం మా స్వగృహంలో నోటీసి ఇచ్చి అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.


వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టపరచాలని యోచిస్తున్నాం. పాఠకులకు మరింత తాజా వార్తలు అందించేందుకు అనకాపల్లి జిల్లాలో మునగపాక, అచ్యుతాపురం, అనకాపల్లి టౌన్, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చెయ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ల లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-10-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్‌ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## పశు విజ్ఞాన బడి కార్యక్రమం



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మాడుగుల కర్రి వారి పాకల వద్ద మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. శీతాకాలంలో పశువుల సంరక్షణ, దూడపెయ్యలలో మరణాలు నివారణ, 75శాతం సబ్సిడీపై కాకి జొన్న, అలసంద గడ్డి విత్తనాల లభ్యత, రూ.500కి లింగ నిర్ధారిత వీర్యం, వైఎస్ ఆర్ సంచార పశు ఆరోగ్య సేవల గురించి పాడి రైతులందరికీ అవగాహన కల్పించారు. పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962కి ఫోన్ చేసిన వెంటనే పశువుల అంబులెన్స్ పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్య సేవలు అందించే సౌకర్యాన్ని పాడి రైతులందరు వినియోగించుకోవాలని కోరారు. 15 గర్భ కోశ వ్యాధులకు చికిత్స, 18 దూడ పెయ్యలకు నట్టల నివారణ మందులు, పాడి రైతులకు పశు గ్రాస విత్తనాలు పంపిణి చేశారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య, 1962 పశు వైద్యాధికారి డా.శైలేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తులసి పూజ

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



శ్రీ షిరిడి సాయిబాబా మహా సమాధి అయిన రోజు పురస్కరించుకొని మంగళవారం మాడుగుల సాయి బాబా మందిరంలో తులసి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భూలోకమాంబ గుడి ఆవరణలో ఉత్సవ రాట



యలమంచిలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

భూలోకమాంబ పంచరాత్రుల మహోత్సవాలు సందర్భంగా యలమంచిలి పట్టణంలో భూలోకమాంబ గుడి ఆవరణలో ఉత్సవ రాటను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రామాకుమారి వేశారు. దీపావళి నుండి నాగల చవితి వరకు భూలోకమాంబ పంచ రాత్రి మహోత్సవాలు ప్రత్యేక ఎంతో కన్నుల పండుగ భారీ విద్యుత్ దీపాలంకారాలతో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే మంగళవారం భూలోకమాంబ గుడి ఆవరణలో ఉత్సవరాటను వేశారు. ఈ కార్యక్రమంలో మల్ల కొండబాబు ఉత్సవ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పండుగ రోజు తీవ్ర విషాదం



యలమంచిలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో వైఎస్‌ఆర్ కాలనీ సచివాలయం దగ్గరలో మంగళవారం ఉదయం ట్రాక్టర్ పైనుంచి కింద పడి బాలుడు చెందిన సంఘటన చోటుచేసుకుంది టౌన్ ఎస్సై పాపినాయుడు తెలిపిన వివరాలు ప్రకారం యలమంచిలి పట్టణంలోని ఏఎస్‌ఆర్ కాలనీలో ట్రాక్టర్ ప్రయాణిస్తున్న బుల్లి అప్పారావు(7) ఒక్కసారిగా ట్రాక్టర్ పైనుంచి కింద పడటంతో డా.చక్రాలు అప్పారావు తల మీదుగా వెళ్లడంతో సంఘటన స్థలంలోని మృతి చెందినట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ పాపినాడు తెలియజేశారు.

## వాకర్స్‌కోసం బెంచీల ఏర్పాటు



యలమంచిలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆంజనేయస్వామి గుడి వెనుక సన్యాసమ్మ చెరువును మార్నింగ్ ట్రాక్ కొన్ని నెలల క్రితం అభివృద్ధి చేశారు. పక్కనే వ్యాయామం కోసం కొన్ని సమకూర్చారు. దీనిలో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం మార్నింగ్ ట్రాక్ పెద్దలు మధ్య వయస్సు వారు వ్యాయామం చేస్తున్నారు. వారు కూర్చోవడానికి వీలుగా స్థానిక ఎంపీపీ బోదెపుగోవింద్ తండ్రి సోమ నాయుడు జ్ఞాపకార్థం భార్య బోదెపు నూకరత్నం సుమారు పది బెంచీలను ట్రాక్ చుట్టూ అక్కడక్కడ ఏర్పాటు చేశారు. దీంతో వ్యాయామం కోసం వచ్చేవారు. అనంతరం కూర్చోడానికి వీలుగా ఉంటుందని ఏర్పాటు చేశారు. దీంతో అక్కడికి వచ్చేవారు బోధపు నూకరత్నంను అభినందించారు.

## వెంకన్న ఆలయంలో జరిగిన శమీ పూజ

నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కలికి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం సాయంత్రం విజయదశమి పర్వదిరాన్ని పురస్కరించుకుని సెమీ పూజ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం ఆలయంలో నిత్య కార్యక్రమంలో యధావిధిగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని పుణ్యకోటి వాహనంపై అధిష్టింపజేసి బంధుర సరస్సు వద్ద గల లంక వారి మండపం వద్దకు తీసుకుని వెళ్లి అక్కడ ఆలయ



అర్చక బృందం ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహ వాచనము నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టుకు ధనుర్బావనములకు విశేష పూజలు నిర్వహించారు. తర్వాత ప్రత్యేక ప్రసాద నివేదనలు, నిరాజనా మంత్రపుష్పములు, తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగము నిర్వహించారు. తరువాత శ్రీ స్వామివారి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయంలో వేంచేపు చేసి నిత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, భాగవతం గోపాలచార్యులు, గ్రామానికి చెందిన నందూరు వెంకట గోపాలచార్యులు, నున్న సుభాష్ దేవస్థానం సిబ్బంది గురవయ్య మహేష్ పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## బాబు త్వరగా రావాలని శిరిడి ఆలయంలో కొప్పిశెట్టి ప్రత్యేక పూజలు

### బాబుతో మేము కరపత్రాలు పంపిణీ



నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు నుంచి విడుదల కావాలని కోరుతూ టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ భార్య హేమలతతో కలిసి సోమవారం షిరిడీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి దొడ్డి దారిన అధికారంలోకి రావాలని ఆశపడుతున్న ప్రస్తుతం ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలగ చేయాలని ఆ శిరిడీ నాధుని కలుగజేయాలని కోరుతూ పూజలు చేశారు. ఒక విజన్ ఉన్న నాయకుడిని ఈ విధంగా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. జైల్లో ఉన్న చంద్రబాబుకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని దేవునికి ప్రార్థించారు. ఈ మేరకు బాబుతో మేము అనే కరపత్రాన్ని షిరిడి నాథుడు ఎదుట చూపించి చంద్రబాబుకు న్యాయం చేయాలని కోరారు.

## ముగిసిన భవానీ దీక్షలు



నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాల దుర్గా భవాని దీక్షలు మంగళవారంతో ముగిశాయి. నక్కపల్లి మండలం లోని అనేక గ్రామాలలో ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు భవాని దీక్షలు స్వీకరించారు. కొందరు మండల దీక్ష, మరి కొందరు అర్థమండల దీక్షలు చేపట్టారు. దీక్షలు ముగియడంతో గత మూడు రోజుల నుంచి మాలాధారణ చేసిన



దీక్షాపరులంతా దీక్ష విరమణలకు విజయవాడ ఇంద్ర కీలాద్రికి బయలుదేరి వెళ్లారు. మిగిలిన వారు మంగళవారం గురుభవానిల ఆధ్వర్యంలో బంధాలను (ఇరుముడులు) ధరించి విజయవాడ దుర్గాదేవి సన్నిధికి వెళ్లారు. శరన్నవరాత్రి దీక్షలు ముగిశాయని, కార్తిక మాసం పౌర్ణమి నుంచి దుర్గాదేవి చండీ దీక్షలు మరల ప్రారంభమవుతాయని దుర్గాభవాని సేవా సొసైటీ సెక్రటరీ, గురు భవానీ దవరసింగి రాంబాబు చెప్పారు.

## ఘనంగా అమ్మవారి ఊరేగింపు...



నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

దుర్గమ్మ వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా మండల కేంద్రమైన నక్కపల్లిలో కొత్తపేట, మండలంలోని వేంపాడు ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు నక్కపల్లి పోరా వీధుల్లో అమ్మవారిని వేలాది మంది భక్తుల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలతో చేయించిన కోలాటం అందరిని ఆకట్టుకుంది. మండలంలోని పలు గ్రామాల్లో దసరా వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాల్లో భక్తులు ఉదయం నుంచి పూజలు



చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న అమ్మవారి ఆలయం వద్ద ప్రధాన పూజారి అల్లాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఉద్దండపురం గ్రామంలో అమ్మ వారి ఆలయం వద్ద వేలాది మందికి అన్నదాన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కరువు పరిస్థితులు ఉన్నా ప్రభుత్వానికి పట్టడం లేదా

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు ఆవేదన



నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

వర్షాభావం లేక ఎండిపోయిన వరి పొలాలను స్థానిక రైతులతో కలిసి నక్కపల్లి మండలంలో వేంపాడు రైతులు వేసి పొలాలు పరిశీలించారు. ఈ సంవత్సరం తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు వలన నక్కపల్లి మండలంలో కరువు కరాల నృత్యం చేస్తుందని, రైతులు వేసిన వరిపంట మొత్తం ఎండిపోతున్నాయని తెలిపారు. వందల ఎకరాలు ఖాళీగా బీడుగా ఉన్నాయని తెలిపారు. ఏ చెరువులో చూసినా, కాలువలో చూసినా చుక్కనీరు కూడా లేకుండా ఎండిపోయిందని పశువుల తాగడానికి కూడా నీళ్ళు లేకుండా ఉన్నదని ఇంతటి దారుణమైన పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని ఆవేదన చెందారు. వేల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వరి పంటలు వేస్తే వర్షాలు లేక కళ్ళెదుటే ఎండిపోతుంటే నష్టపోయిన రైతుల కళ్ళ వెంట రక్తం కారుతుందని అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమన్నారు. ఇంతటి దారుణంగా రైతులు నష్టపోతున్నా స్థానిక ఎమ్మెల్యే కానీ, జిల్లా కలెక్టర్ కానీ స్పందించడంలేదని ఆవేదన చెందారు, రైతులపై ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు పరిస్థితే ఇలా ఉంటే చేయడానికి పనులు లేక వ్యవసాయ కార్మికులు మరింత దయనీయమైన పరిస్థితిలో ఉన్నారని కూలీలను ఆదుకునేందుకు వెంటనే జాతీయ గ్రామీణ ఉపాధి పనులు ప్రారంభించి రైతులను, కూలీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రాము, ఏ.అప్పలరాజు, ఏ.అప్పారావు, ఏ.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ డీసీపీ విశాల్ గున్నీని కలిసిన గురుభవాని

నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నక్కపల్లి –విజయవాడ (డీసీపీ) డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాల్ గున్నీని మంగళవారం రాత్రి ఉపమాక గురుభవానీ దవరసింగి రాంబాబు కలిశారు. ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాల్లో విజయవాడలో ఎటువంటి తోపులాటలు లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారని రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని, ఉపమాక దుర్గాభవాని పీఠానికి సంబంధించిన చిత్రపటాన్ని అందజేసి శేష వస్త్రంతో డిసిపి విశాల్ గున్నీని గురుభవానీ రాంబాబు కుటుంబ సభ్యులు సత్కరించారు.

## ఉపమాక వెంకన్న స్వామిని దర్శించుకున్న విదేశీ మహిళ....



నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఉక్రెయిన్‌లో యుద్ధ వాతావరణం కారణంగా అక్కడ శాంతి నెలకొనాలని కోరుతూ ఉక్రెయిన్ మహిళ ముంబై వచ్చి అద్దె ఇంట్లో ఉంటూ మనదేశంలోని అన్ని ఆలయాలు దర్శస్తూ మంగళవారం ఉపమాక స్వయంభూ వేంకటేశ్వర స్వామి గరుడాద్రిపై వెలసిన స్వామిని దర్శించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## తీవ్ర తుఫాన్‌గా హమూన్... ఏడు రాష్ట్రాలకు అలర్ట్

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

హమూన్ తీవ్ర తుఫానుగా మారిందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఒడిశా, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌కు దగ్గరగా ఉందని స్పష్టంగా చేసింది. తుఫాను ప్రస్తుతం ఒడిశాలోని పారాదీప్‌కు 290 కి.మీ., పశ్చిమ బెంగాల్‌కు 270 కి.మీ బంగ్లాదేశ్‌లోని ఖేపుపరాకు నైరుతి దిశలో 230 కి.మీ దూరంలో ఉందని వెల్లడించింది. బుధవారం సాయంత్రం ఖేపుపరా, చిట్టగాంగ్ మధ్య బంగ్లాదేశ్ తీరానికి చేరడాని కంటే ముందే హమూన్ బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అక్టోబర్ 25 నాటికి మళ్లీ దుఫానుగా మారుతుంది. గాలి వేగం గంటకు 65 నుంచి 75 కి.మీ వరకు ఉంటుందని ఐఎండి తన తాజా నివేదికలో తెలిపింది. దాదాపు ఏడు రాష్ట్రాల్లో వర్షపాతం హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది. అక్టోబర్ 25 వరకు బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని మత్స్యకారులను కూడా కోరింది. ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, మిజోరాం, అసోం, మేఘాలయ రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది.

## శ్రీ జగన్నాథస్వామి ఆలయంలో మూడోవరోజు ధర్మప్రచార వారోత్సవాలు

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

విశాఖ టౌన్ కొత్తరోడ్డు లో ఉన్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము దేవదాయ ధర్మదాయ శాఖ నిర్వహిస్తున్న ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం సాయంత్రం మనోరంజని మ్యూజిక్ స్కూల్ విశాఖ గుడిమెట్ల శారద వారి శిష్య బృందంచే అన్నమాచార్య సంకీర్తనలు శ్రోతలను ఎంతగానో అలరించాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి , ధర్మకర్తల సభ్యులందరూ వారిని ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాలుగవ రోజైన బుధవారం శ్రీకళా సంగీత నృత్య నికేతన్ రమాసుందరి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగునని కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## జగనాసుర వధ జగనాసురుడు నశించాలి

### పాంపెట్లు , జగనాసుర జగన్ దిష్టి బొమ్మ దహనం : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మంగళవారం ఎంవిపీ కాలనీ కార్యాలయం లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తు జగనాసుర వధ జగనాసురుడు నశించాలి అనే పాంప్లెట్లు మరియు జగనాసుర జగన్ దిష్టి బొమ్మని దహనం చేశారు. ఈసందర్భంగా శాషన సభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు అయ్యి నేటికి 40రోజులు రాజమండ్రి జైల్లో రిమాండ్ లో ఉన్న చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా పార్టీ నుంచి అటు ప్రజలు నుంచి అనేక నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ఈకార్యక్రమంలో భాగంగా మోత మోగిస్తాం కాంతితో క్రాంతి వంటి ఎన్నో రకరకాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయినా సరే ఈ గుడ్డి ప్రభుత్వం కేవలం కక్ష సాధింపు చర్యతో చెవిటివాడి ముందు శంఖు ఊదిన మాదిరిగా ఈ జగన్ ప్రభుత్వం సాగుతుందని ఈసందర్భంగా తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపధ్యంలో జగన్మోహన్‌రెడ్డి వెటకారంగా అవహేళనతో మాట్లాడటం నేను ఎక్కడో లండన్ లో ఉన్నాను నాకు తెలియకుండా అరెస్టు ఈ మధ్య ఉత్తరాంధ్ర నుంచి విజయనగరం జిల్లా నుంచి ఇద్దరు యువకులు చంద్రబాబునాయుడుకి సంఘీభావం తెలుపుతూ సైకిల్ యాత్ర విజయనగరం నుంచి రాజమండ్రి వరకు మొదలుకొని ప్రారంభించిన యాత్ర పుంగనూరు ప్రాంతం చేరుకోగానే వైసీపీ నాయకులు చేసిన దాడులు మీ అందరికీ తెలుసు కేవలం పసుపు జెండా పట్టుకున్న వారుకనిపించిన హింసించే ఈరకామైన అన్యాయమైన చర్యలు మనం చూసాం విజయనగరం నుంచి బయలుదేరి ఇద్దరి యువకులను చొక్కాలు విప్పి కొట్టి అన్యాయంగా దాడులు చేయడం , పెద్దిరెడ్డి హయాంలో ఆయన కనుసన్నల్లో చేయడం చాలా దృబరమన్నారు. ఉత్తరాంధ్ర శ్రేయస్సు కొరకు మ ంత్రులు ఏదో వాళ్లు ఆహర్నిశలు పాటుపడినట్లు మాట్లాడడం ఇప్పటికిఇప్పుడు నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న హడావిడిగా విశాఖ వచ్చి ఏదో అరా ్భటాలు చేసి గత కొన్ని రోజులుగా కార్యక్రమాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ళలో కేవలం ఈ జగన్ పాలనలో అక్రమ అరెస్టులు గుడిలో పూజలు చేస్తే అరెస్టులు శాంతియుతంగా ధర్నాలు చేస్తే అరెస్టులు మహిళలు ర్యాలీ చేస్తే అరెస్టులు ఇలా రకరకాల వేధింపులకు కక్ష సాధింపుతో ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. గత నెల రోజులుగా సుమారు 7సార్లు అక్రమంగా హౌస్ అరెస్టు చేయడం ప్రజల స్వేచ్ఛను హరిస్తూ ఎన్నో అక్రమ కార్యక్రమాలు చేయడం జరిగాయి. వీటిన్నటికీ నిరసనగా నేను ఈ మధ్య కోర్టును అశ్రయిస్తే కోర్టు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మొట్టి కాయలు వేస్తూ ఈ అక్రమ అరెస్టులు అన్యాయమని అరెస్టులు చేయడం నేరమని ఒక ఆర్డర్ రిలీజ్ చేయడం జరిగింది. ఆ ఆర్డర్ ప్రకారం ప్రజల స్వేచ్ఛను హరించడం చట్టబద్దమైన నేరమని పేర్కొనడం జరిగింది. అదేవి ధంగా దసరా పండుగ సందర్భంగా దేశమంతా రావణాసుర దహనం చేసి ప్రజలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్న సమయంలో జగరాసుర దహణం అనే కార్యక్రమం పార్టీ పిలుపుమేరకు ఈ జగనాసుర అనే పాంప్లెటుల సైకో పోవాలని పాంప్లెట్లు దహనం చేసి, జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేసి జగనాసుర దహనం అనే కార ్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రేపు న్యా యం గె లుస్తు ందని చంద్రబాబునా యుడు కడిగిన ము త్యం లా బయటికి వస్తారని త్వరలో సంక్షేమ పధకాలతో ముం దుకు నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని తెలి పారు. ఈకార్య క్రమంలో ఉత్తర నియోజ కవర్గం ఇన్చార్జి విజయ్‌బా బు రాష్ట్ర తెలుగు మహిలా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్ జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బడ్డేపలి లలిత, జిల్లా పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత కార్యదర్శి ధణాజీ గౌడ్, మహిళా కార్యదర్శి లక్ష్మీలావణ్య, యాగాటి ఆదిలక్ష్మి, 14వ వార్డు ప్రెసిడెంట్ గొంప ధర్మారావు, కృష్ణచౌదరి 24వ వార్డు ఐడీడీపీ శ్రీను, 42వ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణ , సెక్రటరీ ముక్కి రామ కృష్ణ 43, 44 వార్డుల ప్రెసిడెంట్లు 46, 47 వార్డు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Boggarapu Yaswanth S/o Boggarapu Srinivasulu R/o 50-43-13, F.No.202, Yerramilli Residency, Seethammadhara, Vizag changing my name from Boggarapu Yaswanth to Boggarapu Yashwanth S/o Boggarapu Srinivasulu henceforth being called as Boggarapu Yashwanth for all purposes.
(Ro.No.32524)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## విజయదశమి సందర్భంగా అన్న సంతర్పణ

పెదబయలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండలకేంద్రలో వెలసిన దుర్గ గుడి వద్ద విజయదశమి సందర్బంగా అనసంతర్పణ నిర్వహించిన హరిహరపుత్ర మోటార్ యూనియన్ వారు ఘనంగా పూజలు చేసి భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికాశంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు

ఎటపాక, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మోడీ వాలీ బాల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. మండల పరిధిలోని బొజ్జిగుప్ప గ్రామంలో మోడీ వాలీబాల్ టోర్నమెంట్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోడే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి ప్రారంభమై సోమవారం వరకు నాలుగు రోజులు పాటు జరిగిన టోర్నమెంట్‌లో 22 టీమ్స్ పాల్గొన్నారు. 26 మ్యాచ్‌లు పోటీలో తల పడగ సెమిఫైనల్‌కు బొజ్జిగుప్ప, కొత్తకాలనీ, గోమ్ముకోయగూడెం, కెఎన్ పురం 4టీమ్స్ రాగా ఫైనల్‌కి బొజ్జిగుప్ప, కె,న్,పురం పాల్గొనగాఈ టీమ్‌ను విజయం వరించింది. మొదటి బహుమతి రూ.10 వేలు కెఎన్ పురంకి పాలరాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి అందించారు. 2వ బహుమతి రూ.5వేలు, బొజ్జిగుప్పకి ఈ.స్వప్న కుమారి 3వ బహుమతి 2500 కొత్త కాలనీకి సింజెంట ఆర్గనేజింగ్ వై.రామకృష్ణ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పి.ఈ.టీలు కంగాల నాగరాజు, నునవత్ శ్రీను, కణితి రాంబాబు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నోముల రామారావు, రాష్ట్ర మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్, కుంజం సత్య నారాయణమ్మ, బీజేపీ జిల్లా కార్యదర్శి, స్వప్న కుమారి, గిరిజన మోర్చా మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు, తుర్రం అశోక్ కుమార్ దొర, బీజేపీ ఎటపాక మహిళా మోర్చా అధ్యక్షులు శాంతకుమారి కల్లూరి, కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ములగాడ, అక్టోబర్24,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ పరిధి 40వ వార్డులో దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారికు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవత శ్రీ నూకాంబిక అమ్మవారిని గాజులతో అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు భూలక్ష్మి, గంట వర్మ, బాలు అప్పారావు, తాతబాబు, రాజు, రమణ, శ్రీను నూకరాజు, భవాని భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

గాజువాక, అక్టోబర్ 24,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యములో 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు 36 రోజులుగా కొనసాగుతున్నాయి. మంగళవారం దీక్షలో నాయకులు మాట్లాడుతూ ఈ దసరా పండుగ రోజు చెడుపై మంచి గెలవాలని, నారా చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ కేసులు వీగిపోవాలని కోరుకున్నామని అన్నారు. దీక్షలో కార్పొరేటర్ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీముసిరి శ్రీనివాస రావు, గోక్యాడ ముత్యాలు, ములకలపల్లి పెంటయ్య,పెద్దాడ సోము నాయుడు, అండి బోయిన రాము నాయుడు, మొల్లి రమణ, మొల్లి అప్పల నాయుడు, శీరపు వెంకట రమణ, బొంగు రాజు, నంబారు సింహాద్రి, నామాల శ్రీకాంత్ టేకేటి అప్పారావు, దొమ్మేటి నాగరాజు, కాకినాడ అప్పల రాజు, బస అప్పల రెడ్డి, సరోజిని, కణితి సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 59వ వార్డులో వైభవంగా దసరా ఉత్సవాలు

గాజువాక, అక్టోబర్ 24,ప్రభాతవార్త



విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం దుర్గాదేవి నవరాత్రులు మహోత్సవల సందర్భంగా హిమాచల్ నగర్ 59వ వార్డులో దుర్గా గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు దర్శించుకున్నారు. రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు రామ్మోహన్ నాయుడు, 59వ వార్డు ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి శంకర్, సీనియర్ టిడిపి నాయకులు పుది విజయభాస్కర్, అనకాపల్లి అప్పారావు, మహేష్, పెద్దిర పైడిరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరల్డ్ ట్రామా డేపై అవగాహన : డా. కుప్పిలి సురేష్ బాబు

పిఎం పాలెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ప్రపంచవ్యాప్తంగా నిత్యం ప్రమాదాల వలన ఎందరో గాయపడటం, అంగ వైకల్యం సంభవించడము, మరణించడం జరుగుతుంది. సాధారణంగా గాయం అనేది కలిని గాయాలు, కింద పడిపోవడం, రోడ్డు ప్రమాదాలు భూకంపము లాంటి ప్రకృతి విపత్తులు మొదలైన కారణాలు వలన శరీరానికి జరిగే హానిని శరీరగాయముని అంటారు. ప్రపంచవ్యాప్తంగా గాయాలకి ప్రధాన కారణం రోడ్డు ప్రమాదాలే, ఆకస్మికంగా ఎదురయ్యే ఒక అపాయకర సంఘటనను ట్రామా అంటారు. భారతదేశంలో ఏటా 15 లక్షల మంది మరణిస్తున్నారని ఒక అంచనా. ప్రపంచవ్యాప్తంగా నిత్యము ఈ పరిస్థితి పౌరులను అవగాహన పెంచి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడానికి ప్రతి సంవత్సరము ఈ ప్రపంచ ట్రామా డే జరుపుతారు. రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోవడం రహదారులు బాగా లేక పోవడం, డ్రైవింగ్ హెల్మెట్ సంకేతాలు పాటించకపోవడం, వాహనం నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడటం, నిద్రమత్తులో గాని మద్యం మత్తులో గాని వాహనాలను నడపడం ,నిరంతర డ్రైవింగ్ చేయడము అస్సలు విశ్రాంతి తీసుకోకుండా, వాహనాలను సరిగా మెయింటెన్స్ చేయకపోవడం బ్రేక్సు వ్యవస్థ ప్రధానంగా లైటింగ్, టైర్స్ పాడవ్వడము, గతుకుల గొయ్యిల రోడ్ల వలన, రోడ్ల నిర్మాణం, పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వాహన దారులకు కఠిన ట్రాఫిక్ నియమ నిబంధనలను అమలు చేయాలి. పాదాచారులకు నడవడాలు ఏర్పాటు చేయాలి. భద్రత దృష్ట్యా రోడ్లు జంక్షన్ల వద్ద విశాలంగా బాగా వెలుతురు ఉండాలి. ఎవరైనా ప్రమాదం జరిగినప్పుడు సత్వర స్పందన అవసరము. వాహనదారులు హెల్మెట్లు ధరించాలి, నీవు సీటు బెల్టులు పెట్టుకోవాలి. ప్రతి వ్యక్తికి ఎంతో కొంత ప్రాథమిక చికిత్స తెలిసి ఉండాలి. వర్షానికి దెబ్బతిన్న రోడ్లు బాగు చేయాలి, రహదారుల వెంట ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయడం వలన కనీసం ఎక్కువ మంది ప్రాణాలను కాపాడవచ్చును. 100 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తే క్షతగాత్రులను ప్రాణాలను రక్షించవచ్చును, ఇప్పటికే ఉన్న ట్రామా సెంటర్లను అభివృద్ధి చేసి రహదారుల వెంట కొత్త సెంటర్లు ఏర్పాటు చేస్తే ప్రాణనష్టం తగ్గుతుంది. ట్రామా సెంటర్లో ఉండే స్టాఫ్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే మెరుగైన వైద్య సేవలు అందుతాయి. ప్రతి వాహనంలోనే ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి, వాహనానికి బ్రేక్స్, లైటింగ్ సిస్టం, టైర్స్ కచ్చితంగా పనిచేసేటట్లు చూసుకోవాలి. అయితే ఇందులో ప్రభుత్వము ప్రజలు స్వచ్ఛంద సంస్థల సంయుక్త కృషి ఫలితంగా ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కృషి చేయవచ్చును. పై విధంగా సమాజ సేవలో భాగంగా వరల్డ్ ట్రామా డే పై, ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు అవగాహన ఏర్పరిచారు.



## శిల్పారామనందు దసరా ఉత్సవాలు

పిఎం పాలెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహిస్తున్న దసరా -2023 ఉత్సవాలు ముగింపు సందర్బంగా కిరణ్మయి నృత్యాలయం విశాఖపట్నం వారిచే ప్రత్యేక శాస్త్రీయ జానపద నృత్యాలు ప్రదర్శించబడ్డాయని పరిపాలనా అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.



శ్రీ చంద్రంపాలెం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న భీమిలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ తదితరులు

## తాండవ రిజర్వాయర్ గేట్లకు మరమ్మత్తులు చేయించడంలో ఎమ్మెల్యే విఫలం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం(నాతవరం), అక్టోబర్ 21, ప్రభాతవార్త

తాండవ రిజర్వాయర్ గేట్లకు మరమ్మత్తులు చేయించడంలో ఎమ్మెల్యే గణేష్ ఘోరంగా విఫలం చెందారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఎద్దేవా చేశారు. మంగళవారం నాతవర మండలంలో గల తాండవ జలాశయాన్ని సందర్శించి మరమ్మత్తులకు గురైన గేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరులో ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి రూ.470 కోట్లతో తాండవ ఎత్తిపోతల పథకంకు శంకుస్థాపన చేశారని, ఈ పథకం ద్వారా రెండు జిల్లాలకు చెందిన రైతులకు మేలు జరుగుతుందని, ఈ పథకంను జనసేన పార్టీ హర్షిస్తుందన్నారు. అయితే ఈ పథకంకు శంకుస్థాపన చేసి ఏడాది కావస్తున్నా ఇంత వరకు ఈ పనులు ప్రారంభించకపోవడం. విడ్డూరంగా ఉందన్నారు. కనీసం తాండవ ప్రాజెక్టు గేట్లను మరమ్మత్తులు చేయించలేని. మీరు తాండవ ఎత్తిపోతల పథకంను ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. తాండవ గేట్ల మరమ్మత్తుల కారణంగా నీరు వృధాగా పోతుందన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు నీరు అందని పరిస్థితి ఉందన్నారు. శివారు గ్రామాల్లో రైతుల భూములకు నీరు అందక భూములు బీటలు వారిపోయాయన్నారు. తాండవ జలాశయం నుంచి రైతులకు నీరు అందించే ఎడమ, కుడి కాలువల్లో పూడికతీతలు తీయకపోవడంతో శివారు భూములకు నీరు అందని పరిస్థితి. ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు గణేష్ విమర్శలకు ఇస్తున్న ప్రాధాన్యత అభివృద్ధిపై కనీసం దృష్టిసారించడం లేదని ఆరోపించారు. ఇటీవల నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన వైసిపి సమావేశంలో తాము ఇన్ని కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామని ఆర్భాటంగా చెబుతున్నారని, అయితే ఇంత వరకు ఏ కార్యక్రమాలు పూర్తి చేశారు. ఏ కార్యక్రమాలను ప్రారంభించారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా తాండవ గేట్లకు మరమ్మత్తులు చేయించి లీకేజీలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరుదు బద్ధి, జనసైనికులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటిన కుంజవారిగూడెం జట్టు

వి.ఆర్.పురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో కుంజవారిగూడెం గ్రామంలో రెండు రోజులపాటు వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక నాలుగు మండలాల స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీలలో, కుంజవారి గూడెం జట్టు ప్రతిభ చాటింది. మొదటి బహుమతిని కుంజవారిగూడెం జట్టు కైవసం చేసుకోగా, రెండవ బహుమతిని చొప్పల్లి జట్టు, మూడవ బహుమతిని చింతూరు మండలం వేగితోట జట్టు కైవసం చేసుకుంది. మంగళవారం ఎం.పి.పి కారం లక్ష్మి, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి. గాంధీబాబుల చేతుల మీదుగా విజేతలకు మొదటి బహుమతి రూ.20.వేలు, రెండవ బహుమతి రూ.15.వేలు, మూడవ బహుమతి రూ.10వేల చొప్పున నగదు బహుమతిని అందించారు. సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చినబాబు, మాజీ ఎంపిటిసి కుంజా అర్జమ్మ, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి

గొలుగొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



కార్మిక... కర్షక రైతాంగంతో పాటు అన్ని వర్గాల వారు విజయదశమి ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి కుటుంబానికి విజయదశమితో విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ తమ ప్రగతికి చిహ్నంగా ఉన్న కాడి మేడు నాగలి, వాహనాలు, వ్యాపారాలకు పూజలు నిర్వహించారు. రైతన్న తమ పంట పొలాలకు పూజలు నిర్వహించి ఉంద్రాళ్ళు సమర్పించారు. విజయదశమితో తమ పంటలు విజయవంతంగా చేతికి అందాలని తమ కష్టాలకు తగిన ఫలితం చేకూరాలని పూజలు నిర్వహించారు. అలాగే పంటలకు చీడపీడలు అంటకుండా గొర్రె పోతులను బలిచ్చి బలికూడు తయారుచేసి తమ చేయాలల్లో... కోబలి అంటూ జల్లి ఆ కనకదుర్గమ్మకు మొక్కారు. అలాగే వాహనాలు నడుపుకునేవారు, వ్యాపారాలు చేసేవారు, సంస్థలు నిర్వహించేవారు విజయదశమి పూజలు ఘనంగా నిర్వహించారు.



## జగనాసుర దహనకాండ కార్యక్రమం

గొలుగొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

గొలుగొండ మండల కేంద్రంలో టీడీపీ నాయకులు చేపడుతున్న జగనాసుర దహన కాండ కార్యక్రమాన్ని నిర్వహించొద్దు అంటూ గొలుగొండ మండల టీడీపీ నాయకులు, చోద్యం సర్పంచ్ అయిన ఆదపు రెడ్డి గోపాలకృష్ణకి సీఆర్పీసి 151 ప్రకారం నోటీసులు ఇచ్చి, కృష్ణదేవిపేట పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

## టేకు కలపతోపట్టుబడిన ట్రాక్టర్



గొలుగొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

పాత మల్లంపేట పంచాయతీ శివారు కొత్తపాలెం వద్ద అక్రమంగా టేకు కలపను తరలిస్తున్నారన్న సమాచారంతో గొలుగొండ ఫారెస్ట్ సెక్షన్ అధికారి లక్ష్మణ్ సిబ్బందితో కలిసి దాడి చేసి టేక్ కలుపుతూ ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు పోలీసులు సహాయం తీసుకొని అక్రమంగా తరలిస్తున్న ప్రాంతానికి వెళ్లి ట్రాక్టర్‌తో ఉన్న టేక్ కల్పన స్వాధీనం చేసుకున్నామన్నారు. పూర్తి వివరాల కోసం విచారణ చేస్తున్నామని స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌ను కలప డిపోకు తరలించామన్నారు.

## సీతం కళాశాల బాలికల హాస్టల్‌లో ఘనంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు

మాధవధార, అక్టోబర్ 24, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల బాలికల హాస్టల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, మంత్రముగ్ధులను చేసే దాండియా నృత్యాలను వేడుకగా నిర్వహించారు. సీతం హాస్టల్‌లో ఉన్న 250 మంది ఉత్సాహవంతులైన బాలికలు ఈ సంతోషకరమైన కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. సాయంత్రం సరస్వతీ దేవి పూజలో విద్యార్థినిలు పాల్గొని ఆశీర్వాదం పొందారు. సంప్రదాయ దాండియా, గర్బా సంగీతానికి యువతులు తరలివచ్చి అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే దృశ్యకావ్యాన్ని సృష్టించడంతో వాతావరణం సుమనోహరంగా మారింది. హాజరైన వారందరూ పవిత్ర ప్రసాదం మరియు ఆనందకరమైన విందును ఆస్వాదించారు. విద్యార్థినిలు సీతం హాస్టల్‌ను వారి రెండవ ఇల్లుగా భావిస్తారని ఇక్కడ సంస్కృతి, సంప్రదాయాలు ఆధ్యాత్మికత వారి విద్యా ప్రయాణంతో సజావుగా కలిసిపోతాయన్నారు.సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ దాండియా నైట్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక చైతన్యం, ఐక్యత, ఆత్మీయతాభావాన్ని పెంపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యా పరంగా రాణించడమే కాకుండా సమాజం, సంస్కృతి పట్ల దృఢమైన అనుభూతిని కలిగించే వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, మజ్జి అనురాధ, బొత్స పూజిత, వార్డెన్ ఎం.సత్యవేణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దేవి శరన్నవరాత్రులు



మాధవధార, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నావరాత్రి ఉత్సవాలో భాగంగా పదవ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి రోజు అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ పూజల నిర్వహించారు. ఈ పూజల్లో భాగంగా పలువురు భక్తులు అమ్మవారికి జలాభిషేకాలు, కుంకుమార్చనలు జరిగాయి. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు.

## సీతం కళాశాలలో ఘనంగా జరిగిన రోబోటిక్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం

మాధవధార, అక్టోబర్ 24, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రోబోటిక్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, (మాజీ) మెంబర్ ఆఫ్ పార్లమెంటు,సత్య విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి, ఐ కియారా డైరెక్టర్ హుయిజాంగ్ యాంగ్, సీఈఓ రంజుల భన్సాలి, సి.ఓ.ఓ ఆర్. మాధురి, ఇంటర్నేషనల్ కేటాలిస్ట్ శివకుమార్ వర్మ, ఐ కియారా కో-ఆర్డి నేటర్ ఎన్.రాజు పాల్గొన్నారు. డా.బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ దసరా పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ చెడు మీద మంచి ఎప్పుడు విజయం సాధిస్తుందని దానికి గుర్తుగా మనం దసరా పండగను జరుపుకుంటామని తెలుపుతూ అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ డా.శశిభూషణ్‌రావు మాట్లాడుతూ ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన 12 రకాల ప్రాజెక్టులను ప్రదర్శించామని వాటి ద్వారా పిల్లలలో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడమే తమ కాలేజీ ఉద్దేశం అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన రోబోటిక్స్ ల్యాబ్ తమ కాలేజీలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరకులోయలో పేదలకు హెచ్‌ఆర్‌ఏసిపి నిత్యావసర సరుకులు పంపిణీ



అరకులోయ అక్టోబర్ 24, ప్రభాతవార్త

అరకులోయ మండలం కేంద్రంలోని పిటిజి కాలనీలో మంగళవారం పేదలకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది. గిరిజన గ్రామాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న హెచ్‌ఆర్‌ఏసిపి తమ సేవా కార్యక్రమాల భాగంగా విజయదశమి రోజు పేదలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో స్థానికంగా ఉన్న పీటీజి కాలనీలో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది. మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కే.కృష్ణకుమారి, విశాఖ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాసరావు చేతుల మీదగా పేదలకు సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఏసిపి సభ్యురాలు బి.పద్మ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కిడారి ఆధ్వర్యంలో విజయదశమి నాడు బాబుతో నేను

అరకులోయ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం అరకులోయ మండల కేంద్రంలో మంగళవారం తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయదశమి నాడు బాబుతో నేను కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాబు విజయంతో బయటికి వస్తారన్నారు. విజయదశమి నాడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు క్షేమంగా ఉండాలని, అన్యాయంగా అరెస్టు చేసి జైలులో పెట్టారని, త్వరలోనే కడిగిన ముత్యంలా చంద్రబాబు నాయుడు బయటికి వస్తారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి తడబారికి ఆనంద్, అనంతగిరి మండల ఉపాధ్యక్షులు సమర్ధి దొన్ను, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, తామర్ల సత్యనారాయణ, శశి భూషణ్ నాయుడు, అరకు పార్లమెంట్ టిఎన్‌టీయుసి ప్రధాన కార్యదర్శి మండ్య గురు స్వామి, ఎంపీటీసీ మాండ్య గురు సింహాద్రి, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, మాజీ సర్పంచ్ తడబారికి గెన్ను, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నయిక రమేష్, మాజీ కో-ఆపరేటివ్ డైరెక్టర్ కమిడి భాస్కర్ రావు, అరకు పార్లమెంట్ మహిళ అధ్యక్షులు ఎల్ బి కళావతి, మండల మహిళ అధ్యక్షురాలు ద్రౌపతి టీడీపీ నాయకులు కిల్లో శ్యామ్, గుజ్జెలి బొంజుబాబు, సాగర్, రాజు, టీడీపీ మహిళలు నాయకులు నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు విరాళం అందించిన పైలా

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మాడుగులలో ఆర్‌టిసి, సివిల్, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ శ్రీ దుర్గా దేవి తల్లి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీదేవి ఆడిటోరియంలో విజయదశమి సందర్భంగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు మంగళవారం దుర్గా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ శాలువాతో సత్కరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలుకు పైలా చేస్తున్న సేవలును కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీకి రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మాడుగుల టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంజిత్ వర్మ, క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్, ఎఎన్‌వి ప్రసాద్, కర్రి ప్రసాద్,దంగేటి సూర్యారావు, దొర ఖండేపల్లి కొండబాబు, గుడుపు ఘాటీలు, నాగోజీ రమణ, దిమిలి సురేష్, బత్తుల ఎల్లారావు, కొండాజీ, బొడ్డేటి మోదునాయుడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

### ఆలయ అభివృద్ధికి సహకరిస్తా : ఆనంద్

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన దసరా ఉత్సవాలు సోమవారం రాత్రితో ముగిసాయి. అయితే మం గళవారం కూడా దుర్గా దేవి అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకున్నారు. అలాగే అనేకమంది వాహనదారులు తమ వాహనాలకు పూజలు నిర్వహించుకున్నారు. మాడుగుల ప్రభుత్వ ప్రైవేటు ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి సోమవారం నక్షత్ర రీత్యా దసరా ఉత్సవాలు ఇక్కడ నిర్వహించారు. సాయంత్రం బస్టాండ్ రావణంలో పద్ధతిన వివిధ రకాల నృత్యాలు మేళతాళాలు తప్పిడుగులతో అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు ఆయన్ని సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మంత్రి బూడి ముత్యాల నాయుడు, మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలప్రసాదరావు, పివిజి కుమార్ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తదితర ప్రముఖులు కూడా అమ్మవారిని దర్శించుకుని విరాళాలు అందజేశారు వారందరినీ ఆలయ కమిటీ వారు సత్కరించారు. అలాగే జీసిసి వద్ద గల శ్రీ దుర్గలమ్మ అమ్మవారి ఆలయంలో కూడా శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇక్కడ తొమ్మిది రోజులు కూడా అమ్మవారు వివిధ అవతారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కూడా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏడాది కొత్తగా నవర వీధిలో గల పోలిపిల్లమ్మ అమ్మవారి ఆలయంలో కూడా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మొత్తంమీద మాడుగులలోనూ, మండలంలో ఏం కోడూరు, కేజే పురం తదితర గ్రామాల్లో కూడా దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.

## దసరా ఉత్సవాలకు రాయపురెడ్డి విరాళం

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మాడుగులలో జరుగుతున్న దుర్గాదేవి దసరా ఉత్సవాలకు మాడుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపు రెడ్డి కృష్ణ రూ.25 వేలు విరాళంగా అందజేశారు. మాడుగుల మండల జనసేన నాయకులు గండెం రాంబాబు గల్లా గణేష్ కోళ్ల చిన్న చేతుల మీదుగా ఈ మొత్తాన్ని కమిటీ ప్రతినిధులకు అందజేశారు. దీంతో కమిటీ వారు రాయపురెడ్డిని సత్కరించారు. ఆర్లి సురేష్, కుమార్ చీడికాడ మండల జనసేన నాయకులు గుమ్మడి సంతోష్ చుక్కపల్లి కృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసి రైతుల సహజ ఉత్పత్తుల కేంద్రం ప్రారంభం



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

చోడవరంలో గల లక్ష్మీపురం రోడ్డులో విజయదశమి పురస్కరించుకొని ముక్కా రమేష్ నేతృత్వంలో ఆదివాసీ రైతుల వ్యవసాయ సహజ ఉత్పత్తుల కేంద్రాన్ని ఈనెల 23వ తేదీ సాయంత్రం ప్రారంభించారు. ముఖ్య అతిధి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బిర్లంగి రామ్ నరేష్ చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రవీంద్రనాథ్, అతిథులుగా విశ్రాంత ఆర్జెడి.తిరుపతి రావు,దేముడు మాస్టర్, ఓరుగంటి రాంబాబు, దివ్యాంగుల జిల్లా సంఘం సమాఖ్య అధ్యక్షులు డి రవికుమార్, టీవీ రమణ మాస్టర్, డిఫెన్స్ అకాడమీ అధ్యక్షుడు పీ గణేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రతినిధులు కన్నయ్య శెట్టి, కాంట్రాక్టర్ సత్తిబాబు, సత్యన్నారాయణ, పలువురు సభ్యులు ఆదివాసీ వ్యవసాయ ఉత్పత్తులు నుండి తినుబండార. ఐటమ్స్ తయారీ చేసే ఆదివాసీ బృందం, ఆర్క్ ప్రసాద్ పాల్గొన్నారు. రుచికర వంటకాలు అద్భుతంగా అందరి మన్ననలు పొందాయి. చోడ వరం, మాడుగుల ప్రాంతాల్లో 250మంది వాకర్స్‌కు, వందలాది కుటుంబాల రెసిడెన్షియల్ ప్రాంతంలో నేరుగా మిల్లెట్స్ ప్యాకింగ్ వంటకాల రూపంలో అందించనున్నారు. స్వయం భూ గౌరీస్వరుని దేవాలయంలో పార్క్, పుష్కరిణీ అభివృద్ధి కమిటీ సమావేశంలో అటవీ శాఖ అధికారి బిర్లంగి రామ్ నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇప్పటివరకు చెపట్టిన కార్యక్రమం ఇంకా చేపట్ట కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, వనరుల సమీకరణ ప్రజల విషయాలపై చర్చించారు. ఆలయ కమిటీ చైర్మన్ గునూరు సత్యన్నారాయణ, ప్రధాన ఆచార్యులు కొడమంచిలి, ప్రకాశరావు, మల్లిక్, టీవీ రమణ మాస్టారు, గణేష్, బలరాం పాల్గొన్నారు.

## అపూర్వం వారి కలయిక

### ధర్మశ్రీ సారధ్యంలో 40 ఏళ్ల తర్వాత కలిసిన పాత మిత్రులు -అంతుపట్టని ఆనందం

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



అపూర్వం వారి కలయిక, అంతు పట్టని ఆనం దం వారిది. ఎవరు ఎక్కడున్నారో ఎలా ఉన్నారో తెలియని పరిస్థితుల్లో 40 ఏళ్ల తర్వాత ఒకేసారి కలుసుకున్న పాత మిత్రులు ఆనందం చెప్పన లది. చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సారధ్యంలో వీరంతా దశపల్ల వేదిక మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దేశ విదేశాలలో స్థిరపడ్డ 50 మందికి పైగా పాత మిత్రులు కలుసుకున్నారు. 1984లో చీడికాడ మండలం అప్పలరాజు పురం హైస్కూల్లో పదో తరగతి చదువుకున్న వీరంతా 40 ఏళ్ల తర్వాత కలుసుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు కష్ట సుఖాలు ఆర్థిక స్థితిగతులు ఆరోగ్య పరిస్థితులు పిల్లల వివరాలు వంటి పలు విషయాలపై చర్చించారు. సందర్భంగా వారిలో ఒకరైన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ అప్పలరాజు పురం మట్టి సారమే తమను కలిపిందని ఆ మట్టి మీద చదువుకున్న వారు గొప్పవారు అయ్యారని చెప్పారు. ప్రతి ఏడాది నవంబర్లో కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అలాగే ప్రతి ఒక్కరి వయసు 50 దాటినందున ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే మిత్రుల కష్టసుఖాలలో పాలుపం చుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా దసరా వేడుకలు నిర్వహించుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఏ నుంచి వచ్చిన డాక్టర్ అరుణ, ఇంజనీర్ కర్రీ రామకృష్ణ, బైలపూడి సర్పంచ్ జాజిమొగుల సత్యనారాయణ, అప్పలరాజు పురం చీడికాడ మాజీ సర్పంచులు కురచా కన్నం నాయుడు, గండి లక్ష్మి, కేజే పురం నీటి సంఘం అధ్యక్షుడు ఎంవిఎస్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు సుంకర రమణమ్మ, వేగి ప్రకాష్, యలమంచిలి సత్యారావు, టీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్థలం భూమి పూజ కార్యక్రమంలో ..

7వ పేజీ తరువాయి..

బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఏసిఎ ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ గోపినాథ్ రెడ్డి, శ్రీకాకుళం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పండుగపూట లోకేష్ లేఖ డ్రామాలు

7వ పేజీ తరువాయి..

మీడియా వేదికగా ఆయన పలు అంశాలు వెల్లడించారు. లోకేష్ సారధ్యంలో జరుగుతున్న టీడీపీ అసత్య ప్రచారాన్ని రాజమహేంద్రవరం జైలు అధికారులు ఖండించారని జైలు నుంచి ఎటువంటి లేఖ విడుదల కాలేదని ప్రకటించారని అన్నారు పండుగ పూట అసత్య ప్రచారంతో ప్రజలను బోల్తా కొట్టించాలని చూసిన లేఖ వ్యూహం జైలు అధికారులు ఖండనతో బెడిసికొట్టిందని అన్నారు.

### పోర్టులు చుట్టూ పారిశ్రామిక ప్రగతి

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఒకేసారి నాలుగు పోర్టులు నిర్మాణం జరుగుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. పోర్టులు పరిసర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందేలా పోర్టుల చుట్టూ పారిశ్రామిక ప్రగతిపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి సారించిందని అన్నారు. రామాయపట్నం చెంత 8వేల ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. ఈమేరకు తొలిదశలో 4850ఎకరాలు భూసమీకరణ చేయనున్నట్లు తెలిపారు. చేవూరులో 1312.58 ఎకరాలు రావూరులో 951.77 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిందని అన్నారు. మరోవైపు డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టు సిద్ధం కానుందని విజయసాయిరెడ్డి తెలిపారు.

### పీపీఎఫ్ వడ్డీ రేటు పెంచేలా కేంద్రం చర్యలు చేపట్టాలి

భారత రిజర్వు బ్యాంకు ఫార్ములా ప్రకారం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పై వడ్డీ రేటు 7.5శాతం ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుత వడ్డీ రేటు 7.1శాతం మాత్రమే ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఆర్బీఐ ఫార్ములాకి ప్రస్తుతం ఇస్తున్న వడ్డీరేటు కు పొంతనలేదని దీంతో మధ్యతరగతి ప్రజలు రిస్కీ ఇన్వెస్ట్‌మెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. పీపీఎఫ్ వడ్డీరేటు 7.5శాతం ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుత వడ్డీరేటు 7.1శాతం మాత్రమే ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఆర్బీఐ ఫార్ములాకి ప్రస్తుతం ఇస్తున్న వడ్డీరేటుకు పొంతనలేదని దీంతో మధ్యతరగతి ప్రజలు రిస్కీ ఇన్వెస్ట్‌మెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. పీపీఎఫ్ వడ్డీరేటు7.5శాతంకి పెంచేలా ప్రస్తుత వడ్డీ రేటు సవరించి ఏడాదికి రూ. 2 లక్షల వరకు ప్రస్తుత పరిమితి పెంచేలా చర్యలు చేపట్టాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరుతున్నానని ఆయన అన్నారు.

## రెండు, మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయి మళ్ళీ గెలవడం అందరికీ సాధ్యంకాదు

### చంద్రబాబు రిచర్డ్ నిక్సన్ కాదు, కరుణానిధి అంతకన్నా కాదనే సోయి లేని టిడిపి

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఒక దేశ అత్యున్నతి పదవికి మొదటిసారి పోటీపడి ఓడిపాయాక ఏడెనిమిదో లేదా పదిపదిహేనేళ్ళకో మరోసారి ప్రయత్నించి సఫలమయ్యే రాజకీయ నాయకులు కొద్ది మందే ఉంటారు. ఈ విషయంలో ఉదాహరణలు మొదటగా అత్యున్నత ప్రజాస్వామ్య దేశంలో పరిగణించే అమెరికా నుంచి తీసుకుందాం. ప్రపంచ ప్రఖ్యాత అమెరికా అధ్యక్షుఉ డ్వైట్ డి ఐజనపుర్ హయాంలో (1953–61) ఎనిమిదేళ్ళ ఉపాధ్యక్షుడిగా ఉన్న అంతకన్నా ప్రసిద్ధ నేత రిచర్డ్ ఎం నిక్సన్‌గురించి చెప్పుకోవాలి. ఉపాధ్యక్ష పదవి ముగిసే సమయంలో అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టీ టికెట్ సునాయాసంగా సంపాదించారాయన. అయితే, కొత్త తరానికి, మార్పునకు అవకాశం ఇవ్వాలనే నినాదంతో డెమొక్రాటిక్ టిక్కెట్‌పై అధ్యక్ష బరిలోకి దిగారు. 43 ఏళ్ళ మసాచూసెట్స్ సెనెటర్ జాన్ ఎఫ్ కెనడీ. హేండ్సమ్ నేతగా పేరున్న కెనడీ తిలో నిక్సన్ అతి స్వల్పతేడాతో ఓడిపోయారు. 1960 నవంబర్ 8 అధ్యక్ష ఎన్నికల్లో ఇజేత కెనడీకి 3,42,20,984 ఓట్లు (49శాతం) పోలవ్వగా, నిక్సన్‌కు 3,41,08,157 ఓట్లు (49.55 శాతం)లభించాయి. అంటే ఇద్దరు అభ్యర్థుల మధ్య తేడీ వలం 1,12,827 ఓట్లు మాత్రమే. ఎల క్ట్రోరల్ కాలేజ్ ఓట్లను పక్కనబెడితే, పాప్యులర్ ఓట్లలో ఇంత తక్కువ ఆధిక్యం సంపాదించింది అమెరాకి చరిత్రలో కెనడీ ఒక్కరే. ఎనిమిదేళ్ళ ఉపాధ్యక్ష పదవి తర్వాత ప్రెసిడెంట్ కావడానికి ప్రయత్నించిన నిక్షన్ తొలి ప్రయత్నంలో ఇలా ఓడిపోయారు. కాని రెండేళ్ళ తర్వాత 1962 నవంబర్ ఎన్నికల్లోఆయన తన సొంత రాష్ట్రం కాలిఫోర్నియా గవర్నర్ పదవికి పోటీచేసి ఓడిపోయారు. కనీసం గవర్నర్ పదవిని కూడా దక్కించుకోలేకపోయిన నిక్సన్ రాజకీయ జీవితం ఇక ముగిసినట్లేని రాజకీయ పరిశీలకులు భావించారు. (అసలు అధ్యక్షపదవికి పోటీపడిన అభ్యర్థి గవర్నర్ పదవిని ఆశించడం ఈ రోజుల్ల జరగదు). పట్టువదలని విక్రమార్కుడిలా తొలుత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వాన్ని సంపాదించిన నిక్సన్ 1968 నవంబర్ అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థి .నాటి ఉపాధ్యక్షుడు అయిన హ్యూబర్ట్‌హంఫ్రీని ఓడించి 50 ఏళ్ళ వయసులో అమెరికా అధ్యక్షుడయ్యారు. నిక్సన్ తర్వాత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఒకసారి ఓడిపోయిన ఏ నాయకుడు మళ్ళీ ఎన్నికల్లో గెలవలేదు. ఈ రికార్డు ప్రస్తుతానికి నిక్సన్‌పేరు మీదే నిలిచి ఉంది. 2016 అధ్యక్ష ఎన్నికల్లో విజయంసాధించి మరుసటి ఎన్నికల్లో (2020) ఓడిపోయారు డోనాల్డ్ ట్రంప్. ఒక వేళ ఆయనకు ఈ సారి కూడా రిపబ్లికన్ టికెట్ లభించి, 2024 నవంబర్ అధ్యక్ష, ఎన్నికల్లో విజయం సాధిస్తే –నిక్షన్ రికార్డును ట్రంప్ పగలగొట్టినట్టవుతుంది.

## చంద్రబాబుపై పగటి కలలు కంటున్న టిడిపి నేతలు

### టిడిపి ఇక గెలవదన్న వాస్తవం గ్రహించాలి : ఎంపి విజయసాయిరెడ్డి

(ప్రభాతవార్త ప్రతినిధి)

గత నాలుగున్నరేళ్ళుగా ప్రతిపక్ష నేతగా ఉన్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు మళ్ళీ 2024లో సిఎం అవుతారని కొందరు టిడిపి నేతలు కలలగంటున్నారని, రెండు మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయి మళ్ళీ గెలవడం అందరికీ సాధ్యంకాదన్న విషయాన్ని గ్రహించాలని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో వాస్తవ రాజకీయ పరిస్థితులు చూడ నిరాకరిస్తున్న బాబు అభిమానులు గమనించాల్సిన నిజం ఏమంటే–సుదీర్ఘచరిత్ర ఉన్న ఇంఎంకెకు, ఫార్టీఇయర్స్ తెలుగు పార్టీకి ఎలాంటి పోలిక లేదని చెప్పారు. చంద్రబాబునాయుడు అమెరికా మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సనూ తకాదు...కరుణానిధి అంతకన్నా కాదన్న విషయాన్ని తెలుగుదేశం గ్రహించలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా ఉద్యమాల్లో రాటుదేలిన పోరాట యోధుడు, గొప్ప రచయిత అయిన కరుణానిధికి, కుప్పం ఎమ్మెల్యే నారా వారికి మధ్య పోల్చదగిన ఎలాంటి ఉమ్మడి రాజకీయ లక్షణాలు లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో టిడిపి అభిమానులు, బాబు భజనపరులు వచ్చే ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపుపై ఎలాంటి ఆశలు పెట్టుకోకపోవడమే వారి ఆరోగ్యానికి మేలు అని సలహా ఇచ్చారు.

### సామాజిక సాధికార బస్సుయాత్ర..

ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ప్రజారోగ్యం, విద్య, వ్యవసాయం సహా వివిధ రంగాల్లో తెచ్చిన మార్పులతో ప్రజల్లో తెచ్చిన మార్పులతో ప్రజలకు కలిగిన మేలును వివరిస్తూ సామాజిక సాధికార బస్సుయాత్ర సాగనుందని తెలిపారు. పార్టీ నిర్వహించబోతున్న బస్సు యాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లోను ఒకేసారి బస్సుయాత్ర ప్రారంభం కానుందని చెప్పారు...ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీలకు జగన్ ప్రభుత్వం చేసిన మేలుపై ప్రచారం సాగనుందని ఆయన తెలిపారు.

## ఘనంగా ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ ఉత్సవాలు : డా.రవిరాజ్

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 27 నుంచి 29 తేదీ వరకు ఆంధ్రా మెడికల్ కాలేజి సెంటినరీ ఉత్స వాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రా మెడికల్ కాలేజీ సెంటినరీ ఉత్సవాల కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రవిరాజ్ తెలిపారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ 1923 జూలై 19న ప్రారంభమైందని 2023 నాటికి వందేళ్లు పూర్తయిందన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఏఎంసీ అసో సియేషన్ ఆధ్వర్యంలో సెంటినరీ ఉత్సవాలు చేయాలని నిర్ణయించామన్నారు. దేశంలోనే అతి పురాతనమైన వైద్య కళాశాలలలో ఒకటైన ఆంధ్రా మెడికల్ కాలేజీ వందేళ్ల ఉత్సవాలలో భాంగా మూడు రోజులుపాటు జరిగే ఈ ఉత్సవాలలో దేశ ఉపరాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర మ ంత్రులు పాల్గొంటారన్నారు. 1923 ఏడాదిలో 32 మంది వైద్య విద్యార్థులతో మొదలైన ఆంధ్ర వైద్య కళాశాల, అంచెలంచెలుగా ఎదిగి 1950 సంవత్సరంనాటికి సూపర్ స్పెషాల్టీ సేవలు అందించగలిగే స్థాయికి ఎదిగిందన్నారు. దేశంలోనే అతి పురాతనమైన వైద్య కళాశాలలో ఏడవదన్నారు. ఈ కళాశాలలో చదువుకున్నవారు దేశ విదేశాల్లో స్థిరపడి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్నవారు దేశవి దేశాల్లో స్థిరపడి వైద్యసేవలు అందిస్తున్నారని, ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ కళాశాల వందేళ్ల ఉత్స వాలలో ఈనెల 27న కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి పాల్గొంటారన్నారు. 298న భారత ఉపరాష్ట్రపతి తోపాటు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారన్నారు. 29న తెలుగు సాహితీ వైభవం కార్యక్ర మంతోపాటు, రాత్రి మ్యూజికల్ నైట్ నిర్వహిస్తామన్నారు. ప్రారంభ కార్యక్రమం ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఉంటుందని, మూడు రోజులుపాటు నిర్వహించే కార్యక్రమాలు ఆంధ్రయూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య విద్యార్థులు ఉపయోగపడే విధంగా అసోషియేషన్ సభ్యులు ప్రభుత్వ సహాయంపై ఆధారపడకుండా ఒక సెంటినరీ భవనం నిర్మించారన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 1.6 ఎకరాల స్థలాన్ని కేటాయించిందన్నారు. ఈ స్థలం మెడికల్ కాలేజీ ప్రక్కనే కేటాయించా రన్నారు. సుమారు 50 కోట్ల రూపాయలు నిర్మించారని ఆయన చెప్పారు. దీనిని ఉపరాష్ట్రపతి చేతులు మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని, ఇప్పుడు సెంటినరీ ఉత్సవాలు జరుపుకుంటున్న కాలేజీలు చాలా తక్కువ న్నారు. అనేక మంది ప్రముఖ వైద్యులు దేశంలో అనేక ప్రధాన నగరాలతోపాఉట ప్రపంచ మంతా వ్యాప్తి చెందరాన్నరు. దేశ విదేశాల నుంచి 3000 మంది పూర్వ విద్యార్థులు ఈ ఉత్సవాలకు హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు, కెజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ పి.ఆశోక్, ప్రొఫెసర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న శ్రీకాకుళం జిల్లా నుంచి ఇచ్ఛాపురం

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఈనెల 26న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి తొలివిడత సామాజిక సాధికార బస్సుయాత్ర సమీక్ష సమావేశ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నర్తు రామారావు నారప్ప రెడ్డి, సమన్వయకర్త పిరియా సాయిరాజ్, మునిసిపల్ చైర్మన్ లు కార్పొరేటర్‌లు, ఎంపీటీసీ జెడ్పీటీసీలు పాల్గొనడం జరిగింది.

## అన్ని విధాల అభివృద్ధిపథంలో మహా విశాఖ

### జివిఎంసి కమీషనరు "వర్మ" సారధ్యంలో పరుగులు -ప్రగతి, పారదర్శకత, పనితనమే పరమావధిగా పరిపాలన -వినూత్న విధానాలతో సంస్కరణలు

గోపాలపట్నం, అక్టోబరు 24, ప్రభాతవార్త

సిఎం సాయికాంత్ వర్మ... ఇప్పుడు ఈ పేరు వింటే అలక్ష్యం వహించే అధికారులకు, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందికి హడల్. టెక్నాలజీని వినియోగించుకుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మెరుగైన పనితనానికి కేరాఫ్ అండ్రస్‌గా మారిన జివిఎంసి కమీషనరు విశాఖ మహా నగరాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్నారు. ముఖ్యంగా స్థానిక సదుపాయాల కల్పనతో పాటు సుందరీకరణ, సంక్షేమ పథకాల అమలుతీరు, సమయపాలన వంటి అంశాలలో తనదైన ముద్ర వేస్తు విశాఖను జాతీయ స్థాయిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దే ప్రక్రయకు నడుంబిగించారు.

### ప్రచారం తక్కువ - పనితనం ఎక్కువ

సాధారణంగా ఇంత చేస్తే అంతగా ప్రచారం చేసుకునే నేటి రోజుల్లో జివిఎంసి కమీషనరు ఇందుకు విరుద్ధంగా వ్యవహారిస్తుంటారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మితభాషిగా పేరుపడ్డ సాయికాంత్ వర్మ పనితనంలో మాత్రం ఖచ్చితత్వాన్ని పాటిస్తారన్న వాఖ్యానాలు వినవస్తున్నాయి. ప్రతి అంశంలోను పూర్తి అవగాహన కలిగి వుండి సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దీంతో కొందరు ఉన్నతాధికా రులు సైతం కమీషనరు వ్యవహార శైలిని అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్న వాదనలు వినవస్తున్నాయి.

### టెక్నాలజీకి పెద్దపీట...

పారిశుధ్యానికి ప్రాధాన్యతనివ్వాల్సిన జివిఎంసిలో గతంలో అనేక అవకతవకలు చోటుచేసుకునేవి. ముఖ్యంగా వాహనాల వినియోగం విషయంలో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. వీటికి చెక్ చెప్పే క్రమంలో ప్రతి వాహనానికి ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నియంత్రించే విధానానికి వర్మ శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా "సిటీ ఆపరేటివ్ సెంటర్"ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు జివిఎంసి పరంగా నగరంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై నియంత్రణ చేపడుతున్నారు. ప్రత్యేక విభాగాలకు సంబంధించి ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా పూర్తి స్థాయిలో పనులు క్రమపద్ధతిలో చేరేలా నియంత్రిస్తున్నారు.

### ప్రభుత్వ గృహాల పర్యవేక్షణ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే ప్రభుత్వ గృహాల నిర్మాణ పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించారు. వారి ద్వారా గృహాల నిర్మాణం ఏ దశలో వుందన్నది తెలుసుకుంటూ ప్రతి సోమవారం, శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. బేస్‌మెంట్ లెవెల్, లింటల్ లెవెల్, రూఫ్‌లెవెల్, స్లాబ్‌లెవెల్ వంటి దశలవారీ విధానాన్ని ప్రవేశపెట్టి నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తుండడం గమనార్హం.

### రోడ్లు పార్కుల అభివృద్ధి...

నగరంలోని రహదారుల అభివృద్ధి, పార్కుల సుందరీకరణలపై ప్రత్యేక దృష్టి సారించారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి మంజూరయిన 20 లక్షల ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వెచ్చించి ప్రగతి పనులు చేపడుతున్నారు. నగరంలోని పార్కుల సుందరీకరణకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసిన కమీషనరు సీతకొండ వంటి ప్రదేశాలను అందంగా తీర్చిదిద్దడం విశేషం

### కాంట్రాక్టర్లకు చేయూత...

పనులతో పాటు పనిచేసే కాంట్రాక్టర్లకు కూడా కమీషనరు చేయూతనందించడం గమనార్హం. బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్టర్లను గుర్తించి వారికి వివిధ పథకాల ద్వారా మంజూరయ్యే నిధులను కొంత మేర అందించి వారిని ప్రోత్సహిస్తూ తద్వారా పనులను పూర్తిచేయిస్తుండడం అభినందనీయం.

### ప్రత్యేక స్పందన కార్యక్రమాలు...

అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా విమర్శలు అందుకుంటోన్న జివిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగాన్ని నియంత్రించేందుకుగాను శుక్రవారం ప్రత్యేకంగా స్పందన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందినట్టు ధృవీకరిస్తేనే సమస్య లేదా ఫిర్యాదు పూర్తియినట్టుగా గుర్తింపు పొందే విధానం అవినీతి అధికారులకు మింగుడు పడని సమస్యగా మిగిలిపోయిందంటే కమీషనరు ఎంతగా పారదర్శకతను అమలు చేస్తున్నారన్నది అర్థం అవుతుంది. ఇటీవలి కాలంలో పలుమార్లు నగరానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ కార్యదర్శి వంటి ఉన్నతాధికారులు జివిఎంసి కమీషనరు పనితీరు పట్ల పూర్తి సంతృప్తిని బాహాటంగానే వెలిబుచ్చడం గమనార్హం. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ఉత్తమ నగరపు ఓటింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో వున్న విశాఖ రానున్న కాలంలో మరిన్ని అవార్డులు అందుకోవడంలో కమీషనరు సాయికాంత్ వర్మ మార్కు ఖచ్చితంగా వుంటుందనడంలో అతిశయోక్తి వుండదు.

## నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ..

విశాఖపట్నం, అక్టోబర్ 24,ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు కార్పొరేటర్ ప్రైవేట్ విద్యనందిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక బీఏఎస్ పథకం రద్దు చేస్తూ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు తీరని ద్రోహం చేశారని మాజీ మంత్రి ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 1995లో తెదేపా హయాంలో బీఏఎస్ పథకం తీసుకొచ్చారు. ప్రతిభావంతులైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులను గుర్తించి జిల్లాల వారీగా పేరున్న కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ పథకాన్ని ద్వారా విద్యను అందించేది ...హాస్టల్ సౌకర్యాలు తీసికున్నావారికిరూ. 30వేలు డేస్కాలర్సు రూ. 20వేలు చొప్పున ఒక్కో విద్యార్థి తరపున ప్రైవేటు బడులకు 2014–19మధ్య చంద్రబాబు ప్రభుత్వం యాజమాన్యాలకు చెల్లించింది లక్షల మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఈ పథకం అండగా నిలిచింది. జగనన్న తుగ్లక్ నిర్ణయాల వలన అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని నిలిపేయాలని మెమో జారీ చేసి42వేల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకోవాలని చూసారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కార్పొరేట్ ప్రైవేట విద్యకు దూరం చేద్దామనుకున్నారు. అదేవిధంగా చంద్రబాబు హయాంలో బీసీల కోసం అమలు చేసిన 29, మైనార్టీఈలవి 11, రైతులవి 13, మహిళలవి 10, మొత్తం 120 పథకాలు రద్దు చేశారు అని అన్నారు. వైకాపా సర్కార్ ప్రజల మద్దతు పూర్తిగా కోల్పోయింది రాష్ట్రం లో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయి రాష్ట్రంలో పథకాలు రద్దులు కూల్చివేతలు తప్ప ఏ చేసారో కూడా చెప్పుకోలేని పరిస్థితి లో వైకాపా సర్కారు ఉందన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అవలంబించిన ఏ ప్రభుత్వం నిలబడలేదు. అన్నీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలే ఉన్నతమైన న్యాయస్థానాలు చివాట్లు ముట్టికాయలు వేస్తున్న మీ తీరు మారలేదు కానీ 2024 లో ప్రజా ఆగ్రహ తీర్పుతో మీ ప్రభుత్వం కూలడం తథ్యం మీ తీరు మారడం తథ్యం జగన్మోహన్‌రెడ్డి అని ఆక్షేపించారు.

## ఎంపీ జీవీఎల్ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ

7వ పేజీ తరువాయి..

రాష్ట్ర విభజన తరువాత కూడా ఏపీ రాష్ట్రంలో వుండవల్సిన కేంద్ర ప్రభుత్వ సంస్థలు అనేక బ్యాంకులు ఇప్పటికే హైదరాబాద్ కేంద్రం గానే పని చేస్తున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి వివరాలు కోరగా జీవీఎల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ బ్యాంకు ఇతర బ్యాంకుల రాష్ట్ర ప్రముఖల కార్యాలయాలు ఆర్‌బిఐ, సిడ్బి నాబార్డ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఎన్కమ్ టాక్స్ వంటి సంస్థల ప్రధాన రాష్ట్ర కార్యాలయాలు ఇప్పటికే హైదరాబాద్ నుంచి కొనసాగుతున్నాయని వివరించారు. ఈ విషయంలో తాను వెంటనే తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అనేక పారిశ్రామిక నగరాలు మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల వంటి ప్రాజెక్టులు రాష్ట్రానికి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వాటని త్వరితగతిని నిర్మించాలని ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రి ని అభ్యర్థించడం జరిగింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం చోరవ తీసుకోవాలసి ఉంటుందని మంత్రి తెలిపారు. చర్చించిన అంశాల్లో ఎంఎస్ఎంఇ రంగ పరిశ్రమలకు బ్యాంకుల ద్వారా ఎక్కువగా రుణసదుపాయం కల్పించాలని వారికి రావాల్సిన బకాయిలు నిర్ణీత కాలంలో వచ్చేలా సహకరించాని పారిశ్రమిక ప్రతినిధుల ద్వారా కోరడం జరిగింది. జీవీఎల్ వినతి మేరకు ఆయా వ్యాపార వర్గాలకు చెందిన వివిధ సంస్థలు వారికి కేంద్రం నుంచి కావలసిన సహాయాలపై కూలంకషంగా చర్చించిన కేంద్ర ఆర్థిక మంత్రి వారి సమస్యలున్నింటిని సావధానంగా విని వారి సలహాలు కూడా తీసుకొని వాటిని పరిశీలించి తగిన విధంగా పరిష్కరిస్తాననీ హామీ ఇచ్చారు. దాదాపు గంట పాటు జరిగిన ఈ సమావేశం ఏర్పాటు చేసినందుకు అన్ని పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఎంపీ జీవీఎల్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## దుర్గాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

జగదాంబ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



విశాఖ వన్‌టౌన్ కురుపాం మార్కెట్‌ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న వాసవిదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు అయిన మంగళవారం నాడు అమ్మవారిని దుర్గాదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించినట్టు ఆలయ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, గ్రంధి రామ కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోతెల్లవారు జామున అమ్మవారి మూలవిరాట్‌కు పాలు,పెరుగు గంధం తేనె వంటి 108 రకాల ద్రవ్యాలు, వివిధరకాల సములతో ప్రే్యక అభిషేకం గావించి అమ్మఎరిని వివిధ రకాల ఊలతో, 108 స్వర్ణ పుష్పములతో నివేదన గావించారు. అనంతరం దేవస్థాన ఆస్థాన మండపంలో దేవస్థానం ప్రధాన అర్చకులు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో మహాచండి యాగం జరిపించారు. భక్తులందరికి ప్రసాదం అందచేసినట్టు కోశాధి కారి సుగ్గుశివకుమార్ తెలిపారుసాయంత్రం దేవాలయ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్లు పూసర్ల సురేష్‌కుమార్, సుగ్గు అరుణ్‌కుమార్, దోమా వెంకటసతీష్ కుమార్,కంకటాల సతీష్ దేవస్థాన మహిళా విభాగం సభ్యులు కట్టుమూరి ప్రసన, కుంచం సత్యవతి, పి.సుజాత, ఎస్.శైలజ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కలగకుడా చర్యలు తీసుకున్నారు.రేపు బుధవారంనాడు దేవాలయంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవి విగ్రహ ఉద్వాసన మధ్యాహ్నం పేదలకు అన్నదానం సాయంత్ర మేళ తాళాలతో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ఇస్కాన్‌లో 50అడుగుల..

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

సాగర్ నగర్‌లో ఇస్కాన్ దేవాలయంలో అంగరంగా వైభవంగా దసరా పండుగ మహోత్సవమలు నిర్వహించారు.సాగర్ నగర్ ఇస్కాన్ లో ఘనంగా దసరా వేడుకలు, ప్రత్యేకమైన ఫైర్ క్రాకర్స్ షో సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ చేతుల మీదుగా 50అడుగుల రావణని దిష్టిబొమ్మను విల్లు వేసి దగ్ధం చేశారు. అనంతరం ఫైర్ క్రేకర్ షో, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ దుష్ట శిక్షణ శిష్ట రక్షణ లో భాగంగా రావణుని సంహరించిన ఘనమైన రోజు విజయదశమిని వంశీ అన్నారు. ఈకార్యక్రమంలో సాంబాదాసు, విజయ్, ఫణి ప్రభు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి మహోత్సవాల్లో ...

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

అనకాపల్లిలో దేవి నవరాత్రుల మహోత్సవాలో స్థానిక గవరపాలెంలో నవరాత్రి ఉత్సవాలలో బాలీవుడ్ నటుడు సోను సూద్ మంగళవారం రాత్రి దేవి నవరాత్రి కార్యక్రమాలలో హల్‌ఛల్ చేశారు. ముగింపు కార్యక్రమంలో నగర ప్రజలతో కలిసి అమ్మవారి ఊరేగింపులో భక్తులను ఉత్సహాపరిచారు.

## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు



ప్రభాతవార , విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...



సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....



ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.



### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి– అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్‌గా రూపొందించడానికి ఏపీ పర్యాటక మంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.



పట్నం మాణిక్యంతో మాట్లాడుతున్న మంత్రి హారీశ్‌రావు

# సంగారెడ్డి నియోజకవర్గంపై గులాబీ జెండాను ఎగరేస్తాం

## ● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హారీశ్‌రావు

**హత్నూర, అక్టోబరు 24, ప్రభాతవార్త:** రాబోయే శాసన సభ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంపై గులాబీ జెండాను ఎగవురవేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డి మండలం ఫసల్‌వాదీలోని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం నివాసానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలపిట్ట లాంటి వారని అన్నారు. రాదనుకున్న తెలంగాణను తెచ్చి దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ చేతిలోనే సుభిక్షంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులు ఒకవైపు, తెలంగాణ ద్రోహులు మరోవైపు జరుపుతున్న పోరాటంలో ప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయడానికి ముందుకు రాకుండా పారిపోయిన రేవంత్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డిలకు తెలంగాణను పాలించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రశ్నలు అడిగినప్పుడు వారిని క్రూజర్ వాహనంలో కర్ణాటక తీసుకెళ్లి అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులను చూపించాలని సూచించారు. అక్కడ వ్యవసాయానికి మూడు గంటలే కరెంట్ సరఫరా అవుతుందని, త్రాగునీరు కూడా కరువైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు లేదు, కర్ఫ్యూ లేదని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అధిక పెట్టుబడులు వస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలిడేలు ఉండేవని గుర్తు చేశారు. డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యంకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని, ఆయన సేవలను ఉపయోగించుకుంటామని మంత్రి హరీష్‌రావు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అండగా ఉంటామని పట్నం మాణిక్యం భరోసా ఇచ్చారని మంత్రి హరీష్‌రావు వివరించారు. ఆయన వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు ఐసీ మోహన్, బీరయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

# జగన్ సర్కార్‌ను సాగనంపుతాం

≫ కు భద్రత, సంక్షేమం, అభివృద్ధి కావాలన్నారు. రెండు పార్టీల మధ్యఉండే క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరిం చుకుంటామని, ఉమ్మడి కార్యాచరణపై మరో వారం, పది రోజుల్లో స్పష్టత ఇస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

**విజయం దశమి రోజున రాష్ట్రానికి మేలు చేసే కలయిక ఇది: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్:** విజయ దశమి రోజున టిడిపి- జనసేన కలయిక రాష్ట్రానికి మేలు చేయనుందని, వచ్చేది టిడిపి- జనసేన ప్రభుత్వమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. 2014లో రాజధాని కూడా లేని నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపించేందుకు సమర్థుడైన నాయకుడు కావాలని పవన్ కళ్యాణ్ అని కండిషనల్‌గా టిడిపికి మద్దతు ఇవ్వగా ప్రభుత్వం ఏర్పడి, అనేక సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టిడిపి-జనసేన మరోసారి కలిసి సాగాలని నిర్ణయించుకున్నాయని ప్రకటిం చారు. నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో సామాజిక అన్యాయం జరిగిందన్నారు. వైసిపి పాలకులు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీలకి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో బీసీ వర్గాలను వేధిస్తున్నారని, బీసీలకు రావాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారు. దళిత డాక్టర్ సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకూ ఎందరో ఎస్సీలని వైకాపా సర్కారు వెంటాడి వేధించి చంపేసిందన్నారు. ఎస్సీలకు రావాల్సిన 26 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారని ఆరోపించారు. ఇస్లాంలో ఆత్మహత్య పాపం అని, వైసిపి నేతల వేధింపులు తాళ్లలేక ముస్లిం సోదరులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర కరువుతో 34 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినా రైతులన్ని ఆదుకునే చర్యలు సర్కారు తీసుకోలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రభుత్వం చేతకానితనం కనిపిస్తోందన్నారు. ప్రాజెక్టులు మూలన పడ్డాయని, మిగులు జలాలు సముద్రంలో కలిశాయని, రైతు ఆత్మహత్యల్లో ఏపి 3వ స్థానలంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డీజిల్ పెట్రోల్ ధరలు, కరెంటు చార్జీలు, పన్నులు విపరీతంగా పెంచేసి ప్రజలపై మోయలేని భారం వేశారని లోకేష్ మండిపడ్డారు. అధికారంలోకి వస్తే 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన జగన్, సీఎం అయ్యాక ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఉద్యోగాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వేధిస్తున్నారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అరాచక సర్కారుపై ప్రజల తరుపున పోరాడేందుకు టిడిపి-జనసేన కలిశాయని, నవంబరు 1న ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఓటరు జాబితాపై అక్రమాలపై క్షేత్రస్థాయిలో ఉమ్మడిగా పరిశీలన ఉంటుందన్నారు. నవంబర్ 1 నుంచి ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రకటించి, ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, అరాచక వైసిపి పాలన నుంచి ప్రజలను రక్షించాలని, రాష్ట్రాభివృద్ధి కోసమే కలిసి పోరాటం చేయాలని 3 తీర్మానాలు చేశామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల తర్వాత టిడిపి- జనసేన ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబరు 24, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 70కిపైగా స్థానాలు సాధించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్, వేపలసింగారంలలో పార్టీలో పలువురు చేరికల సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన త్యాగాల పార్టీ కాం గ్రెస్ అన్నారు. రాష్ట్రంతోపాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి భారీ సీట్లతో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. కెటిఆర్ తదితరులు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం వారి స్థాయికి తగదన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే మానిఫెస్టోలో పేర్కొన్న 6 సంక్షేమ పథకాలను మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయించి అమలు చేయడం జరుగుతుందన్నారు.

కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, కుటుంబ పాలనకు నిలయంగా మారిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే సైదిరెడ్డి అవినీతి సొమ్ముతో 300 ఎకరాలు సంపాదించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, నిరుద్యోగులు కెసిఆర్, కెటిఆర్, సైదిరెడ్డి బైబై, కాంగ్రెస్‌కు జైజై ప్రచారాలతో పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు సాముల శివారెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, ఈడ్పుగంటి సుబ్బారావు, తన్నీరు మల్లికార్జున్, నిజాముద్దీన్, అరుణ్ కుమార్‌దేశ్‌ముఖ్, మంజునాయక్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

# 'కోడ్' ఉన్నప్పటికీ.. రెవెన్యూ కలాపాలు యథాతథం

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ రెవెన్యూ కార్యాకలాపాలు యథాతథంగా జరుగుతున్నాయి. కోడ్ అమలులోకి రావడంతో ఈ శాఖతో సంబంధం ఉన్న రోజువారీ కార్యకలాపాలు కొనసాగుతాయా? లేదా? అనే అనుమానం సాధారణ ప్రజలలో నెలకొంది. ఏయే పథకాలకు కోడ్ వర్తిస్తుంది? వేటికి వర్తించదు? అనే అంశంపై లబ్దిదారులతో పాటు ఆ పథకాలను అమలు చేసే అధికారుల్లోనూ గందరగోళం నెలకొంది. గతంలో ఉన్న పథకాలే అయినప్పటికీ ఆ పథకం కింద కొత్తగా లబ్దిదారులను ఎంపిక చేసే

**అమలులో ఉన్న పథకాలు కొనసాగింపు**

**స్పష్టం చేస్తున్న ఉన్నతాధికారులు**

వెసులుబాటు ఉండదు. కానీ, ఈ కోడ్ సాకుగా చూపి పాత పథకాలుతో పాటు ఇప్పటికే లబ్దిదారులకు సంబంధిత మొత్తాన్ని మంజూరు చేసే విషయంలో ఆయా శాఖల అధికారులు అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే, రెవెన్యూ సిబ్బంది ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు తప్ప మిగతా రోజు వారీ కార్యకలాపాలలో ఎలాంటి మార్పు ఉండదని ఆ శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా కుల, ఆదాయ, నేటివిటీ వంటి ధ్రువీకరణ పత్రాల మంజూరు, ధరణి దరఖాస్తుల పరిష్కారం వంటివి కోడ్ కారణంగా ఆగిపోవని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అములులో ఉన్న జీవో 58, 59ల ద్వారా భూముల క్రమబద్ధీకరణ కూడా ఆగదని పేర్కొంటున్నారు. అలాగే, గృహ నిర్మాణానికి సంబంధించి కూడా ఒక విడత నిధులు మంజూరైన లబ్దిదారునికి రెండో విడత నిధుల మంజూరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కూడా అధికారులు చెబుతున్నారు. మరోవైపు, ప్రస్తుతం సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉంది. ఈ విషయంలో కూడా ఆ శాఖ అధికా రులలో కొంత సందిగ్ధత నెలకొంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందే తడవుగా పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ పథకం అమలు విషయంపై నిర్ణయాధికారాన్ని పూర్తిగా ఆయా జిల్లాల కలెక్టర్లకు వదిలేశారు. దీంతో కొన్ని జిల్లాల కలెక్టర్లు గొర్రెలను పంపిణీ చేయవద్దని ఆదేశాలు జారీ చేస్తుండటంతో ఆయా జిల్లాల్లో గొర్రెల కొనుగోళ్ల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పశు సంవర్ధక శాఖ అధికారులు వెనక్కు వచ్చేస్తున్నారు. మరికొన్ని జిల్లాలలో మాత్రం కోడ్ అమలులోకి వచ్చిన తరువాత కూడా యధావిధిగా కొనుగోళ్లు జరుపుతుండటం గమనార్హం. కాగా, 2018 ఎన్నికల సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత కూడా ఈ పథకం యధావిధిగా అమలు కావడం గమనార్హం.

# రూ.2లక్షల పరిహారం

≫ తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కమీషన్ ఆదేశించిందన్నారు. భాధిత ముగ్గురు మహిళలో ఒకరైన రాచూరి దుర్గ అనే మైనర్ బాలికను ఇంటికి తీసుకెళ్ళి కులం, మతం పేరుతో దాడికి పాల్పడటం ఏ సభ్యసమాజం స్వాగతించదని, ఆమెకు చికిత్స అనంతరం ప్రభుత్వం తరపున అవుట్ సోర్సింగ్ ఉదో ్యగం కల్పిస్తున్నామన్నారు. దీనితో పాటు రాచూరి దుర్గ, కోనేటి పద్మ, తుమ్మా రమణఅ ముగ్గురు మహిళలకు స్థిర నివాసం ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హామీనిచ్చారు. దాడిలో గాయపడిన మహిళలకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున పరిహారం జిల్లా కలెక్టర్ ద్వారా అందించనున్నామని, ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున తక్షణ సాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేసిందని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వాలు చేయని సాహసోపేత నిర్ణయం సిఎం జగన్మోహనరెడ్డి తీసుకున్నారని, వారి ఆశయాలకనుగుణంగా పనిచేస్తూ గిరిజన ముగ్గురు మహిళలపై దాడికి పాల్పడిన భాధ్యులపై తగిన చర్య తీసుకొని భాధితులకు తగిన న్యాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు ఏ గిరిజన వ్యక్తికైనా ఎలాంటి ఆపద వచ్చినా కుల, మత ప్రాంత పార్టీలకతీతంగా ఎస్టీ కమీషన్ అండగా ఉంటుందన్నారు. భాధితులకు న్యాయం చేయడంలో అలసత్వం ప్రదర్శించడంతో పాటు వారిపై దాడి చేసిన స్థానిక ఎస్సై, మహిళా కానిస్టేబుల్‌పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కూలికి ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించేది లేదని, అట్టి వారిని చట్ట ప్రకారం ప్రభుత్వ చర్యలు తీసుకొని శిక్షిస్తుందన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి దూర్జటి, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, జిల్లా యానాది సంఘాల అధ్యక్షులు శ్రీనివాసరావు, వివిధ గిరిజన దళిత సంఘాల నాయకులు తదితరులు వీరి వెంట ఉన్నారు.

# పెండింగ్ 10 స్థానాలకు 2 రోజుల్లో బి-ఫారాలు

**అలంపూర్‌లో అబ్రహాంకు, నర్సాపూర్‌లో మదన్‌రెడ్డికి టిక్కెట్లు లేనట్లే?**

**రోజూ బిఆర్ఎస్‌లోకి చేరికలు ఉండాలని నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** అభ్యర్థులను మారుస్తారన్న గందరగోళం ఉండకూడదన్న ఉద్దేశంతో... నోటిఫికేషన్‌కు చాలా రోజుల ముందే బీ ఫారాలు ఇచ్చిన బిఆర్ఎస్... పది స్థానాలను మాత్రం పెండింగ్‌లో ఉంచింది. గతంలో ప్రకటించని మల్కాజిగిరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడికి బిఫారాలు ఇచ్చిన గులాబీ పార్టీ... నర్సాపూర్, గోషామహల్, నాంపల్లిలో మాగ్రం సస్పెన్స్ కొనసాగిస్తోంది. నర్సాపూర్‌లో మదన్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి మధ్య సయోధ్య కుదరడం లేదు. గోషామహల్ బిజెపి అభ్యర్థి ఖరారు కావడంతో... ఒకటి, రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నాంపల్లిలో ఎంఐఎం. కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ ఉండనుండటంతో... కాంగ్రెస్‌ను దిద్బుతీసేలా అభ్యర్థిని ఖరారు చేసే వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఎంఐఎం సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న చార్మినార్, యాఖత్‌పురా, చంద్రాయణగుట్ట, కార్వాన్, మలక్‌పేట, బహదూర్‌పురాకు అభ్యర్థులు ప్రకటించినప్పటికీ... ఇంకా బీఫారాలు ఇవ్వలేదు. అలంపూర్‌పై బిఆర్ఎస్‌లో ఉత్కంఠ నెలకొంది. హైదరాద్‌లో మినహా రాష్ట్రమంతటా ప్రకటించిన అభ్యర్థులకే బీఫారాలు ఇచ్చిన కెసిఆర్... అలంపూర్ ఒక్కటి మాత్రం పెండింగ్‌లో పెట్టారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకే టికెట్ ఖరారు చేసినప్పటికీ... బీఫారం ఇవ్వకపోవడంతో.. అభ్యర్థిని మార్చవచ్చునన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తనకే బీఫారం ఇవ్వాలని అబ్రహం కోరుతుండగా... తన అనుచరుడు విజయుడు లేదా మరొకరికి ఇవ్వాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పట్టుబట్టుగుతున్నారు. తనకు లేదా తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని మంద జగన్నాథం అడుగుతున్నారు. ఒక దశలో అబ్రహం, మంద జగన్నాథం ఒక్కటై తమరిలో ఎవరికి టికెట్ ఇచ్చినా ఫరవాలేదని, చల్లా వెంకట్రామిరెడ్డి అనుచరుడు విజయుడుకు మాత్రం ఎట్టిపరిస్థితిలో టిక్కెట్ ఇవ్వొద్దని లేదంటే తాము సహకరించలేమని అధిష్ఠానం ముందు వాదనలు వినిపించారు. ఇదిలా ఉండగా, గెలుపు లక్ష్యంగా సమీకరణలను పరిశీలిస్తున్న ఒకటి, రెండు రోజుల్లో బీఫారాల పంపిణీని పూర్తచేసే అవకాశం ఉంది.

ఇతర పార్టీల నుంచి నేతల చేరికలను మరింత ప్రోత్సహించేందుకు బిఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రోజూ చేరికలు ఉండేలా చూడాలని శ్రేణులకు పార్టీ అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. బిఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నందున... కౌంటర్‌గా ఇతర పార్టీల నుంచి చేర్చుకునేలా జాగ్రత్త పడుతోంది. ఇతర పార్టీల్లో అసంతృప్తులకు గాలం వేయడంతో పాటు... ఉద్యమం సమయంలో చురుగ్గా ఉండి తర్వాత వెళ్లిన వారిని తిరిగి సొంతగూటికి ఆహ్వానిస్తున్నారు.

### పట్టుబడిన సొమ్మును తిరిగి పొందేందుకు

# జిల్లాల్లో గ్రీవెన్స్ సెల్

## హైదరాబాద్ కేంద్రంగా ఐటి నిఘా..

## 48 గంటల్లో నగదు వాపస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. సరైన పత్రాలు ఏని అక్రమ నగదు, బంగారాన్ని భారీగా సీజ్ చేస్తున్నారు. ఎవరి వద్దనైనా రూ.50వేలకు పైగా నగదు, 10 గ్రాములకు పైగా బంగారం కనిపిస్తే స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే, ఈ తనిఖీలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈసీ స్పందించింది. బాధితులు సదరు సొమ్మును తిరిగి పొందేందుకు ప్రతి జిల్లాలోనూ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసింది. పోలీసుల తనిఖీల్లో చిక్కిన నగదు, బంగారు ఆభరణాల యజమానులు ఈ సెల్ చైర్మన్‌ను సంప్రదించి సరైన ఆధారాలు సమర్పిస్తే 48 గంటల్లోనే నగదు, బంగారాన్ని తిరిగి ఇచ్చేస్తారు. అయితే, వీటి విలువ రూ.10లక్షల్లోపు మాత్రమే ఉండాలి. అంతకు మించితే ఆదాయ పన్ను శాఖ అధికారులకు వివరాలు వెల్లడించాలి. వారు చట్టపరమైన అంశాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో రోజుకు ఇలా పదికి పైగా సమస్యలను అధికారులు పరిష్కరిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల వేళ నగదు, మద్యం, మత్తు పదార్థాలు వెల్లువలా ప్రవహిస్తున్నాయి.

ఎన్నికల నగదు కొదవ లేదని ఆదాయ పన్ను శాఖ అంచనా వేస్తోంది. గడిచిన 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధికంగా రూ.103 కోట్ల నగదును సీజ్ చేయడమే ఎక్కువ అనుకున్నారు. కానీ, ఈ ఏడాది ఎన్నికల్లో షెడ్యూల్ మాత్రమే వెల్లడి కాగా, నోటిఫికేషన్‌కు ముందే రూ.300 కోట్లకు పైగా సీజ్ చేశారు. దేశంలోనే అత్యధిక ధన ప్రవాహం, నగదు పంపిణీ ఈ రాష్ట్రంలోనే ఎక్కువగా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో ఎన్నికలు ఖరీదైన వ్యవహారంగా మారాయని, ఎన్నికల నాటికి సీజ్ చేసిన నగదు ఎంత మొత్తానికి చేరుతాయోననే అనుమానాలు ఐటీ శాఖ వ్యక్తం చేస్తోంది. ఎన్నికల వ్యయం, నగదు వ్యవహారాలు, నగదు ఉపసంహారణ వంటి అంశాలు పరిశీలనకు కేంద్ర ఐటీ శాఖ హైదరాబాద్‌లోని అదనపు డైరెక్టర్ నేతృత్వంలో నిఘాను తీవ్రం చేసింది. బ్యాంకుల నుంచి అధిక మొత్తాల్లో నగదు ఉపసంహారణ, నగదు ఎక్కువగా తరలుతున్న ప్రాంతాలపై ఆరా తీస్తున్నారు. అదే విధంగా స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు, బంగారం, వెండి క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలిస్తూ నిఘా తీవ్రతరం చేశారు. కట్టడిలో భాగంగా కంట్రోల్ రూం ఏర్పాటు, సరిహద్దులో నిఘా, ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలను విస్తృతం చేశారు.

తనిఖీల్లో బంగారం, నగదును పోలీసులు పట్టుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచి కేసు నమోదు చేస్తారు. ఆ సమాచారాన్ని సంబంధిత యజమానులకు తెలియజేస్తారు. ఈ వివరాలను సంబంధిత నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆదాయపు పన్ను అధికారులకు పంపిస్తారు. వీటిని తిరిగి పొందాలనుకునేవారు పోలీస్ కేసు వివరాల పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చూపించాలి. అక్కడి అధికారులు గ్రీవెన్స్ సెల్‌కు బదిలీ చేస్తారు. అనంతరం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ చైర్మన్‌ను కలిస్తే కేసు వివరాలు, ఆధారాలు స్వీకరిస్తారు. దీనికి సంబంధించిన ఓ రశీదు ఇస్తారు. అనంతరం తమ సెల్ అధికారులు ఫోన్ చేసినప్పుడు రావాలని సూచిస్తారు.

# మేడిగడ్డ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మేడిగడ్డ పిల్లర్ కుంగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. డ్యాం సేఫ్టీ అధికారుల నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. కేసీఆర్ మానసపుత్రికైన కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ 20వ పిల్లర్ కుంగుబాటుపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నాణ్యతా లోపాల వల్ల నష్టం, తదితర వాస్తవాలను

**బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి**

**సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

ప్రజలకు బహిర్గతం చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు. అధికారుల నివేదిక ఆధారంగా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 48 పిల్లర్లతో నిర్మాణం చేశారని తమ్మినేని గుర్తు చేశారు. ప్రారంభించిన మూడు సంవత్సరాలలోనే రికార్డు స్థాయిలో నిర్మాణం పూర్తిచేసి దేశంలోనే ప్రతిష్టను స్వతంతం చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వడమే కాకుండా మరో 17 లక్షల పాత ఆయకట్టును స్థిరికరించడానికి ప్రణాళికను రూపొందించారని గుర్తుచేసిన తమ్మినేని.. ప్రాజెక్టు నిర్మాణం జరిగిన సంతోషం ముణ్ణాళ్ల ముచ్చటగానే మారిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తయిన రెండు సంవత్సరాలకు గోదావరి వరదలు రావడంతో ఇదే బ్యారేజీలోని 7 పంపులు నీటి మునిగాయని గుర్తు చేశారు. వారి రిపేర్లు, నష్టం ఎవరు భరించాలని మీమాంస ముందుకొచ్చిందని.. ఆ సంఘటన మరవకముందే మూడో సంవత్సరంలో వరదలు తగ్గిన తరువాత 18 నుంచి 21 వరకు గల బ్యారేజీ పిల్లర్లు అడుగున్నర లోతు కు ంగిపో య ా య ని అన్నారు. వీటితోపాటు వివిధ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నా యన్నారు. పగుళ్లు, లీకేజీలు, పెచ్చులూడటం వంటివి కన్పిస్తు న్నాయని.. నాలుగేళ్ల నుంచి 8 ఏళ్లలోపు నిర్మాణం చేసిన ప్రాజెక్టులకు నాణ్యతా లోపాలు వెలుగుచూస్తుండటం ఆందోళనకరమని తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మొత్తం ప్రాజెక్టు పూర్తికాకముందే జరిగిన భారీ నష్టంపై సమగ్రమైన విచారణ జరిపించి.. వాస్తవాలను ప్రజలకు తెలియ జేయడంతో పాటు నష్టానికి బాధ్యులు ఎవరో ప్రకటించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో హక్కుల ఉల్లంఘన

≫ **దేశంలో ఉన్నామా?:** ఈ ఊరివాడు ఆ ఊరు వెళ్లటానికి కూడా ఆంక్షలా? అని ప్రశ్నించారు. ఈ జిల్లావారు ఆ జిల్లాకు వెళ్లకూడదా? అని నిలదీశారు. ఎందుకు అడ్డంకులు కల్పిస్తున్నారో తెలియటం లేదన్నారు. పుంగనూరు ఏరియా ఏమైనా పెద్దిరెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు.. శ్రీకాకుళం నుంచి పూంగనూరు మీదుగా కుప్పంకు సైకిల్‌యాత్ర చేస్తుంటే అడ్డుకోవటం తగదన్నారు. రౌడీతోదాడి చేయించటమా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. పుంగనూరు ఎస్పీ సంగనాచిలా మాట్లాడుతున్నారని, ఆయన రౌడీలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.. సుమోటోగా కేసు నమోదు చేశామని, చర్యలు తీసుకుంటామని చెప్పారని, ఇవా చర్యలు? అంటూనిలదీశారు.. రాజ్యాంగాన్ని ధిక్కరించే అధికారం మీకెవరిచ్చారని అన్నారు.. జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి తలుపు చెక్కతో టిడిపిని, తమలపాకుతో వైకాపాను కొట్టి ఇద్దరినీ కొట్టానని చెబుతున్నారని అన్నారు. ఎస్పీయాక్షన్‌ను మేం గర్హిస్తున్నామని, ఖండిస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలను కాపాడటంతో జిల్లా ఎస్పీ విఫలన అయ్యారని ఆరోపించారు.

**టిడిపి వారిని కార్యాలయానికి రానివ్వని డిజిపి:** డిజిపిగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు గడిచినా టిడిపి వారిని ఆయన ఏనాడూ ఆఫీసుకు రానీయలేదన్నారు. ఒక్క వినతి పత్రం కూడ తీసుకోలేదన్నారు. తాను 21న లేఖ రాస్తే రాలేదనటం ఏంటని, డిజిపి రాష్ట్రానికి కాదు, ప్రజలకు కాదు కేవలం వైకాపాకు మాత్రమే పనిచేస్తున్నట్టు తెలుస్తోందన్నారు. డిజిపిపై డిఓపికి ఫిర్యాదు చేస్తామన్నారు. 'నిజం గెలవాలి' యాత్రకు భువనేశ్వరి సిద్ధమయ్యారని, ఆమెయాత్రకు భద్రత కల్పించాలని రామయ్య కోరారు. మంత్రి రోజా హావభావాలు, ఆమె వ్యవహారశైలి, నవ్వు, చేష్టలు వెకిలిగా ఉన్నాయన్నారు. మంత్రిరోజా మాట్లాడే తీరు జుగుప్సాకరంగా ఉంటోందని అన్నారు. 14ఏళ్ల సిఎంగా పనిచేసిన చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై హేళనగా మాట్లాడారని, భువనేశ్వరి కాలిగోటికి కూడ రోజా సరితూగలేదన్నారు.

# విద్యుత్ సంస్థలో పోస్టుల భర్తీకి గడువు పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో లో ఉద్యోగాల భర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. జెన్‌కో లో 339 అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), 60 కెమిస్ట్ పోస్టుల నియామకాల భర్తీ చేసేందుకు ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

తొలుత ఇచ్చిన ప్రకటన ప్రకారం ఈ నెల 29వ తేదీ తుది గడువు ముగుస్తోంది. అయితే తాజాగా జెన్‌కలో ఏఈ, కెమిస్ట్ పోస్టుల భర్తీ గడువును సంస్థ అధికారులు పొడిగించారు. అర్హులైన అభ్యర్థులు నవంబరు నెల 10వ తదీ లోపుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించారు. ఇక దరఖాస్తులో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే వీటిని సరిదిద్దుకునేందుకు నవంబరు 14, 15 తేదీల్లో సవరించుకోవచ్చని తెలిపింది. డిసెంబరు 17వ తేదీన రాత పరీక్ష నిర్వహించనుంది.

# ఇంట్లో పనిమనిషిపై యజమాని అత్యాచారం

**నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు**

**అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ఓ విద్యాసంస్థకు అధిపతిగా ఉన్న వ్యక్తి తన ఇంట్లో పనిమనిషిపై అఘాయిత్యం చేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దళిత యువతి అయిన పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ అకాడమిక్ మాజీ చైర్మన్ మురళీముకుంద్‌ను పోలీసుల అరెస్టుచేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించడంతో చెంచల్ గూడ జైల్‌కు తరలించారు. అలాగే సెల్‌ఫోన్, పాస్‌పోర్ట్‌ను సీజ్ చేశారు. సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు నిందితుడు మురళీ ముకుంద్‌ను విచారించిన పోలీసులు.. మంగళవారం ఉదయం మళ్లీ విచారించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తరువాత నిందితుడిని నాం పల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12 మితలి కాలనీలో నివాసముంటున్న మురళీ ముకుంద్ అకడమిక్ చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. తన నివాసంలో పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడడమేకాకు ఎవరికైనా చెబితే యువతితో పాటు ఆమె తల్లిని కూడా చంపేస్తానని బెదిరించాడు.

# 'కోడ్' పేరుతో సామాన్యులను ఇబ్బంది పెట్టొద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** తెలంగాణలో ఎన్నికల నియామవళి అమల్లోకి వచ్చిన తర్వాత... తనిఖీల పేరుతో ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తోన్న తీరు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తెచ్చి పెడుతోందిన పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ అన్నారు. ఈ మేరకు ఆయన కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తెలంగాణలో ఎన్నికలకు సంబంధంలేని డబ్బు, బంగారాన్ని ప్రభుత్వ యంత్రాంగం ఏవిధంగా స్వాధీనం చేసుకుంటుందో వివరాలతో కూడిన లేఖను సీఈసీ రాజీవ్‌కుమార్‌కు రాశారు. ప్రభుత్వ యంత్రాంగం వైఖరితో సామాన్య ప్రజలు ఇబ్బందులు, మానసిక వేదనకు గురువుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రకటన, పోలింగ్ తేదీ మధ్య 51 రోజుల గడువు ఉండగా... వాహనాల తనిఖీల్లో ఎన్నికలతో ఎలాంటి సంబంధం లేని నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని పేర్కొన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు ప్రవాహాన్ని అరికట్టడమే ఈసీ ఉద్దేశమని తాము భావిస్తున్నట్లు తెలిపారు. నగతు సీజ్ చేసే ముందు ఎన్నికల కోసం ఉద్దేశించిందా? కాదా? అని నిర్ధారించుకోవాలని సూచించారు. 2018 ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకున్న సొమ్ములో 90శాతం తిరిగి

**సిఇసి రాజీవ్‌కుమార్‌కు రాష్ట్ర కాంగ్రెస్ లేఖ**

ఇచ్చినట్లు మీడియాలో చూశామని, అంటే వ్యక్తి తన డబ్బును తిరిగి పొందడానికి 50 రోజులకు పైగా వేచి చూడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వ్యాపార ప్రాంతాలు, వైన్‌షాపులు, బ్యాంకులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద తనిఖీలు నిర్వహించి డబ్బులు సీజ్ చేస్తున్నారని, ఆ తర్వాత ఎక్కడో తనిఖీ చేస్తుండగా దొరికినట్లు తెలియజేసే రశీదులు ఇస్తున్నారని ఆరోపించారు.

# టిఎస్ ఆర్టీసికి కాసుల వర్షం

## దసరా పండుగకు దాదాపు

## రూ.25 కోట్ల అదనపు ఆదాయం

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణలో దసరా పండుగ టీఎస్ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. దసరా సందర్భంగా సంస్థకు సుమారు రూ.25 కోట్ల భారీ అదనపు ఆదాయం సమకూరినట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ తెలంగాణతో పాటు ఏపీ, కర్నాటక రాష్ట్రాలకు ఈ ఏడాది 5500 బస్సులను నడిపింది. పక్కా ప్రణాళికతో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సర్వీసులు నడిపించడంతో ఆదాయం గణనీయంగా పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

## జై గోవిందా...

గరుగుబిల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

పార్వతీపురం పట్టణానికి చెందిన టిటిడిఎస్‌టి శాశ్వత ట్రస్టీ శ్రీ నంకా కనకరాజు, శ్రీదేవి దంపతులు టిటిడిఎస్‌టి నిర్మించనున్న నిత్య అన్నదానం భవనం నిర్మాణం నిమిత్తం లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. గ్రూప్‌లో ప్రకటించిన వెంటనే ముందుగా స్పందించి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినందుకు ట్రస్టుకు అభినందనలు జై గోవిందా.. అలాగే మరోక అసామ ఇ దేవసాథనం మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తోటపల్లి గ్రామం శ్రీ సీతం నాయుడు కుమారులు కిరణ్ యుఎస్ఎ, ప్రవీణ్ అన్నదాన బిల్డింగ్ నిర్మాణానికి 75 బస్తాల సిమ్మెంటు విరాళంగా ఇచ్చారు.

## సమాజం బాగుంటేనే మనమంతా బాగుంటాం : కోలగట్ల



విజయనగరం అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

సమాజం బాగుంటేనే మనమంతా బాగుంటామని, ప్రజాహితం కోసం అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న నగరంలోని శ్రీ విద్యాపీఠానికి సర్వదా రుణపడి ఉంటానని ఏపీ శాసనసభ ఉపసభాపతి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. స్థానిక పూల్‌బాగ్ వద్ద ఉన్న శ్రీ విద్యాపీఠాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఇక్కడ కొలువుదీరిన గాయత్రి మాతను దర్శించుకుని పూజలు చేశారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న దుర్గాదేవి ప్రత్యేక పూజలు, పంచాయతన ప్రయుక్త వంటి రుద్ర వన దుర్గా యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీటాధిపతి కోలగట్లకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ విద్యాపీఠం ద్వారా చేస్తునన ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రశంసించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా దుర్గాదేవి కుంకుమ పూజలు



శృంగవరపుకోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

దసరా నవరాత్రులు వేడుకలలో భాగంగా ఎస్.కోట దుర్గాదేవి ఆలయంలో తొమ్మిదో రోజు కావడంతో అమ్మవారు మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాు నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలతోపాటు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.కోటతో పాటు మండలంలో పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి మొక్కులు తీర్చుకునానరు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ ఏడాది దసరా పండుగ సోమ, మంగళవారం రెండు రోజుల పాటు జరుగు తుండటంతో కొంతమంది సోమవారం నాడు దసరా పండుగ వేడుకలు జరుపుకున్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.

## కోళ్ళ లలితకుమారి స్వగృహంలో పోలీసులు గృహ నిర్భందం



లక్కవరపుకోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కోళ్ళ లలితకుమారి స్వగృహంలో లలితకుమారి దంపతులకు ఎస్.కోట పోలీసులు గృహ నిర్బంధం చేశారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఎస్.కోట నియోజకవర్గంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోళ్ళలలితకుమారి ఆధ్వర్యంలో చేపడుతున్న బాబుతో నేను అనే కార్యక్రమం ఐదు నిముషాల పాటు వీధుల్లోకి వచ్చి సైకో పోవాలి అని రాసి ఉన్న పత్రాలను దమనం చేవద్దాం జగనాసుర దహనం చేద్దాం అనే కార్యక్రమాన్ని చేపడుతున్న నేపథ్యంలో లక్కవరపుకోట మండలం, ఎల్.కోట గ్రామంలో ఈ కార్యక్రమానికి వెళ్ళకుండా ముందుస్తు చర్యల్లో బాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు హౌస్ అరెస్టు చేసినట్లు ఎస.ఐ ముకుందరావు తెలిపారు. ఈ గృహ నిర్బంధాన్ని ఖండిస్తూ కోళ్ళ లలితకుమారి మాట్లాడతూ మంచి సాధించబోయే విజయానికి సంకేతం విజయదశమి పండుగ సైకో జగన్ అనే చెడుపై, మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయంగా ఈ దసరా పండుగ అని సెలబ్రేట్ చేసుకుందామన్న పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ విజయదశమి పర్వదినం సందర్బంగా ఈ కార్యక్రమాన్ని చేపడతామన్న సమంలో పోలీస్ యంత్రంగాన్ని వాడుకుని ఎక్కడికక్కడ టీడీపీ నాయకులు, కార్యకర్తలను గృహ నిర్బంధం చేయడాన్ని ఏమనాలని సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా ఈ సైకో జగన్ తాడేపల్లి కొంపలో ఉంటూ పసుపు రంగు చూస్తేనే భయం లేదంటూనే భయపడుతున్నాడని సీఎం జగన్ తీరుని ఎద్దేవా చేశారు. త్వరలోనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ ఓటు అనే ఆయుదంతో దీనికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## వాతావరణం అనుకూలించకపోవడంతో నష్టాలో పత్తి రైతులు



పాచిపెంట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని ఏడాది పత్తి రైతులకు వాతావారణం అనుకూలించకపోవడంతో పెట్టుబడులు కూడా రాక చేసిన అప్పులకు రైతు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని రైతులు వాపోయారు. వాణిజ్య పంటల్లో ఒకటైన పత్తి పంటను ఈ మండలంలో అదిక విస్తీర్ణంలో మెట్లు ఉండటం వల్ల రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో పత్తి పంటను నాటారు. ప్రతి యేటా పత్తి దిగుబడి వస్తుందని ఆశతో రైతులు పత్తి పంట వేసినప్పటికీ ఆ సమయంలో తరుచూ వర్షాలు కురవడంతో పాటు పంట భూముల్లో నీరు నిలిచిపోవడంతో పత్తి మొక్కలు ఎకబారి యువక బారి మొక్కలు మధ్య మధ్యలో మొక్కలు కూలిపోయి చనిపోవడంతో అదేవిధంగా దిగుబడి కూడా పత్తి తగ్గడంతో రైతులకు ఆశించినంత పంట దిగుబడి రాకపోవడం వల్ల పెట్టిన మదుపులు కూడా రాకపోవడంతో రైతులు అప్పుల పాలయ్యారు. సంబందిత అధికారులు స్పందించి పత్తి రైతుకు ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు. మండలంలో ఏడాది పత్తి సాగు 2650 ఎకరాలలో రైతులు సాగు చేస్తున్నట్లు గణాంకాలు చూపిస్తున్నాయి. కేవలం రైతులు వ్యవసాయంపై జీవనం సాగిస్తునన రైతాంగానికి ప్రకృతి అనుకూలించకపోతే వారి జీవనానికి అయ్యే ఖర్చులు కూడా అప్పుచేసి జీవించాల్సి వస్తుందని రైతులు తెలిపారు.

## ఘనంగా గాయత్రీ ప్రజ్ఞాపీఠం ప్రథమ వార్షికోత్సవం



కురుపాం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

కురుపాంలో నెలకొల్పిన మాతా భగవతీదేవి గాయత్రీ ప్రజ్ఞా పీఠం ప్రథమ వార్షికోత్సవాన్ని స్థానిక గాయత్రి పరివార్ సోమవారం నాడు ఘనంగా జరుపుకొన్నారు. గాయత్రి ప్రజ్ఞా పీఠంలో గాయత్రీ మాత ప్రాణ ప్రతిష్ట జరిగి సంవత్సరం అయిన సందర్భంగా 9 కుండీయ గాయత్రి యజ్ఞాన్ని నిర్వ హించారు. దసరా నర్రాతుల సందర్భంగా పూర్ణాహుతి నిర్వహించారు. వెయ్యి మంది భక్తులకు అన్నప్రసా దాలు పంచిపెట్టారు. స్థానిక పరివార్ ఆదినారాయణ, గురుమూర్తి శంకరరావు, బాస్కరరావు, చప్పటి వెంకటరమణ, మహేష్, తవిటినాయుడు తదితరులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## ప్రజా రక్షణభేరి బస్సుయాత్ర జయప్రదం చేయండి



సాలూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యపరిచేం దుకు ప్రజారక్ష రణబేరి పేరుతో ఈ నెల 30వ తేదీన సీతంపేట గిరిజన ప్రాంతంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నాయకత్వం లో బస్సు యాత్ర ప్రారంభమవు తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.వేణు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం సిఐటియు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సుయాత్ర ఈ నెల 31వ తేదీకి పట్టణానికి చేరుతుందని, సాలూరు, పాచిపెంట ప్రజలంతా యాత్రలో పాల్గొని జయప్రతం చేయాలని కోరారు. రాష్ట్రలో విభజన హామీలు నెవేర్చడంలో వైసిపి, బిజెపి విఫలమయ్యాయని అందువల్ల రాష్ట్రం లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, విద్యా, వైద్యం, మంచినీరు, రోడ్డు, తదితర ఇబ్బందులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా అదిక ధరలు, కంపెనీలు ప్రైవేటీకరణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకి దిగజారిపోతుందన్నారు. సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.వై.నాయుడు, ఎం.శ్రీనివాస్ మండల కమిటీ పట్టణ కమిటీ సభ్యులు రాముడు, ఇందు, గంగయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గ్రహణం కారణంగా 28న సాయంత్రం దేవస్థానం మూత

నెల్లిమర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానం ఈ నెల 28న మూత పడనున్నది. ఈ మేరకు దేవస్థానం ఇఒ బిహెచ్‌వివిఎస్ఎన్ కిషోర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 28న శనివారం రాత్రి ఒంటి గంట నుంచి అర్ధరాత్రి 2.30 గంటల వరకు రాహు గ్రస్త పాక్షిక చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని ఆ రోజు సాయంత్రం 5 గంటల నుంచి దేవాలయంలో స్వామి వారి దర్శనములు నిలిపి వేయనున్నట్లు తెలిపారు. గ్రహణం అనంతరం ఆదివారం ఉదయం దేవాలయం తెరవనున్నట్లు తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

### ఎపిఎస్ఆర్‌టిసి రీజనల్ చైర్‌పర్సన్ బంగారమ్మ



నెల్లిమర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని మండలంలోని కొండవెలగాడ సర్పంచ్, వైసిపి నాయకురాలు, ఎపిఎస్ఆర్‌టిసి విజయనగరం రీజనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ అన్నారు. ఆ గ్రామ పంచాయితీకి సంబంధించి 48 వేల రూపాయిలతో కొనుగోలు చేసిన రెండు చెత్త సేకరణ బండ్లను ఆమె సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పాలనను దగ్గరచేయాలనే ఉద్దేశంతోనే సిఎం జగన్మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను, వలంటీర్ వ్యవస్థను అమలుచేస్తున్నారని అన్నారు. గ్రామంలో పారిశుధ్యమెరుగుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఇంట్లో పేరుకుపోయిన చెత్తను మురుగు కాల్వల్లోనూ, రోడ్లపైన వేయకుండా పారిశుద్యకార్మికులు వచ్చినపుడు చెత్త బండ్లలో వేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి యర్ర రమణ, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'జగనాసుర దహనం'కు వెళ్లకుండా

### టిడిపి సీనియర్ నేతలు రవిశేఖర్, వనజాక్షి హౌస్ అరెస్టు



నెల్లిమర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం రాత్రి నెల్లిమర్లలో జరగాల్సిన మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమానికి వెళ్లకుండా పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షిలను వారి స్వగృహం వద్ద నెల్లిమర్ల పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నెల్లిమర్ల నగర పంచాయితీ క్లష్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి) తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజస్వామ్యం ఖూనీ అయిందని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా నిరసన తెలిపేందుకు వెళ్దామన్నా పోలీసులుతో అడ్డగింపు చర్యలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సువ్వాడ వనజాక్షి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నాయకులపై ఆంక్షలు విధించి అడ్డగింపుచర్యలు చేసినా ప్రజలను, చంద్రబాబు అభిమానులను అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో అట్టాడ శ్రీధర్‌తో పాటు మంగం శ్రీనివాసరావు, పాపునాయుడు తదితరులు పాల్గొన్నారు

## కక్ష సాధింపుతోనే చంద్రబాబుపై మానసిక హింస : టిడిపి నెల్లిమర్ల క్లష్టర్ ఇన్‌చార్జ్ శ్రీధర్



నెల్లిమర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త

కక్ష సాధింపుతోనే వైసిపి నాయకులు చంద్రబాబును జైలులో ఉంచి మానసికంగా వేధిస్తున్నారని నెల్లిమర్ల నగర పంచాయితీ టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి) ఆరోపించారు. బుజ్జి ఆధ్వర్యంలో నెల్లిమర్లలో సోమవారం రాత్రి వైసిపి ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. 'సైకో పోవాలి' అనే నినాదంతో ఉన్న చార్టులను పట్టుకుని నిరసన నినాదాలుచేశారు. ఈ సందర్భంగా అట్టాడ శ్రీధర్ (బుజ్జి) మాట్లాడుతూ చంద్రబాబు వయసునుకూడా పరిగణనలోనికి తీసుకోకుండా వైసిపి నాయకులు కుట్రతో వ్యవహరిస్తున్నారని అన్నారు. వైసిపి నాయకుల కుట్రలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, టిడిపి మహిళా విబాగం జిల్లాకార్యదర్శి లెంకహైమావతి, పార్టీ నాయకులు బయిరెడ్డి కళ్యాణ్, చందక శంకరరావు ,మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నెల్లిమర్ల, అక్టోబరు24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నెల్లిమర్ల నగర పంచాయితీ 2వ వార్డు వైసిపి నాయకుడు పైల మురళీ సూచించారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో యువకులు కొండపేటలో వైద్య శిబిరం కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ శిబిరం ఆవశ్యకత, ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడూ మెరుగైన, నాణ్యతతో కూడిన వైద్య సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలనేఉద్దేశంతోనే ఈ శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ శిబిరాలను సది వ్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అర్హులైన వారందరికీ ఉచితంగా శస్త్ర చికిత్సలుచేయడంతో పాటు ఉచితంగా మందులు కూడా అందజేస్తారని మురళి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయ బస్సుయాత్ర విజయవంతం చేయాలి : ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య



గజపతినగరం, అక్టోబరు 24 ప్రభాతవార్త

గజపతినగరంలోని మెంటాడ రోడ్డులో ఈ నెల 27న జరుగునున్న వైసిపి సామాజిక న్యాయ యాత్రలో భాగంగా మంత్రులు చేపట్టనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య అన్నారు. బస్సు యాత్ర రూట్‌ను, ప్రజలనుద్దేశించి మంత్రులు ప్రసంగించనున్న స్థలాన్ని ఆయన పార్టీ నాయకులు, ఎంఎల్‌సిలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ అమలు చేస్తున్న సామాజిక న్యాయం గురించి ప్రజలకు సమగ్రంగా వివరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, ఎంపీపీలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలను పోలీసులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ అప్పలనర్సయ్యతో పాటు ఎంఎల్‌సీలు డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ నాయకులు బెల్లాన త్రినాధరావు, బూడి వెంకటరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, రేగ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## గగన్ యాన్ ప్రాజెక్టులో గజపతినగరం యువకుడు జగదీష్



గజపతినగరం, అక్టోబరు 24 ప్రభాతవార్త

ఇస్రో ఇటీవల చేపట్టిన గగన్ యాన్ తొలి మానవ రహిత మిషన్‌లో గజపతినగరానికి చెందిన కొర్రాయి జగదీష్ పాలుపంచుకున్నాడు. రెండేళ్లుగా ఇస్రోలో శాస్త్రవేత్తగా ఆయన పనిచేస్తున్నాడు. గగన్ యాన్ మిషన్‌లో పాల్గొనడం, అది విజయవంతం కావడంతో స్థానికులంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే జగదీష్‌ను అభినందిస్తున్నారు. జగదీష్ మద్రాస్ ఐఐటిలో విద్యనభ్యసించాడు. ఆయన తండ్రి హరిబాబు విఆర్‌ఓగా, తల్లి సత్యవతి సాలూరు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## కురుపాం కోటలో ఆయుధ పూజ



కురుపాం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

కురుపాం కోటలో విజయదశమి సందర్భంగా ఘనంగా ఆయుధ పూను మాజీ కేంద్ర మంత్రి వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ నిర్వహించారు. కోట దుర్గ అమ్మవారిని నవరాత్రులు కొలిచేందుకు ప్రజలు చూసేందుకు ప్రత్యేకంగా గుడిని ఏర్పాటు చేస్తారు. దశమి నాడు పూర్వీకులు యుద్ధాలలో ఉపయోగించిన ఆయుధాలను పూజిస్తారు. ఈ సందర్భంగా కురుపాం రాజ కిశోర్ చంద్రదేవ్ మాట్లాడుతూ నవరాత్రులు చేసేందుకు ముందుగా మొదటి రోజు ఆయుదాలు సవారి పై తీసుకుని వెళ్ళి వాటిని శుభ్రపరుస్తారన్నారు. అనంతరం వాటిని తొమ్మిది రోజులు కొలుస్తారన్నారు. నవమీ నాడు చండీ యాగం చేసి ముగుస్తుందని దశమి నాడు ఆయుధ పూజ చేస్తారు. సాయంత్రం పూర్వీకులు నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం వంగపండు ఒకే షాట్‌తో యాభై గజాల ఇత్తోలో ఉన్న దానిని కొట్టడం జరిగేదన్నారు. అనంతరం కోటకు వచ్చి దర్బార్ నిర్వహించేవారని, వంగపండు ఒకే షూట్‌లో కొట్టటం అంటే యుద్ధంలో ఎటువంటి వారినైనా హతమార్చి తిరిగి రావటం అని అన్నారు. దర్బార్ నిర్వహించి ప్రజల రక్షణ, యుద్ధం వస్తే ఎలా ముందుకు వెళ్ళాలి అని దశమినాడు మంచి ముహూర్తంగా నిర్ణయం తీసుకునేవారని వివరించారు.

## పోలీసుల తీరుపై కృష్ణ మండిపాటు

వేపాడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని పోలీసులు తీరు మరింత అద్వాన్నంగా మారిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కోట నియోజకవర్గం యువనేత గొంప కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు దేశం చేస్తుంది రావణాసుర దహనం, మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమం నిరయోజకవర్గ వ్యాప్తంగా శాంతియుతంగా నిర్వహిస్తున్నా పోలీసులు అడ్డుకోవడం, టీడీపీ నేతలను హౌస్ అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చయడమేనని మండి పడ్డారు. ఆరాచక, విధ్వంసకర పాలన సాగిస్తున్న పీడ పోవాలంటే, ఒక్కో మహిళ మహిషాసుర మర్ధినిలా చెలరేగ జగన్ ఆరాచక పాలన అంతం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వెంట టీడీపీ వేపాడ మండల పార్టీ అద్యక్షుడు గొంప వెంకటరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## మజ్జి శ్రీనివాసరావు స్వగృహంలో విజయదశమి వేడుకలు



విజయనగరం అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్వగృహంలో సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్‌లో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు. మజ్జి శ్రీనివాసరావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర తన సొంత వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె నాన్న వాహనం ఆమె స్వయంగా డ్రైవింగ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక డ్రైవర్‌లకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడును సంహరించి విజయాన్ని జయించిన దశమి విజయ దశమి అన్నారు. దుర్గాదేవి కరుణ కటాక్షాలతో జిల్లా ప్రజలు ఆయురోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సకల శుభాకాలు కలిగి ఇకపై జరగనున్న ఏ కార్యక్రమైన ప్రజలందరికీ జయం కలగాలని మళ్ళీ మన రాష్ట్రంలో వైఎస్సార్ సిపి జెండా ఎగరాలని, మన జగన్ అన్న ప్రజలకు నిత్యం మంచి చేస్తూ ప్రజలకు అండగా, మా నాన్న నేను ఉండాలని ఆ దుర్గాదేవిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆమె తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సాఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర పేర్కొన్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిల్ పంపిణీ చేసిన ఎంపిపి



గుర్ల, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని పాలవలస గ్రామంలో ముదా డ్డ సింహాచలం దివ్యాంగురాలకు బ్యాటరీ ట్రైసైకిల్‌ను మంగళవారం ఎంపిపి పొట్నూరు ప్రమీల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలుగా దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. నాలుగు గంటల పాటు చార్జింగ్ పెడితే 40 కిలోమీటర్లు వరకు ప్రయాణం చేయవచ్చనన్నారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా మన ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారన్నారు. పండగ వేళ ట్రైసైకిల్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని లబ్దిదారులు ఆశాభావం వ్యక్తం చేశారు. నన్ను ఆదుకున్న వైసిసి ప్రభుత్వానికి సర్వదా రుణపడి ఉంటానని ఆమె కృతజ్ఞత తెలిపారు.

## పైడితల్లి అమ్మవారు సిరిమానును దర్శించిన కోలగట్ల



విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రుల అరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే బంగారు తల్లి పైడితల్లి అమ్మవారి ఉత్సవంలో ప్రదాన ఘట్టమైన సిరిమానును దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంవత్సరం సిరిమాను వృక్షాన్ని జరజాపుపేటలో వెలిసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ మధ్యనే అంగరంగ వైభవంగా బారీ ఊరేగింపుతో అక్కడి నుంచి పైడితల్లమ్మ ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు స్వగృహమైన హకుంపేట ప్రాంతానికి తరలించారు. నిష్ణాతులైన వడ్రంగి పనివారలు మానను సిరిమానుగా తీర్చిదిద్దే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. హుకుంపేట చేరుకున్న సిరిమానును దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్రాటలతో అభిషేకిస్తున్నారు. ఈ క్రమంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సిరిమానును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దర్శించుకి పూజలు చేశారు. అక్కడ జరుగుతున్న పనులపై స్థానికులు ఆయనకు వివరించారు. ప్రదాన రథాలు చేస్తామని, హుకుంటపే నుంచి ఊరేగింపుగా జాతర సమయానికి చేరుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో పూజారి బంటుపల్లి వెంకటరావు, స్థానిక కార్పొరేటర్ మీసాల రమాదేవి, కోఆప్షన్ సభ్యురాలు పద్మావతి, వైసిపి నాయకులు మీసాల మధుసూధన్‌రావు, లంక నరేష్, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్టు : టీడీపీ నాయకుడు గణపతినీడి



విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును వైసిసి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అరెస్టు చేసిందని టీడీపీ నాయకులు గణపతి నీడి శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు జగనాసుర దహనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సైకో పాలన పోవాలంటూ రాసని పత్రాలను గణపతి నీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిన్న రాత్రి ఏడు నుంచి 7.05 గంటల మధ్య దమనం చేశారు. ఈ సందర్బంగా గణపతి నీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రం వెనుబడి పోయిందని వైసిపిని ఓడించడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. జగన్‌లాంటి నియంత్రకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార క్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ నాయకులు ఉపాధ్యాయుల రవిశంకర్, కుటుంబరావు, మద్దిల ప్రవీణ్, వేమలి చైతన్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు చేసినందుకు మూల్యం చెల్లించుకోకతప్పదు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును వైసిసి ప్రభుత్వం పైశాచిక ఆనందం కోసమే అరెస్టు చేసిందని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు జగనాసుర దహనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సైకో పాలన పోవాలంటూ రాసిన పత్రాలను జనసేన పార్టీ ఆద్వర్యంలో సోమవారం రాత్రి ఏడు గంటల నుంచి 7.05 గంటల మధ్య దహనం చేశారు. ఈ సందర్భంగా జనసేన నేత గురాన అయ్యలు మాట్లాడుతూ వైసిపిని ఓడించడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. జగన్ లాంటి నియంతకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబు పట్ల వైసిపి ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం వ్యవస్థలను మేనేజ్ చేస్తోందంటూ మండి పడ్డారు. చంద్రబాబు బరువుపై జైలు అధికారులు, వైద్యులు విభిన్న ప్రకటనలు చేస్తున్నారన్నారు. చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చంద్రబాబుకు చికిత్స అందించకుండా హేళన చేసేలా వైసిపి నాయకులు మాట్లాడటం దారుణంగా ఉందన్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాటం అశ్విని, ఆడబాల వెంకటేష్, ఎం.పవన్‌కుమార్, వజ్రపు నవీన్‌కుమార్, పృద్వీ బార్గవ్, కంది సురేష్‌కుమార్, వి.వెంకటరమణ, కె.సాయి కంకిపాటిరాజు, సూర్యచంద్రులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలంటూ దుర్గాదేవికి పూజలు



మక్కువ, అక్టోబర్ 24 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని కోరుతూ ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి మక్కువ మండలంలోని పాపయ్యవలస గ్రామంలోని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు జరిపారు. మండల టీడీపీ నాయకులతో కలిసి పాపయ్యవలస గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న దుర్గాదేవికి పూజలు నిర్వహించారు. ఎటువంటి తప్పు లేకుండా వైసిసి ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టి ఆయన్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని, రాబోయే రోజుల్లో ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె వైసిసి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ ...

ఉచిత గ్యాస్ కనెక్షన్లు నిరుపేదల సద్వినియోగం చేసుకోవాలని మక్కువ శ్రీ సాంతేశ్వర హెచ్.పి గ్యాస్ గోడౌన్ ఆవరణలో మండలంలో పలు గ్రామాలకు చెందిన నిరుపేద మహిళలకు మంజూరైన ఉచిత గ్యాస్ బాండ్లను ఆమె పంపిణీ చేశారు. సుమారు ఆరు వేల రూపాయలు విలువ గల వంటగ్యాస్ కనెక్షన్‌ను కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా పంపిణీ చేయడం మంచి కార్యక్రమని అన్నారు. ఇంతవరకు ఎటువంటి గ్యాస కనెక్షన్ లేని నిరుపేదలుంటే వెంటనే తమ గ్యాస్ ఏజెన్సీకి వచ్చి దరఖాస్తు చేసుకోవానలి శాంతేశ్వర గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మావుడి ప్రసాదనాయుడు ఈ సందర బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు జి.వేణుగోపాలరావు, టీడీపీ ప్రదాన కార్యదర్శి బి. గౌరీశంకరరావు, చింతల తవిటినాయుడు, అక్యాన తిరుపతిరావు, మల్లేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్వరాల సమయం జాగ్రత్త!



**ఎక్కడ చూసినా వైరల్ జ్వరాలు, ఫ్లూ లక్షణాలే! ఇంట్లో వాళ్లని వీటి బారినుంచి రక్షించాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.**

❖ వీటి బారిన పడేది ఎక్కువగా పిల్లలే! స్కూల్లో ఇతర పిల్లలకు దూరంగా ఉంచడం కష్టం. కాబట్టి, చేతులను కళ్లు, నోరు, ముక్కుకు దూరంగా ఉంచమని చెప్పండి. స్కూలు బ్యాగులో శానిటైజర్ ఉంచి . దాంతో తరచూ చేతులను శుభ్రం చేసుకోమనండి. చాలావరకూ ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉంచొచ్చు. స్కూలు నుంచి వచ్చాక అలసిపోయి సేద తీరాలనుకుంటారు. కానీ వేడినీళ్లతో తప్పక స్నానం చేయమనండి. అదయ్యాకే స్నాక్స్ వగేరా! తినేముందు, ఏదయిన పనిచేసినా చేతులు తప్పక శుభ్రం చేసుకునేలా చూడాలి.

❖ తాజా ఆహారం, వేడిగా అందివ్వండి. కూరగాయలు, ఆకుకూరలతో చేసిన సూపులు ఎక్కువగా ఇవ్వండి. గోరువెచ్చని మంచినీళ్లు, ఎక్కువ మొత్తంలో పండ్లు వంటివి చేరిస్తే ఇంటిల్లిపాదినీ అనారోగ్యాలకు దూరంగా ఉంచినవారవుతారు. రోజూ ఉదయాన్నే కాస్త ఎండలో ఉండేలా చూడటం, కొద్దిపాటి వ్యాయామాలు ఆరోగ్యాన్నిచ్చేవే.

❖ పేరుకే వర్షాకాలం కానీ.. ఎండలు తెగ విసిగిస్తున్నాయ కదూ! చెమటల నుంచి తప్పించుకోవడానికి ఏసి వేసుకుంటున్నారు కాబోలు. వీలుంటే వాడకపోవడమే మేలు. ముఖ్యంగా ఇంట్లోవాళ్లకి స్వస సంబంధితసమస్యలున్నా, జలుబు, జ్వర లక్షణాలు కనిపించినా అస్సలు వాడొద్దు. పిల్లలకు వైద్యుల సలహాతో వ్యాక్సిన్ వేయిస్తే మంచిది.

❖ ఉద్యోగినా? బస్సుల్లో ప్రయాణాలు తప్పనిసరా? అయితే మాస్క్ తప్పక ధరించండి. ఆఫీసుల్లో సెంట్రల్ ఎసిల్లోనూ వైరస్‌లు విస్తరించే అవకాశాలెక్కు.వ శానిటైర్ అలవాటు చేసుకోండి. ఎవరైనా అనారోగ్యంగా కనిపిస్తే దూరంగా ఉండటం మేలు. మీకు అనారోగ్య లక్షణాలు కనిపించినా సెలవు పెట్టడం, మాస్క్ వాడటం మంచిది.

❖ నీటిలో అయోడిన్ ఆధారిత క్లీనింగ్ సొల్యూషన్ వేసి, ఆ మిశ్రమంతో ఇంటిని తుడవండి సూక్ష్మక్రిములు చనిపోతాయి. దోమల సమస్య ఉంటే వాటికీ చెక్ పెట్టండి. ఇవీ మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలకు కారణాలే. వాటి బారిన పడొద్దంటే దోమతెరలు, రెపల్లెంట్‌లు వంటివి ఉపయోగించాలి. ❑

# సహజ ఎరువుతో లక్షల సంపాదన

**పెళ్లైన మూడేళ్లకే భర్తను కోల్పోయిందామె. ఉపాధి లేక. చేతిలో చంటిబిడ్డతో రోడ్డు పడింది. పెద్దగా చవువుకోకపోవడంతో ఏం చేసి బిడ్డను పోషించాలో ఆమెకు పాలుపోలేదు. ఇక తప్పని పరిస్థితుల్లో నేత పనిలో చేరిందామె.**

**అరకొర ఖర్చులు మినహా..** ఈ సంపాదన ఎటూ సరిపోయేది కాదు. ఆ సమయంలోనే స్థానికంగా జరిగిన ఓ వర్క్‌షాప్‌కి హాజరైన ఆమె. తన జీవితాన్ని తానే ములువుతిప్పుకుంది. సొంతంగా వ్యాపారం ప్రారంభించి నలుగురికీ ఉపాధి కల్పించే స్థాయికి చేరింది. ప్రస్తుతం అసోం వ్యవసాయ శాఖకు తన ఉత్పత్తుల్ని విక్రయించే స్థాయికి ఎదిగిన కనికా తలుక్దార్ జీవితం ఎంతో మంది మహిళలకు ఔత్సాహిక వ్యాపారవేత్తలకు స్ఫూర్తినిస్తుంది.

అసోంలోని నల్బరీ ప్రాంతానికి చెందిన కనికి తలుకార్దర్‌కు 24వ ఏట పెళ్లైంది. వివాహమైన మూడేళ్లకు బిడ్డ పుట్టడంతో ఆజంట ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అయితే ఈ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదామెరు. పాప పుట్టిన కొన్ని నెలలకే ఆమె భర్త మలేరియాతో కన్నుమూశాడు. దీంతో పాప బాధ్యాత కుటుంబ పోషణ.. రెండు కనిక భూజాలపై పడ్డాయి.

**దారి చూపిన వర్క్‌షాప్....**

అయితే చంటి బిడ్డనుపట్టుకొని కనిక పడుతోన్న ఇబ్బందుల్ని గమనించిన ఆమె తండ్రి. ఇద్దరినీ వాళ్లింటికి తీసుకెల్లాడు. అయినా వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు తాను సేవలు చేయాల్సింది పోయి.. వాళ్ల పైనే ఆధారపడడంకనికకు నచ్చలేదు. ఈ క్రమంలోను కుటుంబం పోషణ కోసం నేత పనిలో చేరిందామె. ఎంత కష్టపడినా నెలకు ఐదు వేలకు మించి సంపాదించలేకపోయేదాన్ని. అరకొర ఖర్చులు మినహా ఈ డబ్బు ఏటూ సరిపోకపోయేది. ఈ సమస్యల మధ్యే నెలలు గడిచిపోయాయి. అయితే అప్పటికే అక్కడి స్వయం సహాయక బృందంలో చేరిన నేను. ఒసారి స్థానికంగా నిర్వహించిన ఓ వర్క్‌షాప్‌కి హాజరయ్యా.ఇందులో భాగంగా.. చేపల పెంపరం. కోడ్ల పెంపకం తదితర పలు వ్యాపార అవకాశాలు, వాటిలోని మెలకువలు బోధించారు. వీటిలో వర్మీ కంపోస్ట్ తదితర పలు వ్యాపార అవకాశాలు, వాటిలోని మెలకువలు బోధించారు. వీటిలో వర్మీ కంపోస్ట్ కాన్సెప్ట్ నాకు బాగా నచ్చింది. పైగా ఇందుకోసం ఉపయోగించే ఆవు పేడ, ఇతర వ్యర్థాలన్నీ ఇంట్లోనే సులభంగా లభించడంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చనిపించింది. అందుకే దీన్నే వ్యాపార సూత్రంగా మలచుకున్నా. అంటోన్న కనిక.. తాను దాచుకున్న రూ.500 పెట్టుబడితో, వర్క్‌షాప్ నిర్వాహకులు అందించిన కిలో వానపాముల్ని ఉపయోగించి.. ఇంట్లోనే వర్మీ కంపోస్ట్ యూనిట్‌ని ఏర్పాటు చేసింది.

**నాణ్యతే.. నా ట్రేడ్‌మార్క్! ..........**సాధారణంగా పంటలకు రసాయనపూరిత మందులు చల్లడం/పిచికారీ చేయడం మనకు తెలిసిందే! అయితే వీటికి బదులు పూర్తి సహజసిద్ధమైన ఎరువుల్ని తయారుచేసి స్థానిక రైతులకు అందించానలుకుంది కనిక. ఈ ఆలోచనతోనే వరి గడ్డి, గుర్రపుడెక్క.. ఆవుపేడవానపాములు! కాయగూరల వ్యర్థాలు. వంటివన్నీ కలిపి సహజసిద్ధమైన ఎరువును తయారుచేసిందామె. ఇలా ఏడాది తిరిగేసరికి సుమారు 800 కిలోల వర్మీ కంపోస్ట్‌ను సిద్ధం చేసింది కనిక. సహజ ఎరువులు లభించక చాలామంది రైతులు రసాయనాలతో కూడిన ఎరువుల్ని వాడుతున్నారు దానివల్ల భూసారం దెబ్బతింటుంది. పంట నష్టం జరుగుతుంది. అదే సహజంగా తయారుచేసిన వర్మీ కంపోస్ట్‌ని, ఉపయోగిస్తే.. అందులో ఎక్కువ మొత్తంలో ఉండే నైట్రోజెన్ పాస్పరస్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం.. వంటి పోషకాలు మొక్కలకు అందుతాయి.

తద్వారా పంట ఉత్పత్తిని మరింతగా పెంచ్చు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే 40-50 శాతం తేమతో కూడిన నాణ్యమైన ఎరువుల్ని తయారుచేస్తోన్నా. అంటోన్న కనిక ఏటికేడు వర్మీ కంపోస్ట్ తయారుచేసే బెడ్స్‌ని, ఎరువులు ఉత్పత్తిని పెంచుతూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మరికొంతమంది స్థానిక మహిళల్నీ పనిలో చేర్చుకొని.. వారికి ఉపాధిరని చూపుతోంది.






**ఆదాయం లక్షల్లో ....** అయితే ఇలా తన వ్యాపారంలో బిజీగా ఉన్న సమయంలోనే.. 2019లో అసోం వ్యవసాయ విశ్వవిద్యాలయం' అధ్వర్యంలో నార్త్ ఈస్ట్ అగ్రికల్చర్ టెక్నాలజీ ఆంత్రప్రెన్యూర్స్ హ ఏర్పాటు చేసిన రెండు నెలల శిక్షణ కార్యక్రమాలనికి హాజరైంది కనిక. ఈ క్రమంలోనే పర్మివాష్ తయారీని నేర్చుకుంది. వర్మీ కంపోస్ట్ కంటే ఎక్కువ పోషకాలతో ద్రవరూపంలో ఉండే సహజ ఎరువు ఇది. ఇక అప్పట్నుంచి వర్మీ కంపోస్ట్‌తో పాటు వర్మీవాష్‌ను కూడా ఉత్పత్తి చేస్తోందామె. ప్రస్తుతం జై వర్మీ కంపోస్ట్ అనే బ్రాండ్ పేరుతో తన ఉత్పత్తుల్ని విక్రయిస్తోంది కనిక. అసోం వ్యవసాయ శాఖతో పాటు అసోం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్.. తదితర రాష్ట్రాల్లోని నర్సరీలకు కనిక వర్మీ కంపోస్ట్ ఉత్పత్తులు అందుతున్నాయి. మరోవైను ఫేస్‌బుక్, ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్లలోనూ తన వర్మీ కంపోస్ట్ ఉత్పత్తుల్ని అందుబాటులో ఉంచిందామె.

వ్యాపారం ప్రారంభించక ముందు నా ఆర్థిక పరిస్థితి ఎలా ఉండేదంటే. వర్క్‌షాప్కి హాజరయ్యేందుకు కూడా ప్రయాణ ఖర్చులు భరించలేక నడుచుకుంటూ వెళ్లేదాన్ని. దాహం వేసినా కనీసం వాటర్ బాటిల్ కూడా కొనుక్కోలేకపోయేదాన్ని. కానీ ఇప్పుడు లక్షలు సంపాదిస్తున్నా. నా కూతురిని మంచి స్కూల్లో చదివిస్తున్నా. భవిష్యత్తులో తనకు నచ్చిన రంగంలో ప్రోత్స మిస్తా. మరోవైపు ఇక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ విద్యార్థులకు నెలనెలా వ్యాపార పాఠాలూ చెబుతున్నా. అంటోన్న కనికను. 2021లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్)' జాతీయ స్థాయి పద్మ పురస్కారంతో సత్కరించింది. ❑

# ఈ నియమాలు పాటిస్తున్నారా !

**ఇంటిల్లపాది సంరక్షణలో పడి మన గురించి మనం పట్టించుకోవడమే మానేస్తాం. ఉద్యోగి నులైత ఈ పరిస్థితి మరీ దారుణం. గృహిణు తైనా, ఉద్యోగినులైనా.,. బాధ్యతలను తీసు కోవడంతోపాటు కొన్ని నియమాలను పెట్టు కొని తప్పక పాటించాలంటున్నారు నిపుణులు.**

**శరీరంపై దృష్టి..** ఇంట్లోవాళ్లకు వేళకు అన్ని సమకూర్చి పెడుతుంటాం. అలాంటి మనమే తరచూ జబ్బుపడితే ఎలా? శరీరంపై శ్రద్ధ పెట్టండి. చాలాసార్లు పిల్లలు మిగిల్చారనో, పాడవుతాయనో తినేస్తుంటాం. అదీ మంచిదికాదు. ఆరోగ్యకర మైన ఆహారాన్నే తీసుకోండి. వేళల్ని తప్పక పాటించండి. నీటిని తాగడమూ నియమంలా పెట్టుకోండి.

**నిద్ర సంగతేంటి? ...** అందరికంటే ఆలస్యంగా పడుకోవడం ముందు మేల్కోవడం చాలా ఇళ్లలో కనిపించేదే? వీలైనంత త్వరగా ముఖ్యంగా ఒకే సమయానికి పడుకోవడం అలవాటు చేసుకోండి. కనీసం 7 గంటల నిద్ర ఉండేలా ప్లాన్ చేసుకోండి. వాటిని పక్కాగా పాటించండి. ఈ చిన్న పనే.. ఇదొక్కటీ సర్దేస్తే.. అంటూ వేళలు దాటన్వింకండి.



**పరిధులుండాలి..** వేళ కాని వేళలు, సెలవుల్లోనూ ఉద్యోగులు పనిచేస్తుంటారు. తప్పనిసరి పరిస్థితులైతే సరే ! కానీ దాన్ని కొనసాగనివ్వకండి. ఆఫీసు వేళల తర్వాత చేయడం కుదరదన్న విషయాన్ని స్పష్టంగా చెప్పేయండి. గృహిణులు కూడా సాయమడగగానే కుదరదంటే ఏమనుకుంటారోనని ఇబ్బందైనా చేస్తుంటారు. ఇబ్బందిగా ఉన్నప్పుడు విషయాన్ని చెప్పేసేయండి. పిల్లల ప్రాజెక్టుల విషయం లోనూ సాయం చేయండి.ఫర్లేదు. పూర్తి చేస్తే వాళ్లెలా నేర్చుకుంటారు?

**నిరామాలు..** ఇంట్లోనే ఉండేది? ఎంత లేల్లిగామాట అనేస్తారు. కానీ ఎంత పని మనకోసం ఎదురు చూస్తుంటుంది. పని ముగిసేసరికి నీరసం ముంచుకొచ్చేస్తుంది. చిన్నచిన్న విరామాలు తీసుకోండి. ❑

# బ్రెడ్‌తో పాదాల పగుళ్లు మాయం ..

కోమలంగా ఉండాల్సిన పాదాలు కాస్త చూసేందుకు అస్యహంగా ఉన్నాయా! కనీసం బయటకు వెళ్లలేని స్థితిలో ఉన్నారా, మరోవైపు ఆ పగుళ్ల వల్ల వచ్చే బాధ కారణంగా చన్నీటిలో పాదాలు పెట్టాలన్న భయం వేస్తుంది. ఎన్నో క్రీంలు వాడినా పాదాల పగుళ్ల సమస్య నుంచి బయట పడలేక పోతుంటే ఈ చక్కటి చిట్కాను ఫాలోకండి. మంచి ఫలితం ఉంటుంది. ఏంటీ దీంతోనా! అని షాక్ అవ్వద్దు !

వర్షాకాలం లేదా శీతాకాలం వస్తే అందర్నీ వేధించే సమస్యే కాలు పగుళ్ల ఓ పట్టాన నయం కావు. పైగా మరింత పెద్దవై రక్తం కారి నొప్పి కూడా వస్తుంటుంది. చెప్పులు వేసుకుని నడవాలన్న చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఓ పక్క ఎవ్వరైన ఈ పగుళ్ల చూసి అసహ్యించుకుంటారే మోనని భయపడతాం. అందుకని అవి కనిపించకుండా ఉండేలా సాక్స్ వంటి ఉపయోగించి మరీ దాచే ప్రయత్నం చేస్తాం. పోనీ మార్కెట్లో పగుళ్ల తగ్గే క్రీం ట్రై చేసినా పెద్దగా ఫలితం ఉండదు. కొబ్బరినూనె, పసుపు వంటి ఎన్నో చిట్కాలు వాడి విసిగి వేసారిపోయి ఉంటే ఇలా ట్రైచేసి చూడండి. బ్రెడ్‌తో కాళ్ల పగుళ్ల సమస్యకు చెక్ పెట్టొచ్చు. ఏంటీ బ్రెడ్! అని ఆశ్చర్యపోవద్దు. ఔను నిజంగానే దాంతో ఈజీగా పగుళ్ల తగ్గిపోతాయట. ముందుగా ఓ బ్రెడ్ స్లైడ్ తీసుకుని దాన్ని యాపిల్ వెనిగర్‌లో ముంచి మీ మడమను కవర్ చేసేలా ప్లాస్టిక్ కవర్‌తో గట్టిగా చుట్టేయాలి. ఇలా పగుళ్ల ఉన్న చోటల్లా ఇలా యాపిల్ వెనిగర్‌లో ముంచిన బ్రెడ్ పెట్టి, ప్లాస్టిక్ కవర్‌తో గట్టిగా కట్టేయాలి. ఆ తర్వాత ఫలితం చూసి కచ్చితంగా ఆశ్చర్యపోతారు. ఆ ప్రదేశం అంతా గట్టిగా అయ్యి నెమ్మదిగా అక్కడ చర్మం పొలుసులుగా వ్చేసి క్లీన్ అయిపోతుంది. ఎలా అంటగే పార్లర్‌కి వెళ్లి పెడిక్యూర్ చేయించుకున్న మాదిరి ఉంటాయి పాదాలు. తప్పక ట్రై చేయ్యండి. ❑




# నెలసరి బాధకు జామ

**అన్ని కాలాల్లోనూ చవకగా దొరికే పోషకాల పండు జామ. నెలసరి సమస్యలకు, గర్భిణులకు జామ చేసే మేలెంతో..**

మరిన్ని ప్రయోజనాలు తెలుసుకుందామా !

- ఈ పండు, ఆకుల్లో... విటమిన్ సి, లైకోపిన్, యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు రోజూ ఓ పండు తింటే ఎంతో మేలు.
- జామకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుణం ఉంది. రక్తంలో చక్కెర స్థాయుల్నీ సమన్వయం చేసే శక్తి ఎక్కువ. అందుకే వీలైతే వీటి ఆకుల్నీ తినండి.
- నెలసరి సమయంలో చాలా మంది మహిళలు డిస్మెనోరి యాతో బాధ పడుతుంటారు. వీరు జామ ఆకులు, పండ్లను తరచూ తింటుంటే.. సమస్య దూరమవుతుంది. వీటిలోని మెగ్నీ షియం ఇతర పోషకాలను శరీరం సరిగా స్వీకరించేలా సాయ పడుతుంది. పీచు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. సోడియం, పోటాషియం నిల్వలు.. రక్తపోటుని అదుపులో ఉంచుతాయి.
- జామ ఉండే విటమిన్ 'ఎ' కంటి చూపుని మెరుగుపరుస్తుంది. క్యాటరాక్ట్ సమస్య రాకుండా అదుపు చేస్తుంది. ఇందులో గర్భిణులకు మేలు చేసే ఫోలిక్ యాసిడ్ కూడా ఎక్కువే. ❑

# టమాటా కీమా బాల్స్..

**కావలసినవి :** కీమా-పావు కిలో (మెత్తగా ఉడికించుకోవాలి) టొమాటో -3 (మిక్సీ పట్టుకోవాలి జ్యూస్‌లా ) నిమ్మరసం-1 టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి ముక్కలు- 1 టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు- 2 టేబుల్ స్పూన్లు, క్యారెట్, బీట్‌రూట్ తురుము-2 టేబుల్ స్పూన్ చొప్పున, మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం-1 టీస్పూన్ చొప్పున. బ్రెడ్ స్లైసెస్-సుమారుగా 10 (నాలుగు వైఉలా ంచుల కట్‌చేసి పెట్టుకోవాలి) పాలు-కొద్దిగా, ఉప్పు-తగినంత, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :**

- ముందుగా టేబుల్ స్పూన్ నూనెలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారట్ తురుము, బీట్‌రూట్ తురుము ఒకదాని తర్వాత ఒకటి వేసుకోవాలి.
- వీటిని దోరగా వేయించుకుని.. మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్ కారం కూడా వేసి.. కలపాలి.
- కాసేపు మూతపెట్టి చిన్న మంట మీద ఉడికించుకోవాలి.
- ఇందులో కీమా వేసుకుని,
- నిమిషాల పాటు గరిటెతో బాగా కలిపి టమాటో జ్యూస్, నిమ్మరసం వేసుకుని దగ్గరపడేవరకూ చిన్న మంట వీదుంచాలి.
- దగ్గరపడిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకోవాలి.
- తర్వాత ప్రతిబ్రెడ్ స్లైడ్‌ని పాలలో ముంచి రెండు చేతుల మధ్య పెట్టి, పాలు లేకుండా గట్టిగా ఒత్తుకోవాలి.
- అందులో కొద్దికొద్దిగా కీమా మిశ్రమం పెట్టుకుని ఉండల్లా చేసుకోవాలి.
- అనంతరం నువ్వుల్లో ఆ బాల్స్‌ని దొర్లించి.. వాటిని నూనెలో డీప్ ఫ్రై చేసుకుంటే

సరిపోతుంది.❑



## చెలి చిట్కా

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .

# పార్వతీదేవి ముద్దుల తనయుడు

గణనాధుడు విశ్వ శాంతి స్వరూపుడు కనుక మనం వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజించాలి పరమ నిష్టతో ఆరాధించాలి. చదువుకున్న వారు గణపతినే పూజిస్తే మంచి ఫలితం కలుగుతుంది. 'ఓమ్ గం గణపతి' అన్న నామస్మరణతో గణపతిని ప్రసన్నం చేసుకోవాలి. శుభకార్యాలు జరిగే ముందు వినాయకుడినే ప్రార్థిస్తారు చిత్తూరు జిల్లా కాణిపాకంలో వెలసిన నిజరూప గణపతి దర్శనం అపురూపం. ఈ ఆలయం అత్యంత ప్రసిద్ధి వహించినది. ఈ దైవం ముందు అనేకమంది ప్రమాణాలు చేసి మంచికి స్వాగతం పలుకుతారు మన దేశంలో గణపతి ఆలయాలు అనేకం వున్నాయి. తమిళనాడులో వీధి వీధికో గణపతి విగ్రహాలు మనకు కనిపిస్తాయి. అక్కడివారు ఉదయం లేవగానే గణపతిని ఆరాధిస్తారు. వినాయక చవితి పర్వదినం రోజు భక్తి శ్రద్ధలతో గణపతి పూజిస్తే సకల సౌభాగ్యములు సంప్రాప్తించగలవు. హేరంషభ గణపతి, విశ్వ గణపతి, దశభుజగణపతి, విద్యా గణపతి, మూషిక వాహనుడు, ఏక దంతాయ, ఇలా ఎన్నో నామదేయాలు గణపతి కి అనేకం వున్నాయి. వాడవాడలా వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు చేసి రంగ రంగ వైభవంగా ఈ వేడుకలు జరుపుకోవడం మన తెలుగు వారి అనవాయితీ తెలుగువారి తొలి పండుగ ఈ వినాయక చవితి శ్రావణమాసంలో వచ్చే శుభ మంగళ కరమైన పండుగ ఈ వినాయక చవితి ఈ పండుగ చేసుకునే వారికి సకల శుభములు కలుగు తాయి. ఈ పండుగనాడు 'వినాయక వ్రతకల్పం' అనే పుస్తకం ప్రతీ ఒక్కరూ చదవాలి తెలుగింటి శుభకార్యాలలో ముందుగా పసుపుతో గణపతి ముద్ద చేసి పూజిస్తారు. దేవతల గణనాధుడు వినాయకుడు ఎక్కడైనా సరే శుభ కార్యములు జరిపితే ముందుగా వినాయకుడిని ప్రార్థించాలి. పూజించాలి. మన ప్రాచీన సంస్కృతికి నిదర్శనం గణేష్ ఉత్సవాలు ప్రతీ ఏటా వైభవంగా జరిగే ఖైరతాబాద్ వినాయక చవితి వేడుకలు తెలంగాణా సంస్కృతికి మణిదీపం. ❑

ఆధ్యాత్మికం

# సౌందర్య పోషణకు పసుపు నూనె

సౌందర్య పరిరక్షణలో పసుపు పాత్ర కీలకం. అలాగే అందానికి వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్‌ను వాడడం కూడా పరిపాటే! ఈ క్రమంలో పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన అత్యవసర నూనె వల్ల సైతం సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలున్నా యంటున్నారు నిపుణులు.

**మొటిమలకు విరుగుడు ....**

❖. సీబమ్ ఉత్పత్తి పెరగడం వల్ల చర్మంపై ఎక్కువ నూనె ఉత్పత్తై జిడ్డుగా మారుతుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. సీబమ్ ఉత్పత్తిని క్రమ బద్ధీకరించి.. జిడ్డుదనాన్ని తొలగించడంలో పసుపు నూనె కీలకపాత్ర పోషిస్తుంది. తద్వారామొటిమల బెడద తగ్గుతుంది.

❖. ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి తేమనందించి పొడి చర్మ సమస్యను దూరం చేస్తాయి.

❖. ముఖంపై ముడతలు గీతలు రాకుండా చేసి.. నవ యవ్వనంగా ఉంచేలా ఈ నూనె తోడ్పడుతుంది.



**కురులకు...** ఈ ఎసెన్షియల్ ఆయిల్ వల్ల చర్మానికే కాదు.. కురులకు కూడా చక్కని ప్రయోజనాలు చేకూరతాయి. చుండ్రుని నివారించడంతోపాటు జుట్టు రాలడాన్ని అరికట్టడంలోనూ ఇది ఉపకరిస్తుంది. అలాగే దీనిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల కుదుళ్లల్లో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడతాయి. దీనికోసం ఈ నూనెను నేరుగా కాకుండా మనం ఉపయోగించే సాధారణ నూనె (కొబ్బరినూనె, బాదంనూనె)లో కొన్ని చుక్కలు కలపుకొని ఉపయోగించాలి.

**ఇతర ప్రయోజనాలు...** ఈ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కాబట్టి వాపు నుంచి ఉపశమనం పొందడానికి కూడా ఈ ఆయిల్‌ను ఉపయోగించవచ్చు.

❖. పాదాల్లో పగుళ్లను తగ్గించడానికి కూడా ఇది బాగా ఉపకరిస్తుంది. దీనికోసం కొబ్బరినూనె లేదా ఆముదంలో రెండు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి ఆ మిశ్రమంతో రోజూ పాదాలకు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల తక్కువ సమయంలోనే పగుళ్ల తగ్గడంతో పాటు పాదాలు మృదువుగా మారడం మనం గమనించవచ్చు.

❖. ఇందులో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడతాయి.

❖ కొన్ని రకాల మచ్చలను నివారించే సౌందర్య ఉత్పత్తుల్లో కూడా దీనిని వినియోగిస్తారు.

.. పసుపు నూనె అత్యవసర నూనె. కాబట్టి దీన్ని నేరుగా చర్మానికి, కుదుళ్లకు అప్లై చేయకూడదు. కొబ్బరి, జొజోబా, ఆలివ్, రోజ్‌హిప్.. వంటి క్యారియర్ ఆయిల్స్‌లో ఈ నూనెను ఐదారు చుక్కలు కలుపుకొని ఉపయోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురుకాకుండా జాగ్రత్తపడచ్చు. ❑

# మనుగడ కోసమే టీడీపీ, జనసేన పొత్తులు!

## ప్రజాసంక్షేమం వట్టి మాటే! -ఆ రెండు పార్టీల మధ్య భావ సారూప్యత లేదు

## -వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆమదాలవలస, అక్టోబర్ 24 ప్రభాతవార్త



టీడీపీ, జనసేన పార్టీలు వాటి మనుగడ కోసమే పొత్తులు ప్రకటించుకున్నాయని, ప్రజా సంక్షేమం గురించి వాటికి నిబద్ధత లేదని, ఆ రెండు పార్టీల మధ్య భావ సారుప్యత లేదని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఆమదాలవలసలో జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ 2014 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన పార్టీలు మునిగిపోవడం ఖాయమని, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఓట్లు పడతాయి కాని పొత్తుల వలన ఓట్లు రావని చింతాడ రవికుమార్ అన్నారు. టీడీపీ, జనసేన పొత్తు వలన జనసైనికుల మనోభావాలు ఘోరంగా దెబ్బతిన్నాయని, పవన్‌కళ్యాణ్ జన సైనికుల మనోభావాలకి వ్యతిరేకంగా తన స్వార్థం కోసం చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్నారని, దీని వలన పవన్‌కళ్యాణ్ జనసైనికుల ఆగ్రహానికి గురవ్వక తప్పదని రవికుమార్ అన్నారు. అవినీతిపై పోరాడుతానని ప్రగల్భాలు పలికే పవన్‌కళ్యాణ్ ఇప్పుడు అవినీతి చేసి జైలులో ఉన్న చంద్రబాబు అడుగులకు మడుగులు వత్తుతున్నారని, ఇది పవన్‌కళ్యాణ్‌లో నిలకడ లేని తనానికి, స్వార్ధ రాజకీయాలకు నిదర్శనమని రవికుమార్ అన్నారు. వ్యవస్థలన్నింటిని గుప్పెట్లో పెట్టుకుని విర్రవీగి అవినీతి చేసిన చంద్రబాబు ఇక శాశ్వతంగా జైలులోనే ఉంటారని, తొందరలోనే అవినీతికి పాల్పడిన మిగతా టీడీపీ నాయకులు జైలుకి వెళ్లడం ఖాయమని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పల ఈశ్వరరావు, కెప్టెన్ రామారావు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో ఘనంగా దసరా ఉత్సవాలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



దుర్గాదేవి శరన్నవరాత్రులు సందర్భంగా చివరిరోజున సంతబొమ్మాళిలో దసరా ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామస్తులందరూ సంఘటితంగా దసరా ఉత్సవాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ రోడ్డున రైతులు అందరూ కలిసి వచ్చి పత్రికొమ్మలుపై అమ్మవారికి మొక్కుకున్న మొక్కులు చెల్లించి ముర్రాట పోసి పండుగ చేసుకున్నారు. ప్రతిఏటా దసరా రోజున ఈ పత్రికొమ్మలు పండగ జరుపుకుంటారు. గ్రామస్తులు, రైతులు అంతా ఇంటి వద్ద పత్రికొమ్మలకు మొక్కులు చెల్లించి రోడ్డుపైకి వాటిని తెస్తారు. సర్పంచ్ కోళింగపల్లి లక్ష్మి రైతులు తెచ్చిన పత్రికొమ్మలపై ముర్రాట చల్లారు. ఈ సంవత్సరం పంటలు బాగా పండి పంచాయతీలోని ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు గ్రామపెద్దలు, రైతులు, యువత పాల్గొన్నారు.

# పేదలకు అన్న వితరణ

ఆముదాలవలస, అక్టోబర్ 24 ప్రభాతవార్త



పట్టణంలో కృతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది దివ్యాంగులకు, వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమం చేపడుతున్నట్లు కృతిక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్నా తెలిపారు. కీ.శే.బగాది కొండలరావు జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడాది చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి అశోక్, హరీష్, తేజ, హేమంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి 'సలాన'

పాతపట్నం, అక్టోబర్ 24 ప్రభాతవార్త





మెళియాపుట్టి మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు సలాన మోహనరావు త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్నట్లు మంగళవారం వసుంధర గ్రామంలో ఆయన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పవన్‌కళ్యాణ్ భావజాలం, ఆయన సిద్ధాంతాలు, సామాన్యుల కోసం ఆయన చేస్తున్న పోరాటం నచ్చి ఆ పార్టీలో చేరుతున్నారన్నారు. త్వరలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను, పార్టీ పెద్దలు నాదెండ్ల మనోహర్‌ను కలవబోతున్నట్లు చెప్పారు. పాతపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# ఆధ్మాత్మిక సేవలో మామిడి గోవిందరావు

పాతపట్నం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



దసరా సందర్భంగా ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని ప్రముఖ సామాజికవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతపట్నం అమ్మవారు దర్శనం, వాహనాల పూజల కోసం ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి వచ్చిన భక్తులకు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రసాదం, మంచినీళ్ల ప్యాకెట్లును మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. గత 12 సంవత్సరాలుగా విజయదశమి సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆయనే స్వయంగా ఏర్పాట్లును పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓ టి.వాసుదేవరావు, సిఐ వినోద్‌బాబు, ఎస్సై ఎం.డి.ఎసిన్, ఆలయ సిబ్బంది, పి.సుధ, ఎంజీఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

వీరఘట్టం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలో ప్రముఖ యజుకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన దసరా ఉత్సవాలు మంగళవారంతో అత్యంత ఘనంగా ముగిసాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మహిళలచే ప్రత్యేకంగా కుంకుమపూజలు, సాయంత్రం భవానీ భక్తులచే ప్రత్యేక భజన కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు భక్తులచే ఆలయమంతా కిటకిటలాడేది. ముగింపు రోజు మంగళవారం వేకువజాము నుంచే భక్తుల తాకిడి ఎక్కువై కోరిన కోర్కెలు తీర్చాలంటూ దుర్గమ్మ తల్లికి మొక్కులు సాధించుకున్నారు. నవరాత్రులు సందర్భంగా విద్యుత్ దీపాలతో ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. దసరా రోజు సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని మెయిన్‌రోడ్డులో ఊరేగించి ప్రజలకు ఆధ్యాత్మిక భావాలు పెంపొందించే దిశగా భక్తి భావాలు చాటుకునే విధంగా యాజి ఎంతో ఘనంగా ఏర్పాట్లు చేయించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భవానీభక్తులతో పాటు ప్రజలు, భక్తులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. దసరా నవరాత్రుల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించిన యాజికి మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో మళ్లీ దూరిన ఎలుగు

## సామాన్లు చెల్లాచెదురుగా పడేసిన ఎలుగు -భయాందోళనలో గ్రామస్తులు

సంతబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త




సంతబొమ్మాళి గ్రామంలోని కొండ దరిన ఉన్న అంగన్వాడీ కేంద్రం భవనంలో గత రాత్రి మళ్లీ ఎలుగు దూరి భీభత్సం సృష్టించింది. ఇంతకు ముందులాగే తలుపులు విరగ్గొట్టి లోనికి దూరి చిందరవందరగా పడేసింది. కేంద్రంలో ఉన్న కొన్ని సామాగ్రిని భవనం బయటకు ఈడ్చుకొచ్చి వదిలేసింది. గత సంఘటన జరిగి రెండు రోజులు కాకముందే మళ్లీ ఇలా కేంద్రాల్లో దూరి భీభత్సం సృష్టించడంతో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మనుషులు చేసే విధంగా తలుపులు విరగ్గొట్టి లోనికి వెళ్లడం చూస్తే ఇది ఎలుగా లేక దొంగలు పనా అనే అనుమానం కలుగుతుంది. దొంగ అయితే సామానులు ఎత్తుకుపోతాడు కానీ ఇలా చిందరవందరగా విసిరేసి వెళ్లిపోడు కదా అని గ్రామస్తులు అంటున్నారు. సంతబొమ్మాళి కొండ దిగువన అంగన్వాడీ కేంద్రాలు కోసం ఒకే చోట భవన సముదాయం నిర్మించారు. ప్రస్తుతం దీంట్లో నాలుగు కేంద్రాలు నడుస్తున్నాయి. గత శనివారం రాత్రి 7వ నెంబర్ అంగన్వాడీ కేంద్రం తలుపులు విరగ్గొట్టి విధ్వంసం సృష్టించింది. అలాగే 5వ నెంబర్ కేంద్రం స్టోర్ రూం తలుపులు తొలగించి వంట సామాగ్రి చిందర వందరగా పడేసింది. ఈ విషయం చుట్టుప్రక్కల ఉన్న వారు తెల్లవారు జామున అంగన్వాడీ కార్యకర్తలు రాములమ్మ, శ్రీదేవిలకు సమాచారం ఇవ్వడంతో మరికొంత మంది కార్యకర్తలతో కలిసి వెళ్లి పరిశీలించారు. చెల్లా చెదురుగా ఉండి ఉన్న సామాగ్రి గుడ్లు, పాలు, నూనె ప్యాకెట్‌లను సేకరించి ఒక చోట పెట్టారు. పై అధికారులకు జరిగిన విషయం తెలియజేశామని మరో కార్యకర్త చామంతి తెలిపారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు దృష్టి పెట్టి ఎలుగును పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నూతన స్థలం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న 'కాయల'

శ్రీకాకుళం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం, అంపోలు రోడ్, శ్రీకాకుళం జైల్‌రోడ్డు అపోజిట్ వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన నూతన స్థలం భూమిపూజ మహోత్సవ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఎసిఎ ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి, శ్రీకాకుళం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 26న ఇచ్ఛాపురం నుంచి సామాజిక సాధికార బస్సుయాత్ర

ఇచ్ఛాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



ఈ నెల 26 నుంచి వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర ఇచ్ఛాపురం నుంచి ప్రారంభిస్తున్నట్లు కార్యక్రమ పరిశీలకులు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిల్ హాలు ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందని అంతకు ముందు బస్టాండ్‌లో బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని వసతులు కల్పించాలని కార్యకర్తలకు, ప్రజలకు సౌకర్యాలు అందేలా చూడాలని చెప్పారు. నవరత్నాల వైస్‌చైర్మన్ లక్ష్మణమూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కాళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధినిచ్చేదే ఉసురు తీసింది...

ఇచ్ఛాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



ఉపాధి నిమిత్తం మోటారు గ్యారేజ్ నిర్వహిస్తూ కుటుంబ పోషణ అందిస్తున్న యువకునికి అదే గ్యారేజ్ శాపంగా మారి ప్రాణం తీసింది. స్థానిక షరాబువీధికి చెందిన బెహరా రమేష్ (30) అనే యువకుడు టూరిజం పార్కు సమీపంలో మోటార్ బైక్ గ్యారేజ్ నడుపుతున్నాడు. విజయదశమి సందర్భంగా వాహన పూజ కోసం బైక్‌లు కడిగేందుకు గ్యారేజ్‌కు వచ్చాయి. ఒక్కో బైక్‌ను వాటర్ సర్వీసింగ్ చేస్తుండగా స్విచ్ బోర్డు వెనుక ఉన్న జాయింట్ వల్ల ఎలక్ట్రికల్ షాక్ తగిలింది. దీంతో మృతి చెందాడు. కేసును టౌన్ హెచ్‌సి ఎం.విశ్వనాథం నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి అన్నయ్య, అక్క వున్నారు. తండ్రి చంద్రశేఖర్, తల్లి కృష్ణవేణి ఉన్నారు. ఇంకా వివాహం కాలేదు. విజయదశమి ముందురోజు జరిగిన సంఘటనతో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు.

# దుర్గాదేవి పూజల్లో అచ్చెన్నాయుడు దంపతులు

కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని నిమ్మాడ జంక్షన్‌లో దుర్గాదేవి ఆలయంలో మంగళవారం టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆయన సతీమణి విజయమాధవిలు పాల్గొన్నారు. పురోహితులు వీరిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్న బాబాయ్, అబ్బాయ్

కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



విజయదశమి సందర్భంగా తన స్వగ్రామం నిమ్మాడలో మంగళవారం జరిగిన గ్రామదేవత ఉత్సవాల్లో బాబాయ్, అబ్బాయిలైన టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు పాల్గొన్నారు. వీరితో పాటు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొనగా గ్రామంలోని మహిళలంతా ముర్రాటలతో వచ్చి అమ్మవారిని చల్ల చేశారు.

# భక్తిగీతాలు ఆలపించిన దండాసి

కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి ఆలయంలో మంగళవారం చాపరకు చెందిన మానేం దండాసి భక్తిగీతాలు ఆలపించారు. దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశంల ప్రకారం ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బోయిన మాధవి, కృష్ణారావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, యలమంచిలి సర్పంచ్ ప్రతినిధి కవిటి రామరాజు తదితరులు ఉన్నారు.

# ఉల్లాసంగా..ఉత్సాహంగా

## మల్లెమ్మతల్లి ఉత్సావాల్లో పోటాపోటీ నృత్యాలు

సీతంపేట,అక్టోబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని దారి మల్లి గ్రామంలో వెలిసిన శ్రీ మల్లెమ్మతల్లి గ్రామదేవత ఉత్సవాలు ఎంతో త్సవాలు ఎంతో ఘణంగా జరుగుతున్నాయి. ఈ నెల 15వతేది నుండి తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా మల్లెమ్మ ఉత్సవాలను ఆలయకమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గడచిన రోజులుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డాన్స్‌బేబి డాన్స్ వంటి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఏజెన్సీ ప్రాంతం నుండి సుమారుగా 50టీంలకు పైగా పోటీపడ్డాయి. అయితే వీటిలో సోమవారం రాత్రి నిర్వహించిన ఫైనల్స్‌లో నువ్వా నేనా అన్నట్లుగా డాన్స్ టీంలు ప్రదర్శనలు ఇచ్చాయి. ఒకానోక దశలో డాన్స్ న్యాయనిర్ణేతలు సైతం ఎవరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు ఇవ్వాలో అర్ధంకాని పరిస్థితి నెలకొంది. చివరకు మూలలంక గిరిజన గ్రామానికి చెందిన డాన్స్ బృందం అద్వితీయమైన ప్రదర్శనను ఇచ్చి ప్రథమస్థానం దక్కించుకొని రూ.15వేలు నగదు తీసుకున్నారు. అలాగు గులుమూరు డాన్స్ టీం ద్వితీయ స్థానంలోను, పొల్ల డాన్స్‌టీం తృతీయ స్థానంలో నిలిచి నగదు పురస్కారాన్ని దక్కించుకున్నారు. వీరికి ఆలయకమిటీ సభ్యులు బి శ్రీనివాసరావు, కుసిమి సర్పంచ్, క్రిష్ణ, సింహాచలం, గణేష్‌లు నగదు బహుమతిని అందజేసారు. అలాగే ఉత్సావాలలో చివరిరోజైన మంగళవారం మల్లెమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# వైకాపా పతనం మొదలయ్యింది : తెదేపా బాధ్యులు జయక్రిష్ణ

సీతంపేట,అక్టోబర్ 24 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైకాపా పార్టీ పతనం మొదలైందని పాలకొండ తెదేపా బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు. సోమవారం మండలంలోని మారుమూల గిరిజన పంచాయతీ అయిన కీసరజోడులో వైకాపా నుండి 90 కుటుంబాలు తెదేపా పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర ్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వైకాపా పార్టీకి చెందిన వై సన్యాసిరావు, మాజీ సర్పంచ్ ఆరిక సిరిగామి, వార్డు మెంబర్‌లు ఎస్ చిన్నారావు, నాగేశ్వరరావు, లోవరాజు, సవర సుందరయ్య, క్రిష్ణారావు, రాజారావు, మురళీ, గురన్న, సింహాద్రిలతో పాటు కార్యకర్తలు పెద్దఎత్తున తెదేపాలో చేరారు. వీరికి జయక్రిష్ణ పార్టీ కండువావేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజన ప్రాంతాల్లో వైకాపా పార్టీ మద్దతుదారులు చాలా మంది తమతో టచ్‌లో ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతంలో వైకాపాకు చెందిన అనేక మంది తెదేపా పార్టీతీర్థం పుచ్చుకుంటారని పేర్కొన్నారు. వైకాపా పార్టీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెదేపా పార్టీ అధినేతను అక్రమంగా అరెస్ట్ చేయడం, నెలల తరబడి బెయిల్‌రాకుండా అడ్డుపడడం వంటి అంశాల పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చంద్రన్నతోనే సుస్థిర పాలన అని గిరిజనుల విశ్వసిస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నేటికి ఐదేళ్లు సమీపిస్తున్న గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉందన్నారు. ఉచిత పథకాలే తప్ప అభివృద్ధి చేసే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కక్షసాధింపు ధోరణిలో ముందుకు వెళ్తున్న ఈ వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెదేపా రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు, మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం, తెదేపా సీనియర్ నాయకులు వెన్నపు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు క్రిష్ణ, సొడంగ, బీసీసెల్ అధ్యక్షులు ఆర్ రంగనాథం, గంట సుధ, ప్రచారకర్త టి సంధ్యారాణి, ప్రవీణ్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# 26న శ్రీకాకుళం జిల్లా నుంచి ఇచ్ఛాపురం

## తొలివిడత బస్సుయాత్ర సమీక్ష సమావేశం





శ్రీకాకుళం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఈనెల 26న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి తొలివిడత సామాజిక సాధికార బస్సుయాత్ర సమీక్ష సమావేశ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నర్తు రామారావు నారప్ప రెడ్డి, సమన్వయకర్త పిరియా సాయిరాజ్, మునిసిపల్ చైర్మన్ లు కార్పొరేటర్‌లు, ఎంపీటీసీ జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సీతంపేట,అక్టోబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రం సీతంపేటకు సమీపంలోని గడిగుడ్డి గ్రామ జంక్షన్ వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కూరంగి దిలీప్(23)అనే గిరిజన యువకుడు మృతిచెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బర్న గ్రామానికి చెందిన కూరంగా దిలీప్ గత కొంతకాలంగా కుసిమి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అయితే దసరా పండగ సందర్భంగా కుసిమి గ్రామం నుండి కొత్తూరు వెళ్లేందుకు ద్విచక్రవాహనం పై బయలుదేరాడు. ఈ క్రమంలో గడిగుడ్డి జంక్షన్ వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రక్కనే ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన దిలీప్‌ను సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతు మెరుగైన వైద్యం కోస ం పాలకొండ ఏరియా అసుపత్రికి తరలిస్తుండంగా మృతిచెందినట్లు ఏఎస్సై సంజీవ్ తెలిపారు. దీని పై తమకు అందిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

# జ్వరంతో గిరిజన మహిళ మృతి

సీతంపేట,అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని పులిపుట్టి ఈతమానుగూడ పంచాయతీ పరిధిలోని ఇప్పగూడ గ్రామానికి చెందిన పెద్దింటి బుచ్చమ్మ(37) అనే గిరిజన యువతి జ్వరంతో మృతిచెందింది. గడచిన కొన్ని రోజులుగా జ్వరంతో భాదపడుతున్న బుచ్చమ్మను కుటుంబసభ్యులు సోమవారం స్థానిక ఏరియా ఆసుప త్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతు మంగళవారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పాము కాటుతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

లక్కవరపుకోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త :



మండలంలోని జమ్మాదేవిపేట గ్రామానికి చెందిన బొజంకి సూరినాయుడు (74) అనే వృద్దుడు ఈ నెల 16వ తేదీ రాత్రి సమయంలో పాము కాటుకి గురి కాగా కుటుంబ సభ్యులు అతడిని కెజిహెచ్‌కి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ 23వ తేదీ మధ్యాహ్నం కెజిహెచ్‌లో మృతి చెందినట్లు మృతుని బార్య కొండమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అలుగోలు పాఠశాలలో ఘనంగా పూర్వవిద్యార్దుల కలయిక

నెల్లిమర్ల,అక్టోబరు 24 ప్రభాతవార్త



మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యాసంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్దులు ఆ పాఠశాలలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 50 మంది కి పైగా పూర్వ విద్యార్దులు హాజరయ్యారు. అప్పటి గురువులను కార్యక్రమానికి ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. ఆనాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ రీత్యా స్థిరపడిన విద్యార్దులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనంద పరవశులయ్యారు. ఇటీవల గ్రూప్ 1 విజేతగా నిలిచిన అదే పాఠశాల విద్యార్థిని కెల్ల ఉదయపావనిని గురువులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఆమెను అభినందించారు. ఆమెను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని గురువులు సూచించారు. పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహం వద్దపూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువుల అశీస్సులు అందుకున్నారు.

# రామతీర్ధంలో ఘనంగా జమ్మిచెట్టు వేట పండుగ

నెల్లిమర్ల , అక్టోబరు 24 ప్రభాతవార్త



ప్రసిద్దపుణ్య క్షేత్రం రామతీర్ధంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్చకులు ఘనంగా జమ్మి చెట్టు వేట ఉత్సవాన్ని నిర్వహించారు సాయంత్రం ఐదు గంటలకు సీతారామ చంద్రస్వామి వారిని పల్లకిలో ఊరేగింపుగా కొండ మెట్ల దగ్గరికి తీసుకువెళ్లి స్వామి వారి దనుస్సు, ధనుర్బాణం, ఖడ్గం జమ్మి చెట్టు దగ్గర ఉంచి విశ్వక్షేణ ఆరాధన పుణ్యాహవచనం, విశేష అర్చన కార్యక్రమాలు నిర్వహించారు అంతకు ముందు ఉదయం ప్రాత:కాలార్చన బాల భోగం నిర్వహించారు. అనంతరం యాగశాలలో సుందర కాండ, ఆదిత్య హృదయం, సుదర్శనాష్టకం, సుదర్శన కవచం హవనం కార్యక్రమాలను అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్‌కుమార్, రామ్ గోపాల్ తదితరులు నిర్వహించారు. ఆస్థాన మండపంలో కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం ఇఓ బిహెచ్‌విఎస్ఎన్ కిషోర్‌కుమార్ పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# సిఎం జగన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

గజపతినగరం, అక్టోబరు 24 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడును మానసికంగా హింసిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. అధిష్టానం పిలుపు మేరకు సోమవారం రాత్రి గజపతినగరంలో మనం చేద్దాం జగనాసుర సంహారం కార ్య క్రమం నిర్వహించారు. సైకో పోవాలి అంటూ చార్టులను తయారు చేసి నిరసన నినాదాలుచేశారు అనంతరం వాటిని తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.




25-10Pg10fVS:Layout 1 1/1/02 6:27 AM Page 1






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.